




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 01 సోమవారం | సెప్టెంబర్2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 348

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur



తెలంగాణలో ఆ కులాలు ఎస్టీ జాబితా నుంచి తొలగింపు..?



2

దేశంలోనే అతిపెద్ద మానవ తప్పిదం కాళేశ్వరం నిర్మాణం: మంత్రి ఉత్తమ్



2

ఎఫ్-1 వీసా నిబంధనల్లో త్వరలో మార్పులు




3


# బలపడుతున్న భారత్-చైనా బంధం

- ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో మోదీపై అందరి దృష్టి
- జపాన్ పర్యటన ముగించుకుని నేరుగా చైనాకు ప్రయాణం
- షాంఘై కోఆపరేషన్ సమ్మిట్ సైడ్‌లైన్స్‌లో జిన్‌పింగ్‌తో భేటీ
- భారత్-చైనా సంబంధాలకు పరస్పర విశ్వాసం మార్గదర్శకం కావాలని మోదీ విజ్ఞప్తి
- ఆర్థిక, వాణిజ్య సంబంధాల పునరుద్ధరణపై దృష్టి
- స్నేహపూర్వక వాతావరణంలో సమస్యల పరిష్కారం
- ద్వైపాక్షిక సంబంధాల్లో సాధించిన పురోగతిని మోదీ ప్రస్తావన

2



న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి

శాశ్వత శత్రువులు-శాశ్వత మిత్రులు అంటూ ఎవరూ ఉండరు, దీర్ఘకాలిక ప్రయోజనాలే ఉంటాయి, భారతదేశానికి ఎవరూ శత్రువు కాదు.. అంటూ ప్రధాని మోదీ చైనా పర్యటన ఉద్దేశాన్ని భారత్ ముందుగానే స్పష్టం చేసింది. షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం చైనాలో పర్యటిస్తున్న మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఉభయులూ చర్చించారు. భారత్-చైనా స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమని, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమని, ఇరుదేశాల ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యత తాము తీసుకున్నామని జిన్‌పింగ్ చెప్పారు. పొరుగుదేశాలు మధ్య స్నేహపూర్వక సంబంధాలను ఆకాంక్షించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇష్టానుసారంగా టారిఫ్ విధిస్తూ భారత్ ను బెంబేలెత్తిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పైనే అందరి దృష్టి నిలిచింది. ఆయన ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారు? తదుపరి చర్యలు ఎలా ఉండబోతోన్నాయనేది చర్చనీయాంశమైంది. ఈ పరిణామాల మధ్య ట్రంప్ కు చెక్ పెట్టనున్నారు ప్రధాని మోదీ. శత్రుదేశం చైనాతో మిత్రత్వాన్ని పెంపొందించుకుంటోన్నారు. శనివారమే ఆయన చైనాలో ల్యాండ్ అయ్యారు. రెండు రోజుల జపాన్ పర్యటన ముగించుకుని నేరుగా చైనాకు చేరుకున్నారు. రెండు రోజుల పాటు ఇక్కడ పర్యటించనన్నారు. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు గి జిన్ పింగ్ తో మోదీ ముఖాముఖి భేటీ అయ్యారు. టియాన్జిన్ లో జరుగుతున్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్ సైడ్ లైన్స్ లో భాగంగా ఈ భేటీ ఏర్పాటైంది. ఈ సందర్భంగా మోదీ ఆయనతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో సంబంధాలను పునర్నిర్మించుకోవడమే ఈ భేటీ ముఖ్య ఉద్దేశ్యం. భారత్- చైనా సంబంధాలకు పరస్పర విశ్వాసం, గౌరవం మార్గదర్శకం కావాలని ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ఇరు దేశాల మధ్య సత్సంబంధాలకు కొత్త పునాది వేయాలని, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి ఈ భేటీ ఓ కీలక మలుపు కావాలని మోదీ ఆకాంక్షించారు. రెండు దేశాల స్నేహపూరక వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకుంటాయనే ఆశాభావాన్నం వ్యక్తం చేశారు. సుమారు 40

# అసెంబ్లీ ముందుకు కాళేశ్వరం నివేదిక

# బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- ఈ మేరకు పురపాలక చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టిన ప్రభుత్వం
- అసెంబ్లీలో కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక
- పెన్‌డ్రైవ్‌ల రూపంలో ఎమ్మెల్యేలకు నివేదిక కాపీల అందజేత
- మరో రెండు కీలక బిల్లులను కూడా సభలో ప్రవేశపెట్టిన సర్కార్
- సభలో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు
- గంగుల కమలాకర్ కీలక సూచనలు
- ప్రధానిపై లేఖల ప్రస్తావన, కేంద్రంపై విమర్శలు





హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇందుకు వీలు కల్పించేలా తెలంగాణ పురపాలక చట్టం-2019కు సవరణలు చేస్తూ రూపొందించిన బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టింది. రెండో రోజు కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా, పురపాలక చట్ట సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఈ విషయాన్ని స్పష్టం చేశారు.స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతోనే ఈ బిల్లును సభ ముందుకు తీసుకొచ్చినట్లు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్నందున ఆర్డినెన్స్ జారీ చేసే అవకాశం లేదని, అందుకే చట్ట సవరణ ద్వారానే ఈ ప్రక్రియను పూర్తి చేస్తున్నట్టు చెప్పారు. ఈ బిల్లు ఆమోదంతో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు కానుంది.ఇదే సమావేశాల్లో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం సభ ముందు ఉంచింది. ఈ నివేదిక కాపీలను ఎమ్మెల్యేలందరికీ పెన్‌డ్రైవ్‌ల రూపంలో అందజేశారు.వీటితో పాటు ప్రభుత్వం మరో రెండు ముఖ్యమైన బిల్లులను కూడా సభలో ప్రవేశపెట్టింది. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుతో పాటు, అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) సవరణ బిల్లును కూడా సభ పరిశీలనకు పెట్టింది. ఈ బిల్లులపై సభలో చర్చ కొనసాగుతోంది.

# అజారుద్దీన్‌కు మంత్రి పదవి?

- మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు మంత్రి పదవి?
- ఎమ్మెల్సీగా టీమిండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్
- గవర్నర్ కోటాలో నామినేట్ చేస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం
- త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కే అవకాశం
- కేబినెట్‌లో ముస్లిం ప్రాతినిధ్యం లేదన్న విమర్శలకు చెక్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై దృష్టి పెట్టిన వేళ అనూహ్య పరిణామం
- సుప్రీంకోర్టు తీర్పుతో ఖాళీ అయిన స్థానంలో అజార్‌కు అవకాశం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్‌కు రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన అవకాశం దక్కబోతోంది. ఆయన్ను గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యుడిగా (ఎమ్మెల్సీ) నామినేట్ చేస్తూ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామంతో, త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో అజారుద్దీన్‌కు చోటు కల్పించడం దాదాపు ఖాయమని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా తానే బరిలో ఉంటానని కొద్ది వారాల క్రితం అజారుద్దీన్ ప్రకటించిన నేపథ్యంలో, తాజా కేబినెట్ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, పార్టీ నాయకత్వం ఆయన్ను ఒప్పించి ఎమ్మెల్సీ పదవికి అంగీకరింపజేసినట్లు తెలుస్తోంది. కేబినెట్ నిర్ణయంపై అజారుద్దీన్ కూడా స్పందించారు. "గవర్నర్ కోటాలో నన్ను ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని కేబినెట్ నిర్ణయించడం చాలా గౌరవంగా భావిస్తున్నాను.

# కాళేశ్వరం అక్రమాలపై సీబీఐకి అప్పగింత

- కాళేశ్వరం అక్రమాలపై మరింత లోతుగా దర్యాప్తునకు సీబీఐకు అప్పగించాలని శాసనసభ నిర్ణయం
- సభలో ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో: కాళేశ్వరం బ్యారేజీల్లో ఆక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించింది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఈ – నిర్ణయాన్ని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్రోసీ, పీఎఫ్సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై 'ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్డీఎస్ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయన్నారు. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషబిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం అర్ధరాత్రి దాటాకా సాగిన సభ సీఎం ప్రకటన అనంతరం

# తిరిగి సొంత గూటికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే

- తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల్ ఫివర్
- కాళేశ్వరం నివేదికతో కేసీఆర్ ఇబ్బందుల్లోనా?
- స్థానిక సంస్థల ఎన్నికలతో హీటెక్కిన రాజకీయ వాతావరణం
- ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నోటీసులు
- సుప్రీం గడువు లోపలే విచారణ పూర్తిచేయాల్సిన స్పీకర్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికారిక రికార్డుల్లో ఇంకా గులాబీకే
- గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కీలక ప్రకటన
- పార్టీ మారి తప్పు చేశాను - ఎమ్మెల్యే ఆవేదన

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. అటు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లతో సహా కాళేశ్వరం నివేదిక పైన సీఎం రేవంత్ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. కాళేశ్వరం నివేదిక తో కేసీఆర్ ఇరకాటంలో పడటం ఖాయమనే ప్రచారం సాగుతోంది. అటు స్థానిక సంస్థల ఎన్నికలు నెల రోజుల్లోగా పూర్తి చేయాల్సి ఉంది. ఇదే సమయంలో ఎమ్మెల్యేల అనర్హత పై సుప్రీం ఆదేశాల మేరకు స్పీకర్ నోటీసులు జారీ చేసారు. కాగా, పార్టీ మారిన గులాబీ ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు చేసారు. తిరిగి సొంత గూటికి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం కీలక మలుపు తీసుకుంటోంది. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నోటీసులు జారీ చేశారు. సుప్రీం కోర్టు నిర్దేశించిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఆ దిశగానే స్పీకర్ కార్యాచరణ అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. మరోవైపు,

# నిస్వార్థ త్యాగధనులు హైదరాబాదీయులు

- 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రస్తావన
- ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానికి కిషన్‌రెడ్డి
- హైదరాబాద్ ప్రజల నిస్వార్థ త్యాగాల ప్రస్తావన
- ఆపరేషన్ పోలోపై మోదీ ప్రశంసలు



హైదరాబాద్-నవభూమిబ్యూరో


ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట ఆదివారం) 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని బోరబండ సైట-3, ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని.. అలాగే భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేతృత్వంలోని 'ఆపరేషన్ పోలో'ను ప్రశంసించారని తెలిపారు కిషన్‌రెడ్డి.

ఇది నిజాం పాలన నుంచి హైదరాబాద్ విముక్తికి దారితీసిందని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్యం రావడానికి హైదరాబాద్ 1948 సెప్టెంబర్ 17వ తేదీ వరకు ఎలా వేచి ఉండాల్సి వచ్చిందో కూడా ప్రధానమంత్రి మోదీ వివరించారని తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాద్ అవశ్యకత గురించి కూడా ప్రధాని మోదీ చెప్పారని అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ మాటలను గుర్తు చేశారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కాళేశ్వరంపై రచ్చ..రచ్చ

- మామా అల్లుళ్లు దోచుకుని.. దబాయిస్తున్నారు
- జస్టిస్ పీసీ ఘోష్ పైనే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు
- కేంద్రం అనుమతిచ్చినా తుమ్మిడిహెట్టి వద్ద ఎందుకు కట్టలే?
- నీటి లభ్యత ఉందన్నా పునఃపరిశీలించాలని ఎందుకడిగారు?
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజం
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై వాడీవేడి చర్చ
- సీఎం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై శాసనసభలో ఆదివారం వాడీవేడి చర్చ జరిగింది. ఈ చర్చలో ప్రతిపక్ష బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడగా.. ప్రభుత్వం వైపు నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు మాట్లాడారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికలోని పలు అంశాలను హరీశ్‌రావు తప్పుబట్టిన ప్రతిసారీ వారు జోక్యం చేసుకొని సమాధానమిచ్చారు. దీంతో చర్చ పరస్పరం వ్యక్తిగత విమర్శల దాకా వెళ్లింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, "ప్రాణహిత- చేవెళ్ల ఎత్తిపోతల పథకం ఊరు మార్చి, పేరు మార్చి, అంచనాలు మార్చి.. రూ.లక్ష కోట్ల ప్రజల సొమ్మును దోచుకున్నారు. అందుకు మిమ్మల్ని ఉరి తీయాలి కదా?" అని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రాణహిత- చేవెళ్ల ఎత్తిపోతల పథకంపై ఏర్పాటుచేసిన అనంతరాములు కమిషన్ ఇచ్చిన నివేదికను, తెలంగాణ ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను తొక్కిపెట్టారని అన్నారు. ఇప్పుడేమో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, మొదటి లోక్‌పాల్‌గా పనిచేసిన పీసీ ఘోష్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం లోపాలను ఎత్తిచూపినందుకే ఆ కుటుంబమంతా కలిసి పీసీ ఘోష్‌ను విమర్శిస్తోందన్నారు.

2015 మార్చి 13న నాటి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఉమాభారతి.. రాష్ట్రానికి లేఖ రాశారని, గోదావరిలో 205.8 టీఎంసీల నీటి లభ్యత ఉందని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టును కట్టుకోవచ్చని ఆ లేఖలో రాశారని సీఎం రేవంత్ అన్నారు. ఆ లేఖను అప్పటి మంత్రి హరీశ్‌రావు ఎండార్స్ చేసి.. ప్రాణహిత- చేవెళ్ల చీఫ్ ఇంజనీర్‌కు పంపించారని తెలిపారు. 2014 అక్టోబరు 24న హైడ్రాలజీ క్లియరెన్స్ కూడా వచ్చిందని, 236.3 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నట్లు కేంద్ర జలసంఘం సైతం స్పష్టం

# మంచి మనసు చాటుకున్న బాలయ్య

2

# మంత్రి నారా లోకేశ్‌కు అరుదైన గౌరవం

- ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం
- స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం కావాలని పిలుపు
- ఆహ్వాన లేఖను పంపిన ఆస్ట్రేలియన్ హైకమిషన్

2



అమరావతి-నవభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు మంత్రి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి మంత్రికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ప్రతిష్టాత్మక స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో పాల్గొనాలని మంత్రి లోకేశ్కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఆహ్వాన లేఖను పంపారు.మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రశంసించింది. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేశ్ ను కోరింది. గత 20 ఏళ్లలో భారత్ కు చెందిన ప్రముఖ రాజకీయ

## "విజయ్" జెబి ఇన్ఫ్రా కార్యాలయంలో గణేష్ పూజ




హైదరాబాద్(మన్నెగూడ)-నవభూమి ప్రతినిధి: "విజయ్" జెబి ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ మన్నెగూడ ఆఫీస్‌లో గణేష్ పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన రైజింగ్ స్టార్ టీమ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎండీ విజయ్ రెడ్డి", రైజింగ్ స్టార్ టీమ్ ఇడి మధుకర్ గౌడ్" ఎవిఎం,ఏజిఎం,టీమ్ మెంబర్స్ అందరు పాల్గొని ఘనంగా పూజ కార్యక్రమం విజయవంతంగా జరిపినారు. అనంతరం ఆఫీస్ లో అన్నదాన కార్యక్రమం కూడ నిర్వహించారు



నవ వార్త



## అజారుద్దీన్‌కు మంత్రి పదవి?

(1వపేజీ తరువాయి)రాష్ట్రానికి చిత్తశుద్ధితో సేవ చేసేందుకు నేను కట్టుబడి ఉన్నాను" అని ఆయన 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

**ముస్లిం ప్రాతినిధ్యం కోసమేనా?**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా మంత్రివర్గంలో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో మద్దతు పలికిన తమను కాంగ్రెస్ విస్మరించిందని పలు ముస్లిం సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో, అజారుద్దీన్‌ను ఎమ్మెల్సీ చేసి, మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఈ లోటును భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం వ్యూహాత్మకంగా అడుగు వేసినట్లు స్పష్టమవుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ముగ్గురు ముస్లిం అభ్యర్థులను నిలబెట్టగా, ఎవరూ గెలవలేదు. అజారుద్దీన్ సైతం జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ చేతిలో 16,337 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.

**అనూహ్యంగా దక్కిన అవకాశం**

వాస్తవానికి ఈ ఎమ్మెల్సీ స్థానాల భర్తీ వెనుక పెద్ద న్యాయపోరాటమే నడిచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయగా, అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్ కోదండరాం, 'సియాసత్' పత్రిక సంపాదకుడు అమీర్ అలీ ఖాన్‌లను నామినేట్ చేసింది. అయితే, వీరి నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం ఆగస్టు 13న అమేర్ అలీ ఖాన్ నియామకంపై స్టే విధించింది. ఈ అనూహ్య పరిణామంతో ఖాళీ అయిన స్థానంలో ఇప్పుడు అజారుద్దీన్‌ను నామినేట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కోదండరాం నామినేషన్‌ను యథాతథంగా కొనసాగించింది.కాంగ్రెస్‌లో చేరిన తర్వాత అజారుద్దీన్ 2009లో ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2014లో రాజస్థాన్‌లో పోటీ చేసి ఓడిపోయారు. 2018 నుంచి తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ముఖ్యమంత్రితో కలిపి గరిష్ఠంగా 18 మందికి అవకాశం ఉండగా, ప్రస్తుతం మూడు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో ఒకదానిని అజారుద్దీన్‌తో భర్తీ చేయనున్నట్లు సమాచారం.

## తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం: ముగ్గురి మృతి

**మహబూబ్‌నగర్-నవభూమి:** రోడ్డు ప్రమాదాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో అవగాహన కల్పిస్తున్నా.. అయినా వాహనదారులు తీవ్ర నిర్లక్ష్యంతో వాహనాలను నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. గమ్యస్థానాలకు చేరుకోవాలనే తొందరలో అతివేగంతో వాహనాలను నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకుంటున్నాయి. కుటుంబ సభ్యులను రోడ్డు ప్రమాదాల్లో కోల్పోయిన కుటుంబాలు తీవ్ర శోకంలో మునిగిపోతున్నాయి.

తాజాగా మహబూబ్‌నగర్ జిల్లాలోనిఅడ్డాకుల మండలం కాటారం స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరు వెళ్తున్న బీసీవీఆర్ ట్రావెల్స్ బస్సు కంటైనర్ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సులో నుంచి ఎగిరిపడి ముగ్గురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి, క్షతగాత్రులను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన విషయాన్ని కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. పోలీసుల సమాచారం అందుకున్న వెంటనే కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలి వచ్చారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆసియా కప్ ఫైనల్స్ దిశగా భారత్

**రాజ్‌గిర్-నవభూమి:** బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరుగుతున్న ఆసియా కప్ 2025లో భారత హాకీ జట్టు అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. భారత జట్టు తమ రెండో పూల్ మ్యాచ్‌లో జపాన్‌ను 3-2 తేడాతో ఓడించి.. వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం జరిగిన ఈ ఉత్కంఠభరిత పోరులో భారత జట్టు తరఫున కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్(5వ, 46వ నిమిషాల్లో) రెండు గోల్స్ సాధించగా.. మన్‌దీప్ సింగ్ (4వ నిమిషంలో) ఒక గోల్ చేశాడు.

జపాన్ జట్టు తరఫు కవాబే కోసేయ్(38వ, 59వ నిమిషాల్లో) రెండు గోల్స్ చేశాడు. ఈ మ్యాచ్ భారత గోల్ కీపర్ కృష్ణ బహదూర్ పాఠక్ కెరీర్లో 150వ అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. ఈ విజయం అతని కెరీర్లో ఒక ప్రత్యేక సందర్భాన్ని మరింత ప్రత్యేకం చేసింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు కృష్ణ బహదూర్ పాఠక్‌ను సత్కరించారు. భారత జట్టు ఆరంభం నుంచే దూకుడుగా ఆడి, మొదటి క్వార్టర్‌లోనే రెండు గోల్స్ సాధించింది. నాలుగో నిమిషంలో మన్‌దీప్ సింగ్ అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేయగా, ఐదో నిమిషంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ చేసి భారత్‌ను 2-0 ఆధిక్యంలో ఉంచాడు. రెండో క్వార్టర్‌లో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. మూడో క్వార్టర్‌లో జపాన్ జట్టు అటాకింగ్ గేమ్‌ను ప్రదర్శించింది.

## తెలంగాణలో ఆ కులాలు ఎస్టీ జాబితా నుంచి తొలగింపు..?



**హైదరాబాద్-నవభూమి:**లంబాడీలు, బంజారాలు, సుగాలి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగానికి విరుద్ధమని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తాజాగా విచారణ జరిపింది. ఈ కేసులో కేంద్రం, తెలంగాణ ప్రభుత్వంతో పాటు ఇతర సంబంధిత పక్షాలకు నోటీసులు జారీ చేసింది సుప్రీం కోర్టు. సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది.

పిటిషన్ వివరాలు..భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపూరావుతో పాటు మరికొందరు ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. సీనియర్ న్యాయవాది అల్లంకి రమేశ్ వారి తరఫున వాదనలు వినిపించారు. 1976లో అమలులోకి వచ్చిన ఎస్సీ, ఎస్టీ ఆర్డర్ సవరణ చట్టం ప్రకారం ఈ మూడు వర్గాలను ఎస్టీలుగా చేర్చడం ఆర్టికల్ 342 ఉల్లంఘనగా పేర్కొన్నారు. పిటిషనర్ల వాదన ప్రకారం 1976 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ జిల్లాల్లో లంబాడా, సుగాలీలను ఎస్టీలుగా పరిగణించలేదు. అంతకుముందు వారు బీసీ జాబితాలో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన సమయంలో ఆంధ్రా ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉండేది. ఆ ప్రాంతంలో లంబాడా, సుగాలీలకు ఎస్టీ హోదా కల్పించారు. కానీ హైదరాబాద్ రాష్ట్రంలో మాత్రం వారిని ఎస్టీలుగా గుర్తించలేదు. తరువాత కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వారిని ఎస్టీ జాబితాలో చేర్చిందని పేర్కొన్నారు. పిటిషనర్ల వాదన..

ఈ వర్గాలు గిరిజనులుకాదని, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఇక్కడి అసలైన ఆదివాసీలకు కేటాయించిన హక్కులను స్వాధీనం చేసుకున్నారని వాదించారు. ఎస్టీ జాబితాలో కొనసాగడం వల్ల విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల్లో నిజమైన గిరిజన వర్గాలు అన్యాయం ఎదుర్కొంటున్నాయని తెలిపారు.

ఈ కేసును జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. అన్ని పక్షాలు తమ వాదనలు స్పష్టంగా సమర్పించాలని ఆదేశించింది. పిటిషనర్ల అభ్యర్థన ప్రకారం తెలంగాణలో లంబాడా, బంజారా, సుగాలీలను తిరిగి బీసీ జాబితాలో చేర్చే అంశంపై తుది తీర్పు వెలువడనుంది.ఈ కేసు తెలంగాణ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎస్టీ హోదా కొనసాగించాలా లేక బీసీ జాబితాలో చేర్చాలా అన్నదానిపై సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం భారీగా ఉండనుంది. నిజమైన గిరిజన హక్కులు కాపాడబడతాయా లేదా అన్న ప్రశ్నకు సమాధానం కోసం అందరి దృష్టి సెప్టెంబర్ 9న జరగబోయే తదుపరి విచారణపై ఉంది.

## దేశంలోనే అతిపెద్ద మానవ తప్పిదం కాళేశ్వరం నిర్మాణం: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్-నవభూమి:** కాళేశ్వరం నిర్మాణం దేశంలోనే అత్యంత పెద్ద మానవ తప్పిదమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో విమర్శించారు. లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా.. మేడిగడ్డ సహా మూడు బ్యారేజీలు 20 నెలలుగా పనికిరాకపోవడం రాష్ట్రానికి పెనుభారం అయ్యిందన్నారు. 195 ప్రణాళికలో ఐదేళ్లలో 101 మాత్రమే వినియోగమయ్యాయని.. ప్రాణహిత-చేవెళ్లతో పోలిస్తే కాళేశ్వరం అనవసర ఖర్చుగా మారిందని పేర్కొన్నారు. నిపుణుల సూచనలను పట్టించుకోకపోవడం వల్లే ఈ విపత్తు సంభవించిందని ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ ఆరంభమైంది. చర్చకు నాంది పలికిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. 'దేశంలోనే అతిపెద్ద మానవ తప్పిదం కాళేశ్వరం నిర్మాణం' అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తరువాత అతిపెద్ద ప్రాజెక్టుగా ప్రకటించిన కాళేశ్వరం కేవలం కొన్నేళ్లలోనే విఫలమైపోవడం దురదృష్టకరమని తెలిపారు. 2014లో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కన పెట్టి.. కాళేశ్వరాన్ని రూపుదిద్దారు. దీని ఖర్చు మొదట అంచనా రూ.87,449 కోట్లుగా నిర్ణయించగా.. తర్వాత రూ.1.27 లక్షల కోట్లు దాటింది. అంత భారీ ఖర్చు పెట్టినా.. ఆశించిన ఫలితాలు రాలేదని మంత్రి విమర్శించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో గుండెకాయగా పరిగణించిన మేడిగడ్డ బ్యారేజీ కేవలం కొన్నేళ్లకే కుంగిపోవడం రాష్ట్రానికి శాశ్వత నష్టాన్ని మిగిల్చిందని ఉత్తమ్ అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణానికి రూ.21 వేల కోట్లు ఖర్చు పెట్టినా.. గత 20 నెలలుగా అవి నిరుపయోగంగా మారాయి. ఇంత పెద్ద పెట్టుబడి పెట్టి ఫలితం లేకపోవడం ప్రజా ధనానికి అవమానమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు కోసం నిర్ణయం తీసుకుంది. 2014లో హైడ్రాలజీ క్లియరెన్స్ కూడా లభించింది. దీని ఖర్చు కేవలం రూ.38,500 కోట్లుగా ఉండగా.. అప్పటికే రూ.11,600 కోట్లు వెచ్చించారన్నారు. దానిని వదిలి, ఖర్చు మూడు రెట్లు పెంచి కాళేశ్వరం చేపట్టడం పూర్తిగా తప్పు నిర్ణయం అని మంత్రి ఉత్తమ్ అన్నారు.

ప్రణాళిక ప్రకారం కాళేశ్వరం నుంచి ప్రతి సంవత్సరం 195ల నీటిని ఎత్తిపోస్తామని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ ఐదేళ్లలో కేవలం 125 లు మాత్రమే ఎత్తిపోశారని.. అందులో 35 లను సముద్రంలోకి వదిలిపెట్టారని మంత్రి విమర్శించారు. మొత్తంగా రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి.. 101ల నీటినే వినియోగించడం దారుణమని అన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌కు అప్పట్లో నిపుణులు పలు సార్లు హెచ్చరికలు చేసినా.. పట్టించుకోలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నివేదికలో డ్యామ్, బ్యారేజీ మధ్య తేడా గుర్తించకుండా పనులు చేశారని.. ఇది మేడిగడ్డ కుంగిపోవడానికి ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు.

అంతేకాకుండా.. వాప్కోస్ నిపుణులు కూడా మేడిగడ్డ వద్ద నిర్మాణం చేయవద్దని సూచించారని గుర్తుచేశారు. అయినా ఆ సూచనలను పట్టించుకోకపోవడం వల్లే ఈ రోజు రాష్ట్రానికి పెనుభారం మిగిలిందన్నారు. కాళేశ్వరం విఫలమవడం బీఆర్ఎస్ పాలనలోనే జరిగిందని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ఈ ప్రాజెక్టు కూలిపోవడంతో తెలంగాణ చరిత్రలోనే ఒక భారీ ఆర్థిక, వ్యవసాయ నష్టం సంభవించిందని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ నివేదికను ఎమ్మెల్యే లందరికీ పెన్‌డ్రైవ్ రూపంలో అందజేసింది. ఈ నివేదికలో ప్రధానంగా మూడువేల కోట్ల విలువైన మూడు ఆనకట్టల ప్రణాళిక, నిర్మాణం, డిజైన్లలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని తేల్చింది. నిపుణుల కమిటీ ప్రకారం మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించరాదనే సూచన ఉన్నప్పటికీ.. ప్రభుత్వ నిర్ణయం ప్రకారమే అక్కడ నిర్మాణం చేపట్టారని నివేదికలో స్పష్టంచేశారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేనందున మేడిగడ్డను ఎంచుకున్నారని చెప్పడం సబబు కాదని, అది పూర్తిగా రాజకీయ నిర్ణయమేనని నివేదికలో పేర్కొంది.

## మంచి మనసు చాటుకున్న బాలయ్య

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

సినీ నటుడు నందమూరి బాలకృష్ణ గొప్ప మనసు చాటుకున్నారు. తెలంగాణ వరద బాధితులకు రూ.50 లక్షలు విరాళం ప్రకటించారు. అకాల వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన రైతులకు తన వంతుగా రూ. 50 లక్షల ఆర్థిక సాయాన్ని CMRFకు అందిస్తున్నట్లు బాలయ్య ప్రకటించారు. తెలంగాణలోని కామారెడ్డి, జగిత్యాల జిల్లాల్లో భారీ వర్షాల ధాటికి ప్రాణనష్టం, పంటనష్టంపై బాలకృష్ణ తాజాగా స్పందించారు. రైతులకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ముమ్మందు కూడా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. హైదరాబాద్ లో జరిగిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రముఖ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గొప్ప మనసు చాటుకున్నారు. ఇటీవల తెలంగాణలోని భారీ వర్షాలకు కామారెడ్డి, జగిత్యాల, మెదక్ రైతులు పూర్తిగా నష్టపోయిన విషయం తెలిసిందే. వరదల ధాటికి పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో వరద బాధితులకు ఆదుకునేందుకు బాలకృష్ణ ముందుకొచ్చారు. బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 50 లక్షల విరాళం ప్రకటించారు. మున్ముందు కూడా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. హైదరాబాద్ లో జరిగిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. " తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లా అతలాకుతలమైంది. వరద ప్రవాహం కారణంగా చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లి రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లే దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దూర ప్రయాణాలు చేసే వారు తమ యాత్రలను వాయిదా వేసుకున్నారు. కొన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం కూడా వాటిల్లింది. అటు కామారెడ్డి - నిజామాబాద్ మధ్య రైలు సర్వీసులు భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు 36 గంటల పాటు సాగిన మరమ్మతుల తర్వాత, రైళ్లు యథావిధిగా నడుస్తున్నాయి. కామారెడ్డి జిల్లా వరదల ప్రభావం నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది.

## కాళేశ్వరం అక్రమాలపై సీబీఐకి అప్పగింత

**(1వపేజీ తరువాయి)**నిరవధికంగా వాయిదా పడింది.అంతకుముందు సభలో సీఎం మాట్లాడుతూ "ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. రూ. లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 26, ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ఉంది.

## బలపడుతున్న భారత్-చైనా బంధం

**(1వపేజీ తరువాయి)**నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో ప్రధాని మోదీ ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో సాధించిన పురోగతిని ప్రస్తావించారు. సరిహద్దు సమస్యపై ప్రత్యేక ప్రతినిధుల మధ్య ఒప్పందం, కైలాష్ మానస సరోవర్ యాత్ర పునరుద్ధరణ, ఇరు దేశాల మధ్య విమాన సేవలు తిరిగి ప్రారంభం కావడం వంటి అంశాలను ఆయన వివరించారు. ఈ క్రమంలో తాము చైనీయుల వీసాలను పునరుద్ధరించిన విషయాన్ని గుర్తు చేశారు.ఇరు దేశాల్లో 2.8 బిలియన్ల ప్రజల ప్రయోజనాలు ఈ పరస్పర సహకారంతో ముడిపడి ఉన్నాయని మోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భారత్- చైనా మధ్య సత్సంబంధాలు పునరుద్ధరించుకుంటే ఆసియా- పసిఫిక్ రీజియన్ సహా అన్ని దేశాలు స్వాగతిస్తాయని అన్నారు. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో మన సంబంధాలను ముందుకు తీసుకెళ్లడానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. చివరిసారిగా ప్రధాని మోదీ 2018లో చైనాను సందర్శించారు. డోక్లామ్ కన్ ఫ్లిక్ట్ తర్వాత 2018లో ఆయన చివరిసారిగా వుహాన్‌కు వెళ్లొచ్చారు. ఇక మళ్లీ ఆయన చైనాలో అడుగు పెట్టడం ఇదే తొలిసారి. అది కూడా- డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న టారిఫ్ విధానాల వల్ల ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ, ఆర్థిక, వ్యూహాత్మక సహకారంపై దృష్టి సారించడానికి చైనాతో సంబంధాలను పునరుద్ధరించుకుంటోన్నారు మోదీ. ఇదే భేటీలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కూడా ప్రధాని మోదీ సమావేశం కానున్నారు.

## తిరిగి సొంత గూటికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే

**(1వపేజీ తరువాయి)**ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారు. అధికారికంగా శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. అటు బీఆర్ఎస్ మాత్రం సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. కాగా, ఇదే అంశం పైన గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి స్పందించారు. ఇప్పటికే స్పీకర్ నుంచి నోటీసులు అందుకున్న ఆయన.. రిప్లై ఇచ్చినట్లు వెల్లడించారు. తాను ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని.. అదే విషయాన్ని స్పీకర్‌కు ఇచ్చిన రిప్లైలో చెప్పానని స్పష్టం చేశారు. అప్పుడు చోటు చేసుకున్న పరిణామాలు.. పరిస్థితుల్లో తాను పార్టీ మారానని చెప్పుకొచ్చారు. అధికార పార్టీలో ఉంటే నియోజకవర్గ పనులు జరుగుతాయని కాంగ్రెస్‌లో చేరినట్లు చెప్పారు. కానీ పార్టీ మారి తప్పు చేశానని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో.. ఉంటే కిరాయి ఇంట్లో ఉన్నా అనే ఫీలింగ్ ఉందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, హరీష్ రావు తనతో రెగ్యులర్‌గా టచ్‌లో ఉన్నట్లు ఆయన వివరించారు. దీంతో, తిరిగి సొంత గూటికి అధికారికంగా వెళ్లేందుకు సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇక..స్పీకర్ ఈ ఎమ్మెల్యేల పైన తీసుకొనే నిర్ణయం పైన రాజకీయంగా ఉత్కంఠ కొనసాగుతోంది.

## లిక్కర్ కేసులో మాజీ సీఎం జైలుకు పోవటం ఖాయం..

### గోనె ప్రకాష్ రావు సంచలన ప్రెస్‌మీట్

**తిరుపతి-నవభూమి:** సెప్టెంబర్ నెల చివరి వారంలోపు వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి అరెస్టు కావడం ఖాయం అని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు అన్నారు. ఇప్పటికే జగన్ పైన ఉన్న సీబీఐ కేసులో ఫైన్ మాత్రమే పడే అవకాశం ఉందని, అయితే లిక్కర్ కేసులో మాత్రం ఆయన జైలుకు పోవటం ఖాయమని చెప్పారు. ఈ సందర్భంగా తిరుపతిలో ఆయన పర్యటించారు. జగన్‌కు చెందిన బెంగళూరు, హైదరాబాద్, తాడేపల్లి, పులివెందుల ప్యాలెస్‌లలో దాడులు చేస్తే వేల కోట్ల రూపాయల డబ్బులు, బంగారం దొరుకుతుందని అన్నారు సీబీఐ కేసులో జగన్ బెయిల్ కోసం తానే కాంగ్రెస్ అధిష్ఠానంతో సయోధ్య నడిపానని, ఎట్టి పరిస్థితిలోనూ మత పార్టీకి మద్దతు ఇవ్వనని మాట ఇచ్చాకే జగన్ బెయిల్ పొందాడని గోనె వెల్లడించారు అయితే 2014 నుంచి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం, కేసులకు భయపడే బీజేపీకి జగన్ మద్దతు ఇస్తున్నాడన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్‌ను ప్రధాని మోదీ కానీ, బీజేపీ అగ్ర నాయకత్వం కానీ మద్దతు కోరలేదని, వీరే మద్దతు కోరినట్టు ప్రచారం చేసుకుని సపోర్టు చేస్తున్నారని విమర్శించారు

## కాళేశ్వరంపై రచ్చ..రచ్చ

**(1వపేజీ తరువాయి)**చేసిందని చెప్పారు. ఇన్ని అనుమతులున్న తర్వాత.. ప్రాజెక్టు కట్టుకోవాలా? వద్దా? అని కేంద్రానికి లేఖలు రాయటం విడ్డూరంగా ఉందన్నారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 665 పేజీల నివేదికలో.. హరీశ్‌రావు తప్పు చేసినట్లు 98వ పేజీలో స్పష్టంగా ఉందన్నారు. మామా అల్లుళ్లు మసి పూసి మారేడు కాయ చేసినట్లు తెలంగాణ సమాజాన్ని ఇంకా మోసం చేస్తామంటే కుదరదన్నారు. "ఘోష్ కమిషన్ నివేదికను ప్రజల ముందు పెట్టినం.. ఇప్పుడు మీకేం కావాలి? ఏ విచారణ కావాలి? ఈడీ కావాలా? ఇన్‌కమ్ ట్యాక్స్ కావాలా? సిట్ కావాలా? ఏసీబీ విచారణ కావాలా? ఏదో స్పష్టంగా చెప్పండి" అని హరీశ్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ ప్రశ్నించారు.

148 మీటర్ల ఎత్తులో కట్టుకుంటే తమకు ముంపు ప్రాంతం తక్కువ ఉంటుందని మాత్రమే మహారాష్ట్ర చెప్పిందని రేవంత్ అన్నారు. కేంద్ర జలసంఘం ఏ ప్రాజెక్టుకు అనుమతిచ్చినా.. ఓ హెచ్చరిక తప్పనిసరిగా చేస్తుందని, మరోసారి పరిశీలించుకోవాలని చెబుతుందని అన్నారు. సిగరెట్ పెట్టెపై.. సిగరెట్ తాగటం ఆరోగ్యానికి హానికరం! అని రాసినట్లుగానే.. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చినపుడు ఇదే తరహాలో హెచ్చరిక చేసిందని, అయినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. పీసీ ఘోష్ నివేదికలో 72వ పేజీలో రీడిజైన్లు సహేతుకం కాదని పేర్కొన్నారని తెలిపారు. దీనిపై హరీశ్‌రావు స్పందిస్తూ.. మసిపూసి మారేడుకాయ చేయటంలో రేవంత్‌రెడ్డి సిద్ధహస్తుడని ఆరోపించారు. ఉమాభారతి రాసిన లేఖలో మొదటి పేజీ మాత్రమే సీఎం చదివారని, మూడో పేజీ కూడా చదవాలని సూచించారు. 165 టీఎంసీల నీటిలో ఎగువ రాష్ట్రాలు 63 టీఎంసీలు వాడుకుంటే.. ఇంకా 102టీఎంసీలు మాత్రమే మిగులుతాయని, నీళ్లు లేనిచోట ప్రాజెక్టు నిర్మించవద్దని మూడో పేజీలో ఉందన్నారు. కేంద్ర జలసంఘం కూడా ఇదే చెప్పిందని తెలిపారు. నీళ్లున్న చోటికి మార్చుకోవాలంటూ 2013 అక్టోబరు 15న కిరణ్‌కుమార్ సీఎంగా ఉన్నపుడు కూడా లేఖలో పేర్కొన్నారని వివరించారు. సభను తప్పుదోవ పట్టించినందుకు రేవంత్ క్షమాపణ చెప్పాలన్నారు. చర్చలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జోక్యం చేసుకుంటూ.. తుమ్మిడిహట్టి మీద 2009-2014లో క్లియరెన్స్ ఇచ్చిన తర్వాత నాటి ప్రభుత్వం రూ.5500 కోట్లు ఖర్చు పెట్టిందని తెలిపారు. 2014 తర్వాత అదే ప్రాజెక్టు మీద బీఆర్ఎస్ ప్రభుత్వ రూ.6100కోట్లు ఖర్చు పెట్టిందని అన్నారు. తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు వెళ్లాలని నిపుణులు చెబితే రూ.6100కోట్లు ఎందుకు ఖర్చు పెట్టారని పొంగులేటి ప్రశ్నించారు. రాత్రికి రాత్రే నిర్ణయాలు తీసుకున్నారని దుయ్యబట్టారు. రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ నిర్మాణ వ్యయాన్ని రూ.18వేల కోట్లకు పెంచి దోచుకున్నారని ఆరోపించారు. దీంతో, హరీశ్‌రావు కల్పించుకుంటూ 'ఆ సమయంలో మీరు మా పార్టీలోనే ఉన్నారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి కూడా వచ్చారు' అని అన్నారు. అయితే.. 'ఆ సమయంలో నేను మీ పార్టీలో లేను. వైసీపీలో ఉన్నాను' అని పొంగులేటి బదులిచ్చారు. కేవలం ఒక ఆపరేటర్‌తో గూగుల్ మ్యాప్స్ ద్వారా ప్రాజెక్టుల నిర్మాణానికి కేసీఆర్ ప్లాన్ చేశారని అన్నారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఏడెనిమిది నెలల వరకు ప్రాణహిత-ప్రాజెక్టుపైనే పనిచేశామని, అయితే మహారాష్ట్ర నుంచి పదే పదే అభ్యంతరాలు రావడంతో తర్వాత మేడిగడ్డ వైపు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. దీంతో.. రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టిన ప్రాజెక్టును ఎలా వదిలివేస్తారని పొంగులేటి ప్రశ్నించగా.. రూ.11 వేల కోట్లు వృథా కాలేదని, నీళ్లు లేని చోటు నుంచి నీళ్లు దొరికే చోటుకు ప్రాజెక్టును మార్చామని బదులిచ్చారు. ఆ నిర్ణయం 25రోజుల్లో తీసుకోలేదని, వ్యాప్కోస్ నివేదిక వచ్చిన తర్వాత రెండు మూడు నెలలు పట్టిందని చెప్పారు. డీపీఆర్ లేకుండా టెండర్లకు వెళ్లారని పొంగులేటి వ్యాఖ్యానించగా, 'మీ హయాంలోనూ ఇలానే జరిగింది కదా!' అని అన్నారు. సీతారామ ప్రారంభోత్సవానికి పొంగులేటి ఫుల్ పేజీ ప్రకటన ఇచ్చారంటూ క్లిప్పింగ్ చూపించారు. దీంతో ఒకసారి కాళేశ్వరం, మరోసారి సీతారామ ప్రాజెక్టు అంటున్నారని, తప్పుదోవ పట్టించే బ్యాచ్ అని పొంగులేటి విమర్శించారు. 30 శాతం ఖర్చయ్యే దయాఫ్రం వాల్‌కు వంద శాతం ఖర్చుతో సీకెంట్ ఫైల్ వేశారని విమర్శించారు. రూ.లక్ష కోట్లు గోదాట్లో కొట్టుకుపోవడానికి ఈ సీకెంట్ ఫైల్సే కారణమన్నారు. దీనికి అప్పటి సాగునీటి మంత్రితే బాధ్యత అన్నారు.

**అన్యాయం జరిగిందనే**

2009లోనే హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చిందంటున్నారని, మరి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అక్కడ తట్టెడు మట్టి ఎందుకు తవ్వలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. దీంతో సీఎం రేవంత్ స్పందిస్తూ.. అన్నీ చేయగలిగితే తెలంగాణ ఎందుకు అడగాల్సి వచ్చిందన్నారు. ఆంధ్రా వాళు అన్యాయం చేస్తున్నారని, ప్రాజెక్టులు ప్రారంభించినా పూర్తి చేయడంలో చిత్తశుద్ధి లోపించిందనే తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు. 'రాష్ట్రం వచ్చిన తర్వాత మీరేం చేశారు?' అని ప్రశ్నించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తుమ్మిడిహట్టి కన్నా మేడిగడ్డ వద్దకు అదనంగా ఎక్కడి నుంచి నీళ్లు వస్తాయని, ఏ ఉపనదులు కలుస్తాయని ప్రశ్నించారు. దీంతో, "అది క్యాబినెట్ నిర్ణయం. అప్పట్లో మంత్రిగా ఉన్న మీరెందుకు అడగలేదు?"అని హరీశ్ ప్రశ్నించారు. పదే పదే జూపల్లి ఇదే విషయాన్ని ప్రస్తావించడంతో మహారాష్ట్ర, తెలంగాణలోని వాగుల ద్వారా 120 టీఎంసీల నీరు వస్తుందని హరీశ్‌రావు అన్నారు. నిపుణుల కమిటీ చెప్పిన దాని ప్రకారమే తాము నిర్ణయం తీసుకున్నామన్నారు. మేడిగడ్డను మాత్రమే కాకుండా పక్కనున్న పోలవరంను చూడాలన్నారు. ఆ ప్రాజెక్టు కట్టించిన చంద్రశేఖర్ అయ్యర్ సమయంలో అది ఐదుసార్లు కూలిపోయిందన్నారు. దీనిపై ఉత్తమ్ స్పందిస్తూ.. చంద్రశేఖర్ అయ్యర్ గురించి మాట్లాడటం సరికాదన్నారు. ఘోష్ కమిషన్‌కు నిపుణుల కమిటీ రెండు స్టేట్‌మెంట్లు ఇచ్చిందని, ఆ విషయాన్ని హరీశ్ దాచిపెడుతున్నారని ఆరోపించారు. రూ.37వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును కమీషన్ల కోసం రూ.1.47లక్షల కోట్లకు తీసుకెళ్లారని విమర్శించారు.

**ఇక్కడా న్యాయం జరగలేదు..!**

కమిషన్ వద్ద తమకు న్యాయం జరగలేదని సభలో కూడా న్యాయం జరగడం లేదని హరీశ్‌రావు అన్నారు. తన ప్రసంగంలో 28సార్లు మంత్రులు అంతరాయం కల్పించారని ఆక్షేపించారు. తెలంగాణలో ఎస్-ఎల్‌బీసీ సుంకిశాల కూలిందని, అక్కడకు ఎన్‌డీఎసఏ రాదని అన్నారు. ఒక్క మేడిగడ్డపైనే ఎందుకు రాజకీయ కక్ష?అని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ కూలలేదని, కేవలం కుంగిందని అన్నారు. దేశంలో 80 డ్యామ్‌లు దెబ్బతిన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 20 లక్షల ఎకరాలకు నీరు అందించారని మీ నివేదికలు చెబుతున్నాయని గుర్తు చేశారు. దీంతో ఉత్తమ్ కల్పించుకుంటూ.. మేడిగడ్డ కాళేశ్వరం గుండెకాయ అని బీఆర్ఎస్ చెప్పిందని, ఆ గుండెకాయే పగిలిందని అన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ సోమవారం 01 । సెప్టెంబర్ । 2025

## వరుసగా మూడో ఏడాది... డిష్ టీవీకి జరిమానా



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ డైరెక్ట్-టు-హోమ్ (డీటీహెచ్) సేవల సంస్థ డిష్ టీవీ ఇండియాకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. కంపెనీ బోర్డు కూర్పునకు సంబంధించిన నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు గాను, దేశంలోని ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లు జరిమానా విధించాయి. ఈ వివాదం కారణంగా కంపెనీ జరిమానా ఎదుర్కోవడం ఇది వరుసగా మూడో ఏడాది. జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి గాను సెబీ లిస్టింగ్ నిబంధనలు 17(1), 19(1)/(2)లను ఉల్లంఘించినట్లు గుర్తించామని, ఈ మేరకు ఆగస్టు 29న నోటీసులు జారీ చేశామని ఎక్స్ఛేంజీలు తెలిపాయి. బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు వేర్వేరుగా రూ. 5.69 లక్షల చొప్పున జరిమానా విధించాయి. 15 రోజుల్లోగా ఈ మొత్తాన్ని చెల్లించాలని ఆదేశించాయి. గతంలో 2023, 2024 సంవత్సరాల్లోనూ డిష్ టీవీ ఇదే కారణంతో జరిమానాలు ఎదుర్కొంది. ఈ జరిమానా చెల్లిస్తామని డిష్ టీవీ ఒక రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ ఫైన్ వల్ల కంపెనీ ఆర్థిక, కార్యాచరణ కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని స్పష్టం చేసింది. వాటాదారులు డైరెక్టర్ల నియామకాలను ఆమోదించకపోవడం వల్లే బోర్డులో సభ్యుల సంఖ్య తగ్గిందని, ఇది యాజమాన్యం నియంత్రణలో లేని విషయమని కంపెనీ వివరణ ఇచ్చింది. గత కొన్నేళ్లుగా డిష్ టీవీలో ప్రమోటర్లు, వాటాదారుల మధ్య బోర్డు పునర్వ్యవస్థీకరణ విషయంలో తీవ్ర వివాదం కొనసాగుతోంది. సుభాష్ చంద్ర కుటుంబానికి చెందిన ప్రమోటర్ గ్రూప్‌కు, గతంలో అతిపెద్ద వాటాదారుగా ఉన్న యెస్ బ్యాంక్‌కు మధ్య ఈ విభేదాలు మొదలయ్యాయి. ప్రస్తుతం యెస్ బ్యాంక్ తన వాటాను జేసీ ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి విక్రయించినప్పటికీ, వివాదం సద్దుమణగలేదు.

## ఎఫ్-1 వీసా నిబంధనల్లో త్వరలో మార్పులు





**హైదరాబాద్-నవభూమి:** అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వచ్చే విదేశీ విద్యార్థులకు ఇచ్చే ఎఫ్-1 వీసా నిబంధనల్లో మార్పులకు ట్రంప్ యంత్రాంగం చేసిన ప్రతిపాదనలు భారతీయుల డాలర్ డ్రీమ్స్‌ను దెబ్బకొట్టేలా ఉన్నాయి. ముఖ్యంగా విద్యార్థి వీసాపై అమెరికా వెళ్లి ఏదో ఒక కోర్సు చేస్తున్నామని చెబుతూ అక్కడే సెటిల్ అయిపోదామనుకునే వారి ఆశలను దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం.. ఎఫ్-1 వీసాతో అమెరికా వెళ్లిన విద్యార్థులు తాము చదువుకునే కోర్సు కాలపరిమితి ప్రకారం ఆ దేశంలో ఉండవచ్చు. కోర్సులో చేరిన తర్వాత మేజర్స్ లేదా ప్రోగ్రామ్‌ను కూడా మార్చుకోవచ్చు. కోర్సు అధికారికంగా పూర్తయిన తర్వాత అదనంగా మరో 60 రోజులు అక్కడే ఉండవచ్చు. ఆ తర్వాత కూడా మరికొన్ని రోజులు అక్కడే ఉండాలనుకుంటే ఓపీటీ(ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) లేదా స్టెమ్(సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యా?థమెటిక్స్) ఓపీటీకి దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న కోర్సులు లేదా ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఆధారంగా వీసా గడువును పొడిగిస్తారు. అయితే, ట్రంప్ యంత్రాంగం తాజాగా చేసిన ప్రతిపాదనలు ఈ నిబంధనలను మరింత కఠినతరం చేయనున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు తమ మేజర్స్, ప్రోగ్రామ్స్‌ను అమెరికా వెళ్లిన తొలి సంవత్సరంలో మార్చుకునే వీలు ఉండదని అంటున్నారు. ఓ డిగ్రీని అమెరికాలో పూర్తి చేసి అదే స్థాయి లేదా అంతకంటే తక్కువ స్థాయి డిగ్రీ చేసేందుకు మళ్లీ ఎఫ్-1 వీసా పొందాలంటే ఇక కుదరదని చెబుతున్నారు. అలాగే, ఓ కోర్సు చేసేందుకు ఎఫ్-1 వీసాపై అమెరికా వెళ్లి మరో కొత్త కోర్సు చేస్తామంటే అంగీకరించరని అంటున్నారు. కొత్త కోర్సు చేయాలనుకునే వారు స్వదేశానికి వచ్చి వీసా కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందేనని చెబుతున్నారు. ప్రతిపాదిత నిబంధనల ప్రకారం కోర్సు కాల పరిమితి ప్రకారం గరిష్ఠంగా నాలుగేళ్ల కాల పరిమితితో ఎఫ్-1 వీసా జారీ చేస్తారు. ఆ తర్వాత కూడా అమెరికాలో ఉండాలనుకునే వారు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ(డీహెచ్ఎస)కు దరఖాస్తు చేసుకోవాల్సిందే. ప్రస్తుతం ఎఫ్-1 వీసాదారులు తమ కోర్సు పూర్తయిన తర్వాత 60 రోజులు దాకా అమెరికాలో ఉండవచ్చు. ఈ సమయంలో చాలామంది ఉద్యోగం సాధించి హెచ్-1బీ వీసా పొందుతున్నారు. ఇప్పుడు 60 రోజుల గడువును 30 రోజులకు కుదించనున్నారు. దీంతో విద్యార్థి వీసాతో అమెరికా వచ్చి ఆ తర్వాత హెచ్-1బీ వీసా పొందడం మరింత కష్టం కానుందని భారతీయ అమెరికన్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఓపీటీ ఎక్స్‌టెన్షన్ వస్తుందని ఆశించే వారు ఇకపై ఈఓఎసతో పాటు వర్క్ ఆథరైజేషన్ కోసం కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతిపాదిత నిబంధనలు అమల్లోకి వస్తే ఓపీటీ ద్వారా హెచ్-1 బీ వర్క్ వీసా పొందడం, విద్యార్థులు ఎంట్రీ లెవల్ ఉద్యోగాల్లో చేరడం కష్టం అవుతుంది. అందువల్ల విద్యార్థులు మేజర్స్/ప్రోగ్రామ్‌లలో మార్పులు తగ్గించుకోవాలి. చివరి నిమిషం వరకూ వేచి ఉండకుండా ఈఓఎస(ఎక్స్‌టెన్షన్ ఆఫ్ స్టే)కు త్వరగా దరఖాస్తు చేసుకోవాలి. ఈఓఎస్ నిబంధనలకు అనుగుణంగా ఓపీటీ/స్టెమ్ అప్లికేషన్‌లు ఉండేలా చూసుకోవాలి. అధిక జీతం వచ్చే ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకోవాలి. అప్పుడే హెచ్-1 బీకు అవకాశం ఉంటుంది.

## ఆలయాల నిధులు దేవుళ్లకు మాత్రమే..



**చెన్నై-నవభూమి:** భక్తులు విరాళంగా ఇచ్చిన నిధులు దేవుడికి మాత్రమే చెందుతాయని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. ఇతర కార్యక్రమాలకు ఆ నిధులను మళ్లించకూడదని తేల్చి చెప్పింది. ఆ నిధులను మతపరమైన, దాతృత్వ కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని పేర్కొంది. ఈ మేరకు మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ తీర్పు ఇచ్చింది. ఆలయాల నిధులతో కల్యాణ మండపాలు నిర్మించడానికి 2023-25 మధ్య తమిళనాడు ప్రభుత్వం ఇచ్చిన ఐదు జీవోలను జస్టిస్ ఎస్ఎం సుబ్రమణియమ్, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. ఆలయాల నిర్వహణ, అభివృద్ధికి మాత్రమే ఆలయాల నిధులు వినియోగించాలని, కల్యాణ మండపాలు వంటి వాణిజ్య అవసరాలకు వాటిని మళ్లించకూడదని చెప్పింది. హిందూ రెలిజియస్ అండ్ చారిటబుల్ ఎండోమెంట్స్ యాక్ట్- 1959 ప్రకారం పూజలు, అన్నదానం, యాత్రికుల సంక్షేమం, పేదలకు సహాయం వంటి కార్యక్రమాలకు తప్ప, ఆదాయార్జన కార్యక్రమాలకు నిధులను మళ్లించకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది.

## హాయ్! నేను షియావో!



**బీజింగ్-నవభూమి:** చైనా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్‌సీఓ శిఖరాగ్ర సదస్సులో హ్యూమనాయిడ్ రోబోలు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా సర్వీసడెస్క్, ప్రెస్ సెంటర్‌లో ఉన్న షియావో హీ అనే రోబో విలేకర్లకు సహాయకారిగా మసలుకుంటోంది. అచ్చం ఒక యువతిలా కనిపించే ఈ రోబో.. జర్నలిస్టులు ఎదురుపడగానే చిరునవ్వుతో పలకరించి, అభివాదం చేస్తుంది. సదస్సుకు స్వాగతం పలుకుతుంది. తెలివితేటలు, భావోద్వేగాలు కలిగి ఉండటం ఈ రోబో విశిష్టత. ఏఎన్ఐ అనే వార్తాసంస్థ షియావోను ఇంటర్వ్యూ కూడా చేయటం విశేషం. 'టియాన్‌జిన్ నగరంలో నిర్వహిస్తున్న ఎస్‌సీఓ సదస్సు కోసం అత్యాధునిక కృత్రిమమేధ పరిజ్ఞానంతో నన్ను తయారుచేశారు. అడిగిన వెంటనే సమాచారం ఇవ్వటం, చైనీస్, రష్యన్, ఇంగ్లిష్ భాషల్లో సేవలందించటం వంటి పనుల్ని నేను చేయగలను' అని షియావో తెలిపింది. తనలో భావోద్వేగాలను గుర్తించే అడ్వాన్స్ అల్గారిథమ్స్, అడాప్టివ్ లెర్నింగ్ మాడ్యూల్స్ ఉన్నాయని పేర్కొంది. అంతర్జాతీయ ప్రతినిధులు, విలేకర్లు, సదస్సు నిర్వాహకుల మధ్య నిరంతర సమన్వయానికి అవసరమైన సమగ్ర నాలెడ్జ్ డేటాబేసలను తనలో నిక్షిప్తం చేశారని, వాటి సాయంతోనే తాను సేవలు అందించగలుగుతున్నానని వెల్లడించింది. ఎస్‌సీఓ సదస్సులో షియావో మాత్రమేగాక ఇతర రోబోలు కూడా సేవలందిస్తున్నాయి. సదస్సు ప్రతినిధులకు ఐస్‌క్రీం అందించటానికి కూడా ఓ రోబో ఉండటం విశేషం.


## బిహార్ సీఎం అభ్యర్థిని నేనే: రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ సమక్షంలో తేజస్వీ యాదవ్ ప్రకటన



బీహార్: బీహార్‌లో మహా ఘట్‌బంధన్ కూటమి సీఎం అభ్యర్థి తానే అని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఆరా జిల్లాలో 'ఓట్ అధికార్ యాత్ర' కార్యక్రమంలోనే భాగంగా ఈ కామెంట్లు చేశారు. అయితే అప్పుడు రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్ కూడా అక్కడే ఉన్నారు. సీఎం అభ్యర్థిని తానేనంటూ తేజస్వీ యాదవ్ వారి సమక్షంలో ప్రకటించగా.. వారు మాత్రం చప్పుడు చేయలేదు. ముఖ్యంగా రాహుల్ గాంధీ మాత్రం దీనిపై నోరు మెదపలేదు. అలాగే నితీశ్ కుమార్ ప్రభుత్వంపై తేజస్వీ యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినప్పటికీ బీహార్‌లో ఆర్జేడీదే పైచేయి అని తెలిపారు.

ఆరాలో జరిగిన ర్యాలీలో తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ.. తాను ప్రకటించిన సంక్షేమ పథకాలనే సీఎం నితీశ్ కుమార్ అమలు చేస్తున్నారని ఆరోపించారు. "ముందు నేను వెళ్తుంటే ప్రభుత్వం వెనుక వస్తోంది" అని అన్నారు. ఈ సభలోనే ప్రజలను ఓ సూటి ప్రశ్న అడిగారు. "మీకు కాపీ కొట్టే సీఎం కావాలా? ఒరిజినల్ సీఎం కావాలా?" అంటూ ప్రశ్నించారు. అలాగే మహా ఘట్‌బంధన్ తరఫున సీఎం అభ్యర్థిని తానేనని తేజస్వి మరోసారి నొక్కి చెప్పారు. అయితే రెండోసారి చెప్పినప్పుడు కూడా రాహుల్ గాంధీ మౌనంగానే ఉండిపోయారు. బీహార్‌లో కాంగ్రెస్ కంటే ఆర్జేడీ పెద్దన్న పాత్ర పోషిస్తుందని తేజస్వీ పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కంటే తమ పార్టీకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని ఆయన చెప్పకనే చెప్పారు. తేజస్వీ ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ సమక్షంలోనే ఆయన ఈ కామెంట్లు చేయగా.. వీరిద్దరూ నోరు మెదపకపోవడం గమనార్హంగా నిలిచింది. ముఖ్యంగా తేజస్వీ యాదవ్ మొదటి నుంచీ నితీష్ కుమార్ ప్రభుత్వాన్ని తప్పు పడుతూనే వస్తున్నారు. తీవ్ర విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. పదవీ విరమణ వయసు 60 ఏళ్లేనని మరి 75 ఏళ్ల సీఎం అవసరమా అంటూ వ్యాఖ్యానించారు. నితీష్ కుమార్ సీఎం పదవి నుంచి తొలగిపోవాలంటూ పదే పదే డిమాండ్

## క్వాడ్ సమావేశానికి దూరంగా ట్రంప్..
### భారత్‌తో సంబంధాలు పూర్తిగా తెగినట్లేనా?



**వాషింగ్టన్ -నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది చివరలో భారత్‌లో జరగాల్సిన క్వాడ్ సదస్సుకు హాజరుకావడం లేదని తెలుస్తోంది. ట్రంప్, మోదీల మధ్య సంబంధాలు క్షీణించడమే దీనికి కారణమని కూడా ఓ నివేదిక వెల్లడించింది. భారత్-పాక్ మధ్య ఘర్షణను ఆపానన్న ట్రంప్ ప్రకటనలు, నోబెల్ శాంతి బహుమతికి మోదీ తన పేరును సిఫారసు చేయకపోవడం వంటి అంశాలు ఇందుకు దోహదపడ్డట్లు వివరించింది. అయితే ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల కాలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సంవత్సరం చివరలో భారతదేశంలో జరగాల్సిన క్వాడ్ సదస్సుకు హాజరు కావడం లేదని ది న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. గత కొన్ని నెలలుగా ట్రంప్‌నకు, భారత ప్రధాని నరేంద్ర మోదీకి మధ్య సంబంధాలు క్షీణించాయని ఈ నివేదికలో పేర్కొన్నారు. ముఖ్యంగా ట్రంప్ 2025లో భారత పర్యటనకు వెళ్తానని చెప్పినప్పటికీ.. తాజాగా వాటిని విరమించుకున్నారని పేర్కొంది. అయితే రెండు దేశాల నుంచి ఇందుకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఒక్క రోజు తర్వాతనే క్వాడ్ విదేశాంగ మంత్రులతో సమావేశం నిర్వహిచారు. ఇందుకు మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఇక ఈ ఏడాది చివరలోనూ భారత్‌లో క్వాడ్ సదస్సు జరగాల్సి ఉంది. ఇందుకు ట్రంప్ హాజరు కాబోతున్నట్లు గతంలోనే ప్రకటించారు. కానీ తాజాగా ఆయన ఈ సమావేశానికి డుమ్మా కొట్టబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ట్రంప్, మోదీల మధ్య సంబంధాలు దెబ్బతినడమే కారణం అని నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మధ్య మే నెలలో జరిగి నాలుగు రోజుల ఘర్షణను తానే ఆపానని ట్రంప్ పలుమార్లు ప్రకటించారు. ఈ వాదనలను ఢిల్లీ తీవ్రంగా ఖండించింది. భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో దేశం పాత్ర లేదని తేల్చి చెప్పింది. కానీ ట్రంప్ మాత్రం దాదాపు 40 సార్లకు పైనే తాను యుద్ధాన్ని ఆపినట్లు ప్రకటించారు. ట్రంప్ చేస్తున్న ఈ వ్యాఖ్యలపై మోదీ సహనం కోల్పోతున్నట్లు నివేదిక వివరించింది. అలాగే ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై మోదీ స్పందించకపోవడం, అందులోనూ నోబెల్ శాంతి బహుమతికి చతన పేరును నామినేట్ చేయకపోవడంతో మోదీపై కోపం పెంచుకున్నారని కూడా చెప్పింది. ట్రంప్ మొదటి సారి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించినప్పుడు మోదీతో స్నేహం బలంగా ఉందని.. కానీ ఇప్పుడు మాత్రం ఆ బంధం పూర్తిగా క్షీణించిందని తెలిపింది. ముఖ్యంగా సుంకాల విషయంలో కూడా ట్రంప్ భారత్‌పై పక్షపాతం చూపిస్తుండడంతో.. ఆయనకు ముఖం చెల్లడం లేదని అంతా భావిస్తున్నారు. కెనడాలో జరిగిన 7 సదస్సుకు హాజరై తిరిగి వస్తున్నప్పుడు ట్రంప్.. ప్రధాని మోదీతో 35 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడారు. ఈ సదస్సుకు మోదీ కూడా హాజరయ్యారు. ఈ ఇద్దరు నాయకులు సదస్సులో నేరుగా కలుసుకోవాల్సి ఉండగా.. ట్రంప్ ముందుగానే వెళ్లిపోవడంతో.. మోదీ ఆయనతో ఫోన్‌లో మాట్లాడారు.

ఆ కాల్‌లో ట్రంప్, వాషింగ్టన్‌లో ఆగి వెళ్లాలని మోదీని కోరారు. కానీ మోదీ క్రొయేషియాకు షెడ్యూల్ చేసిన పర్యటన ఉన్నందున ఆ అభ్యర్థనను తిరస్కరించారు. ఇక ఆ తర్వాత నుంచి అమెరికా భారత్‌పై సుంకాల విషయంలో గొడవ చేస్తూనే వచ్చింది. చివరకు 50 శాతం సుంకాలు విధించి కక్ష్య సాధిస్తోంది. అలాగే నాలుగు రోజుల క్రితం ట్రంప్ మోదీకి నాలుగు సార్లు ఫోన్ చేయగా.. లిఫ్ట్ చేయడం లేదంటూ వార్తలు వచ్చాయి. దీంతో కూడా ట్రంప్ ముఖం మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యలన్నింటితో భారత్‌తో బంధం క్షీణించగా.. ట్రంప్ ఇండియాకు రావడానికి ఇష్టపడడం లేదని నివేదిక వివరించింది.

## జయలలిత నెచ్చెలి శశికళ ఆసక్తికర కామెంట్స్.. ఆమె ఏమన్నారో తెలిస్తే..



**చెన్నై-నవభూమి:** ఐకమత్యంతో కూడిన బలమైన అన్నాడీఎంకేను ప్రజలు కోరుకుంటున్నారని, అందువల్ల ప్రతి నేతా, కార్యకర్తా ఏకతాటిపైకి రావాలని ఆ పార్టీ బహిష్కృత నాయకురాలు శశికళపిలుపునిచ్చారు. ఇదే విషయంపై ఆమె శనివారం ప్రకటన విడుదల చేశారు. ఏ పార్టీ (డీఎంకే)ని అయితే అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలనుకున్నారో, రాజకీయ క్షేత్రంలో లేకుండా చేయాలని ఎంజీఆర్, జయలలిత కోరుకున్నారో ఆ పార్టీ అధికారంలోకి వచ్చేలా చేశామన్నారు. భవిష్యత్తులో ఈ తప్పు పునరావృత్తం కారాదన్నారు. అందుకే పార్టీ నేతలంతా ఏకం కావాలని ఎంతో కాలంగా పిలుపునిస్తున్నానని పేర్కొంటూ.. ఈ విషయంలో తనకు ఎలాంటి స్వార్థం లేదన్నారు. ఎల్లవేళలా ప్రజాక్షేమాన్ని మాత్రమే ఆకాంక్షిస్తుంటాన న్నారు. తన కుటుంబం పార్టీనే అని, తనను ఎవ్వరూ ఒక సర్కిల్‌లో బంధించలేరన్నారు. పార్టీకి చెందిన నేతలపై తనకు ఎలాంటి కోపతాపాలు లేవన్నారు. ఇంతకంటే కఠిన పరీక్షలను తన బాల్యంలోనే ఎదుర్కొని వచ్చినట్టు వెల్లడించారు. తాను ఇద్దరు గొప్ప వ్యక్తుల వద్ద శిక్షణ పొందానని, ఇది తనను ఎంతగానో పరిణితి చెందేలా చేసిందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంజీఆర్ విధి విధానాలు, అణిగిమణిగి ఉండే లక్షణాలు తనను ఎంతో పాఠాలు నేర్పించిందన్నారు. అందరిలో ఒకరిగా, సోదరిగా కలిసిపోయి పార్టీ కోసమే తాను పని చేసేందుకు ఇష్టపడుతానన్నారు.

పార్టీ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే ఇప్పటివరకు తన కార్యాచరణ ఉన్నదని వెల్లడించారు. 2021లో కూడా పార్టీ విజయం సాధించాలన్న ఏకైక లక్ష్యంతోనే, అన్నాడీఎంకే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని భావించే ఎన్నికల్లో పోటీ నుంచి దూరంగా ఉన్నానని తెలిపారు. కానీ, ఆ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించకపోగా, ఇప్పటివరకు జరిగిన ఏ ఒక్క ఎన్నికల్లో పార్టీ ఒక్క గెలుపును కూడా సొంతం చేసుకోలేకపోవడం తీవ్ర మనోవేదనకు గురి చేసిందన్నారు. ఈ పరిస్థితులను చూస్తూ మిన్నకుండిపోవడం అనేది మన నేతలకు మనం చేసే అతిపెద్ద ద్రోహంగా భావిస్తున్నట్టు తెలిపారు. "గతం గతః. ఈ పార్టీ కార్యకర్తలది. వారి నిర్ణయమే అంతిమ నిర్ణయం. వారి నిర్ణయానికి కట్టుబడి మనమంతా ఐకమత్యంతో ముందుకు సాగుదాం" అని ఆమె పిలుపునిచ్చారు. అవకాశ రాజకీయవాదులకు మనం ఏమాత్రం చోటు ఇవ్వరాదన్నారు. ఒక చేత్తో కొడితే ఎలా శబ్దం రాదో... అదే విధంగా ఒంటరిగా వెళ్లడం వల్ల ఎలాంటి విజయం చేకూరదన్నారు. అన్నాడీఎంకేలో ప్రస్తుత పరిణామాలను డీఎంకే అనుకూలంగా మలుచుకుని చలి కాచుకుంటోందన్నారు. శక్తిమంతమైన పార్టీని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని, అలాగే, అనేక రాజకీయ పార్టీలు కూడా దీన్నే కోరుకుంటున్నాయన్నారు. వారందరి అభీష్టం మేరకు శక్తిమంతమైన అన్నాడీఎంకేను తయారు చేసి, ఐకమత్యంతో ముందుకు సాగుతూ అధికార డీఎంకేకు గుణపాఠం నేర్పుదామని శశికళ పిలుపునిచ్చారు.


## జిన్‌పింగ్‌తో మోదీ భేటీ.. సరిహద్దు వివాదం,
## భారత్-చైనా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు



**చైనా-నవభూమి:** ఏడేళ్ల తర్వాత చైనాలో పర్యటిస్తోన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ... ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ఆదివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. తనను ఎస్‌సీఓ శిఖరాగ్ర సదస్సుకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. భారత్-చైనా సంబంధాలను పరస్పర నమ్మకం, గౌరవం, సున్నితత్వంతో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. 280 కోట్ల మంది భారతీయులు, చైనీయుల నమ్మకంపై సంబంధాలు ఆధారపడి ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. అంతేకాదు, సైన్యాల ఉపసంహరణ తర్వాత సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం నెలకుందని వ్యాఖ్యానించారు. జపాన్ పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ అటు నుంచి అటే చైనాకు వెళ్లారు. "గతేడాది కజాన్‌లో మేము చాలా ఫలవంతమైన చర్చలు జరిపాం.. ఇది మా సంబంధాలకు సానుకూల దిశానిర్దేశం చేసింది.. సరిహద్దులో సైన్యాల మళ్లింపు తర్వాత శాంతి, స్థిరత్వం వాతావరణం నెలకుంది" అని ఆయన అన్నారు. రష్యాలోని కజాన్‌లో జరిగిన 2024 బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు హాజరైన మోదీ.. అక్కడ చైనా అధ్యక్షుడితో సమావేశమైన విషయం తెలిసిందే. ఐదేళ్ల తర్వాత మొదలైన కైలాస మానసరోవర యాత్ర, భారత్-చైనాల మధ్య విమాన రాకపోకల గురించి ప్రధాని మాట్లాడారు. "రెండు దేశాలలోని 2.8 బిలియన్ల ప్రజల ప్రయోజనాలు మన సహకారంతో ముడిపడి ఉన్నాయి. ఇది మొత్తం మానవాళి సంక్షేమానికి కూడా మార్గం సుగమం చేస్తుంది" అని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రతినిధి బృందం స్థాయి చర్చల సందర్భంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ప్రసంగిస్తూ.. 'మిస్టర్ ప్రధాన మంత్రి మిమ్మల్ని మళ్లీ కలవడం చాలా ఆనందంగా ఉంది.. శిఖరాగ్ర సమావేశానికి చైనాకు నేను మిమ్మల్ని స్వాగతిస్తున్నాను. గత సంవత్సరం, మనం కజాన్‌లో విజయవంతమైన సమావేశాన్ని నిర్వహించాం' అని అన్నారు. ఇక, జిన్‌పింగ్ మాట్లాడుతూ.. భారత్, చైనాలు స్నేహితులుగా, మంచి ఇరుగుపొరుగు దేశాలుగా ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. 'ప్రపంచం మార్పులతో ముందుకెళ్తోంది..భారత్, చైనాలు పురాతన నాగరికతలు కలిగిన దేశాలు.. మనం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు.. గ్లోబల్ సౌత్‌లో భాగం... స్నేహితులుగా, మంచి పొరుగువారిగా ఉండటం, డ్రాగన్- ఏనుగు కలిసి నడవడం చాలా ముఖ్యం' అని స్పష్టం చేశారు. 'చైనా-భారత్ దౌత్య సంబంధాలు మొదలై ఈ ఏడాదితో 75 వసంతాలు.. ఇరు దేశాలూమన సంబంధాన్ని వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్పథంతో నిర్వహించాలి' అని జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల ఘర్షణ అనంతరం.. భారత్, చైనా సంబంధాలు మరింత దిగజారాయి. ఐదేళ్ల తర్వాత మళ్లీ వివాదాలను పరిష్కరించుకునే దిశగా ముందుకు సాగుతున్నాయి.


## అత్యంత అరుదైన సంఘటన.. 26 ఏళ్లుగా వ్యక్తి ఊపిరితిత్తుల్లో పెన్‌క్యాప్

**న్యూఢిల్లీ-నవభూమి:** ఓ వ్యక్తి చిన్నపుడు పొరపాటున పెన్ క్యాప్



మింగేశాడు. ఆ క్యాప్ ఏకంగా 26 ఏళ్ల పాటు అతడి ఊపిరితిత్తుల్లో ఉండిపోయింది. తాజాగా, డాక్టర్లు ఆపరేషన్ చేసి పెన్ క్యాప్‌ను బయటకు తీశారు. ఈ సంఘటన ఢిల్లీలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి ఏడేళ్ల వయసులో ఆడుకుంటూ ప్లాస్టిక్ పెన్ క్యాప్ మింగేశాడు. అయితే, ఆ విషయాన్ని అతడు తన తల్లిదండ్రులకు చెప్పలేదు. ఆశ్చర్యకరంగా అతడికి ఎలాంటి ఇబ్బంది కూడా కలగలేదు. కానీ, గత కొద్దిరోజులనుంచి తరచుగా దగ్గు వస్తూ ఉంది. దగ్గుతున్నపుడు గళ్లలో రక్తం పడుతూ ఉంది. దీంతో భయపడిపోయిన అతడు ఆస్పత్రికి వెళ్లాడు. డాక్టర్లు అతడికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అతడి ఊపిరితిత్తుల్లో ఏదో వస్తువు ఉన్నట్లు గుర్తించారు. అది అక్కడే ఉంటే ప్రాణాలకు ముప్పు తప్పదని భావించారు. సర్జరీ చేసి దాన్ని బయటకు తీశారు. ఆపరేషన్ సక్సెస్ అయింది. అతడి ఊపిరితిత్తుల్లో ఉన్నది ప్లాస్టిక్ పెన్ క్యాప్ అని తెలిసి డాక్టర్లు ఆశ్చర్యపోయారు. ఈ సంఘటనపై సర్జరీ చేసిన డాక్టర్ రోమన్ దత్తా మాట్లాడుతూ.. 'ఇలాంటి కేసులు ఇండియాలో అత్యంత అరుదుగా జరుగుతూ ఉంటాయి. ఒక వస్తువు ఊపిరితిత్తుల్లో ఇంతకాలం ఉన్నప్పటికి అతడి ఎలాంటి పెద్ద సమస్యలు రాకపోవటం అన్నది అసాధారణ విషయం. సమయం గడిచే కొద్ది అలాంటివి ప్రాణాలు తీసే అవకాశం ఉంది' అని అన్నారు. ఇక, సదరు వ్యక్తి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఎవరైనా ఏదైనా వస్తువును మింగితే వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాలని అన్నారు. మరీ ముఖ్యంగా పిల్లల విషయంలో ఆలస్యం చేయకూడదని, లేదంటే దాని వల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌పై సర్వే.. 2 లక్షలమంది అభిప్రాయాల సేకరణ,
## మెజారిటీ ప్రజలు ఏం చెప్పారో తెలుసా?




పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, ఎయిర్ బేస్‌లపై భారత సైన్యం విరుచుకుపడటంతో వందమందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఆపరేషన్ సిందూర్‌పై తాజాగా నిర్వహించిన సర్వేలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మెజారిటీ ప్రజలు దీన్ని సమర్థించగా.. కొందరు వ్యతిరేకించారు. మరికొందరు మాత్రం మరింత కఠినంగా శిక్షించాలని అభిప్రాయపడ్డారు.

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అయిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలు, ఎయిర్‌బేస్‌లే లక్ష్యంగా భారత్ చేపట్టిన దాడులతో భారీగా ఉగ్రవాదులు హతమయ్యారు. పదే పదే భారత్‌పైకి ఉగ్రవాదులను పంపుతున్న పాకిస్తాన్‌కు గట్టి బుద్ధి చెప్పాలని.. భారత త్రివిధ దళాలు రంగంలోకి దిగి.. ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టి కేవలం దాడులు మాత్రమే కాకుండా.. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసి పాకిస్తాన్‌కు భారీ దెబ్బ కొట్టింది. అంతేకాకుండా అట్టారీ సరిహద్దును మూసివేసి.. భారత్‌లో ఉన్న పాక్ వాసుల వీసాలను రద్దు చేసి వెనక్కి పంపించేసింది. ఈ క్రమంలోనే కేంద్రం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై ఇండియా టుడే-సీ ఓటర్.. మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేను చేపట్టింది. ఈ సర్వేలో పాల్గొన్న మెజారిటీ ప్రజలు ఆపరేషన్ సిందూర్‌ను సమర్థించారు. పహల్గామ్ ఉగ్రదాడికి బదులు తీర్చుకునేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ మంచి నిర్ణయమేనని సర్వేలో పాల్గొన్న 55 శాతం మంది చెప్పారు. మరో 21 శాతం మంది మాత్రం ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకించారు. ఇంకో 15 శాతం మంది మాత్రం.. ఆపరేషన్ సిందూర్ సంతృప్తికరంగా లేదని.. పాకిస్తాన్‌ను మరింత ఎక్కువ కాలం శిక్షించాల్సి ఉండాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూలై 1వ తేదీ నుంచి ఆగస్ట్ 14వ తేదీ వరకు ఇండియా టుడే-సీ ఓటర్ ఈ మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేను నిర్వహించింది. 54 వేల మందికి పైగా ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకున్నారు. ఇక 1,52,038 మంది ఇంటర్వ్యూలను కూడా విశ్లేషించారు. దీంతో మొత్తం 2,06,826 మంది నుంచి ఆపరేషన్ సిందూర్ గురించి.. ఫీడ్‌బ్యాక్ తీసుకుని.. చివరికి సర్వే ఫలితాలను వెల్లడించింది. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన మారణహోమంలో 26 మంది అమాయక పర్యాటకులను అతిదారుణంగా కాల్చి చంపడం దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ దేశాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా.. మే 7వ తేదీన పాకిస్తాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు కేంద్రం ప్రకటించింది. అదే సమయంలో పాక్‌లోని ఉగ్రవాద కేంద్రాలు, పాక్ వైమానిక స్థావరాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4
హైదరాబాద్
సోమవారం
01 । సెప్టెంబర్ । 2025



## భారత్‌ను టార్గెట్ చేయండి.. యూరప్ దేశాలను కోరిన అమెరికా..!



**రష్యా-నవభూమి:** రష్యానుంచి చమురు కొనుగోలు చేయడాన్ని బూచిగా చూపి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీగా సుంకాల భారాన్ని మోపారు. ప్రస్తుతం భారత దిగుమతులపై అమెరికాలో 50 శాతం టారిఫ్‌లు అమలులో ఉన్నాయి. ఈ క్రమంలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తమలాగే భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని యూరప్ దేశాలను వైట్‌హౌస్ కోరినట్లు సమాచారం. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం ఆపకపోతే అమెరికా మాదిరిగానే భారత్‌పై సుంకాలను పెంచాలని ట్రంప్ యంత్రాంగం యూరప్ దేశాలను కోరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆంక్షలు విధించడంతోపాటు భారత్ నుంచి చమురు, గ్యాస్ కొనుగోలును నిలిపివేయాలని కోరినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే విషయంపై చర్చించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇటీవల ట్రంప్ భేటీ అయ్యారు.యుద్ధం ముగించేందుకు అగ్రరాజ్యాధిపతి తీసుకుంటున్న చర్యలకు కొంతమంది యూరోపియన్ నాయకులు మద్దతు పలికినట్లు సమాచారం. అయితే భారత్‌కు వ్యతిరేకంగా ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలపై యూరోపియన్ దేశాలు మౌనంగా ఉన్నాయి. సుంకాలు విధించడాని సమర్థించలేదు. అలా అని తప్పుబట్టలేదు. ఈ క్రమంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని ట్రంప్ పరిపాలనాధికారులు కోరడం గమనించాల్సిన విషయం.

## మోదీకి పరీక్ష

2014 మే నెలలో నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి భారత రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఆయన నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం నిరంతరం దూకుడుతో ముందుకు సాగుతూ, దేశాన్ని ఉక్కుపాదంతో నడిపిస్తున్నదన్న విమర్శలు ఎదుర్కొంటూనే దశాబ్దం పైగా అధికారంలో కొనసాగింది. కానీ 2024లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మూడోసారి ప్రధానిగా పదవిలోకి వచ్చినప్పటికీ, బీజేపీకి స్వతంత్ర మెజారిటీ రాకపోవడం, ఎన్డీయే భాగస్వామ్య పార్టీలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడడం ఒక పెద్ద మలుపుగా నిలిచింది. ఇప్పుడు పదకొండో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న మోదీ ప్రభుత్వానికి ఎదురవుతున్న సవాళ్లు ఆయన నాయకత్వంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

జూలై 2025 చివర్లో రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అకస్మాత్తుగా రాజీనామా చేయడం దేశ రాజకీయాల్లో పెద్ద సంచలనం రేపింది. ప్రతిపక్షాలు ఇచ్చిన న్యాయమూర్తి అభిశంసన నోటీసుకు ధన్‌ఖడ్ ఆమోదం తెలపడం బీజేపీ కేంద్రనాయకత్వానికి ఇష్టం లేకపోవడం, ఆ ఒత్తిడితోనే ఆయన "అనారోగ్య కారణాలు" చూపి రాజీనామా చేశారనే ప్రచారం దేశమంతా వ్యాపించింది. ఎప్పుడూ బీజేపీ తరఫున గట్టిగా మాట్లాడే ధన్‌ఖడ్‌ను ఈ విధంగా పక్కన పెట్టడం మోదీ బలహీనతను బహిర్గతం చేసిందనే అభిప్రాయం ఏర్పడింది.తమిళనాడు ఎంపీ తోల్ తిరుమావళవన్ చేసిన ఆరోపణలు"ధన్‌ఖడ్‌ను కేంద్ర ప్రభుత్వం బెదిరించి రాజీనామా చేయించింది, ఆయనను గృహ నిర్బంధంలో పెట్టింది"ఃమోదీ ప్రభుత్వ విశ్వసనీయతను మరింత దెబ్బతీశాయి. హిందుత్వ సిద్ధాంతాలను బలంగా సమర్థించే ధన్‌ఖడ్‌కే ఈ పరిస్థితి వస్తే, మోదీ పాలనలో వ్యక్తిగత భద్రత, రాజ్యాంగపరమైన స్వేచ్ఛలు ఎంతవరకు సురక్షితం అన్న ప్రశ్నలు ప్రజల్లో కలిగాయి.పార్లమెంటు వర్షాకాల సమావేశాల చివర్లో మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు కీలక బిల్లులు మరో పెద్ద చర్చకు దారి తీశాయి. ఈ బిల్లుల ప్రకారం, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రి లిలిఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్షకు గురయ్యే కేసులో అరెస్టయి 30 రోజులు జైలులో ఉంటేలిలి, తప్పక పదవి నుంచి తప్పుకోవాలి.ప్రభుత్వం దీన్ని నేరచరితులను రాజకీయాల నుంచి దూరం చేసే సంస్కరణగా ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, ప్రతిపక్షాలు మాత్రం దీనిని "కక్ష సాధింపుకు కొత్త ఆయుధం"గా అభివర్ణిస్తున్నాయి. ఎందుకంటే కోర్టు తీర్పు రాకుండానే కేవలం అరెస్టు, నిర్బంధం ఆధారంగా పదవి కోల్పోవాల్సిన పరిస్థితి రావడం న్యాయసూత్రాలకు విరుద్ధమని నిపుణులు చెబుతున్నారు.అరవింద్ కేజ్రీవాల్, హేమంత్ సోరెన్ వంటి నేతలు జైల్లో ఉన్న సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లులు తెచ్చారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. వాస్తవానికి, బిల్లులను ఇంత హడావుడిగా ప్రవేశపెట్టడం బీజేపీ ఆందోళనకు నిదర్శనం అని చాలా మంది భావిస్తున్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్లకు పైగా అయిన తర్వాత, దేశ ప్రజాస్వామ్యం మళ్లీ ఒక "అప్రకటిత ఎమర్జెన్సీ"ని ఎదుర్కొంటోందన్న భావన విస్తృతమైంది. 1975లో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ తరహాలోనే ఇప్పుడు మోదీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై దౌర్జన్యపూర్వక చర్యలు తీసుకుంటోందని విమర్శకులు అంటున్నారు.

ఉదాహరణకు: బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ( పేరుతో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించడం.

ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపు కేసులు పెట్టడం.

కేంద్ర ఎన్నికల సంఘాన్ని బీజేపీ నియంత్రణలోకి తేవడం.

సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వల్లే బీహార్ ఓటర్ల తొలగింపు విషయంలో కొంత న్యాయం సాధ్యమైంది. లేనిపక్షంలో ప్రజాస్వామ్య మూలాలను దెబ్బతీసే ప్రయత్నం విజయవంతం అయ్యేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ప్రపంచ చరిత్రలో పదకొండు సంవత్సరాలకు మించి నియంతల పాలన కొనసాగడం అరుదు. ఆకార్ పటేల్ వంటి చరిత్రకారులు గుర్తుచేసినట్లు: నెపోలియన్ 11 ఏళ్ల తర్వాత వాటర్లూ యుద్ధంలో ఓడి పతనమయ్యాడు.

చైనాలో డెంగ్ జియావోపింగ్ దశాబ్దం దాటాక తియనాన్‌మెన్ సంఘటనలతో తన ఆధిపత్యం కోల్పోయాడు.

టర్కీ ఎర్దోగన్, రష్యా పుతిన్ వంటి నేతలు ఇప్పటికీ అధికారంలో ఉన్నప్పటికీ తీవ్ర సంక్షోభాలను ఎదుర్కొంటున్నారు. మోదీ కూడా ఇప్పుడు అలాంటి ఒక "పదకొండేళ్ల పరీక్ష"ను ఎదుర్కొంటున్నారని విమర్శకులు అంటున్నారు. 2024లో బీజేపీకి స్వతంత్ర మెజారిటీ రాకపోవడం, ప్రతిపక్షాలు తిరిగి బలపడడం ఆయనకు కొత్త తలనొప్పులు తెచ్చాయి.

ప్రస్తుతం లోక్‌సభలో కాంగ్రెస్ మొదటిసారి గుర్తింపు పొందిన ప్రతిపక్షంగా ఉన్నప్పటికీ, అది పాలకపక్షానికి పూర్తి ప్రత్యామ్నాయంగా ఎదగలేకపోవడం మోదీకి కొంత ఊరటనిస్తోంది. అయితే బీహార్, తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో బలమైన ప్రాంతీయ పార్టీలు ప్రతిపక్షాలుగా నిలుస్తున్నాయి. ఈ పరిస్థితి మోదీకి నిరంతరం సవాళ్లు విసురుతోంది.

**బీజేపీ "75 ఏళ్ల నియమం"- మోదీపై వర్తిస్తుందా?**

బీజేపీలో ఒక "అలిఖిత నియమం" ఉంది: లిలి75 ఏళ్లు నిండిన నేతలు పదవుల నుంచి తప్పుకోవాలి.లిలి సెప్టెంబర్ 2025లో మోదీ 75వ పుట్టినరోజు జరుపుకోనున్నారు. ఈ నియమం మోదీకి వర్తిస్తుందా? లేక ఆయనకోసం ప్రత్యేక మినహాయింపు ఇస్తారా? అన్న ప్రశ్న ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.పదకొండు సంవత్సరాలపాటు దాదాపు బుల్డోజర్‌లా సాగిన మోదీ పాలన ఇప్పుడు సంక్షోభ దశలోకి ప్రవేశించింది.

ఉపరాష్ట్రపతి రాజీనామా, మూడు "ఉద్వాసన బిల్లులు", ప్రతిపక్షాలపై కక్షసాధింపు, బీహార్ ఓటర్ల తొలగింపు కలిసి ప్రజాస్వామ్య మూల సూత్రాలను సవాలు చేస్తున్నాయి.చరిత్ర చెబుతున్నది ఏంటంటేపదకొండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పాలన కొనసాగించిన నేతలు చివరికి తప్పిదాల కారణంగా అధికారాన్ని కోల్పోయారు. మోదీ ఆ చరిత్రను మార్చగలడా? లేక అదే చరిత్రలో మరో ఉదాహరణగా మిగిలిపోతాడా? అన్నది రాబోయే సంవత్సరాల రాజకీయ పరిణామాలపై ఆధారపడి ఉంది.

# ఆదర్శ కమ్యూనిస్టు సురవరం



**అసాధారణ మేధస్సు, నిరంతర అధ్యయనం, విస్తృత విషయ పరిజ్ఞానం, వాగ్ధాటి, రచనా కౌశలం, ఆత్మీయత, ఆచరణశీలత, నిబద్ధత, నిమగ్నత, కార్యదీక్ష, అంకితభావం మరియు మానవీయతా సుగుణం మొదలైన లక్షణాలన్నింటిని తనలో మూర్తీభవింపజేసుకున్న అపురూప మార్క్సిస్ట్ మేధావి, ఆదర్శ కమ్యూనిస్ట్ కామ్రేడ్**

సురవరం సుధాకర్‌రెడ్డి. సాధారణ కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదిగి భారత కమ్యూనిస్ట్‌ఉద్యమంలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై నవచరిత్రని సృష్టించి మేరు శిఖరంగా ఎదిగారు.మార్క్సిజం వెలుగులో ఎర్రజెండా నీడలో అంతిమ శ్వాస వరకు ఎత్తిన జెండా దించకుండాపార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఒకే పార్టీలో కొనసాగి ఎందరికో ఆదర్శప్రాయుడుగా నిలిచారు. భారత కమ్యూనిస్ట్ ఉద్యమంలోనే కాకుండా అంతర్జాతీయం గాను కూడా ఆయనఅనేక ప్రజా పోరాటాలలో గొంతులేనివారి గొంతుకగా ఉద్యమించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కోడేరు మండలంలో గల కొండ్రావుపల్లి గ్రామంలోసురవరం వెంకట్రామిరెడ్డి, ఈశ్వరమ్మ దంపతులకు 1942 మార్చి 25 నాడు ప్రథమసంతానంగా జన్మించిన సురవరం సుధాకర్‌రెడ్డి తండ్రి నుండి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తినిపుణికిపుచ్చుకున్నారు. గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు, పెదనాన్న అయిన సురవరం ప్రతాపరెడ్డి కొనసాగించిన సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను ఆయన అనుసరించారు.స్వగ్రామమైన జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉండవల్లి మండలం కంచుపాడుపై ఉన్నమమకారంతో ఆయన తన తండ్రి వెంకట్రామిరెడ్డి పేరు మీద విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసిఎందరినో విజ్ఞానవంతులుగాను మరియు ఆదర్శవంతులుగాను తీర్చిదిద్దారు.సురవరం సుధాకర్‌రెడ్డి చిన్ననాటి నుండి ఆదర్శ భావాలతో నడుచుకునేవారు. విద్యార్థి -యువజన నాయకుడిగా ఆయన అనేక సమస్యల పరిష్కారాల కోసం ఉద్యమించి క్రమంగాభారత కమ్యునిస్టు పార్టీలో చేరి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు.



సురవరంసుధాకర్‌రెడ్డి రెండుసార్లు నల్గొండ నుండి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికై ప్రజా సమస్యలపరిష్కారాల కోసం ప్రజాగొంతుకగా నినదించారు.సురవరం సుధాకర్‌రెడ్డి సాధారణ కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ సి.పి.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వరుసగా మూడుసార్లు ఎన్నికై సరికొత్త చరిత్రను సృష్టించారు.చంద్రరాజేశ్వర రావు తరువాత సి.పి.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగువ్యక్తిగా సురవరం సుధాకర్‌రెడ్డి చరిత్ర సృష్టించారు. ఆయన పార్లమెంట్ సభ్యులుగా కొనసాగిననూ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిననూ కూడా తనను అతిసామాన్యమైన వ్యక్తిగానే భావించుకున్నారు.భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సురవరం సుధాకర్‌రెడ్డి తొలిసారిగా కర్నూలు జిల్లామొలగవల్లి గ్రామంలో మిగులు భూములపై భూపోరాటంలో పాల్గొన్నారు. క్రమంగా ఆయనఅనేక జిల్లాలో అనేక భూపోరాటాలలో పాల్గొని పేదలకు అండగా నిలిచారు. విద్యుత్ బిల్లులపెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు.పెట్టుబడిదారీ - సామ్రాజ్యవాద విధానాలను సురవరం సుధాకర్‌రెడ్డి తీవ్రంగా ప్రతిఘటించారు.అలాగే మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ఆయన లౌకిక ప్రజాతంత్ర ఉద్యమాల ద్వారాతీవ్రంగా నిరసించారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ అనారోగ్యంతో ఉన్నా కూడాఅంతిమ శ్వాస దాకా పార్టీ ఆశయాల కోసం ఆయన పరితపించారు.ఆదర్శాలు చెప్పడం వేరు. ఆ ఆదర్శాలను కడదాకా ఆచరించి ఆదర్శంగా నిలవడం వేరు.ముఖ్యంగా తాము ఆదర్శ కమ్యూనిస్టులం అని గొప్పలు చెప్పుకుంటూనే పెట్టుబడిదారీలక్షణాలను ప్రదర్శిస్తూ ప్రజలను మభ్యపెడుతున్న వారెందరో ఉన్నారు. కాని వారిలో ఆదర్శకమ్యూనిస్ట్ లక్షణాలు ఏ ఒక్కటి కూడా లేకపోవడం చాలా స్పష్టంగా తేటతెల్లం అవుతూనేఉంటుంది. కాని కొందరు కమ్యూనిస్టులు మాత్రమే ఆ ఆదర్శాలను కడదాకా ఆచరించి భావి సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలుస్తారు. ఆ కోవలోనే సురవరం సుధాకర్‌రెడ్డి ఆదర్శకమ్యూనిస్ట్ గాను నిలిచారు అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

సురవరం సుధాకర్‌రెడ్డి జీవితంలో ఏ ఒక్క ఫిర్యాదు గాను, ఏ ఒక్క ఆరోపణ గాని వెలుగుచూడలేదు. ఆయన ఏ విధమైన ఒత్తిడులకు లోను కాలేదు. ఆయనలో గర్వం ఏ కోశానాలేదు. ఆయన ఏ వయసు వారితోనైననూ సమప్రాధాన్యంతో వ్యవహరించేవారు. నటనలు,బోడు మాటలకు ఆయన జీవితంలో ఏమాత్రం స్థానం లేదు. సురవరం సుధాకర్‌రెడ్డిరాగద్వేషాలకు అతీతంగా జీవించారు. ఆయన ప్రామాణిక జీవనాన్ని ఎంచుకొని జీవించినపరిపూర్ణ మానవుడు. మంచి సుగుణాలున్న మంచి మనిషి. శ్రమశక్తిపై అపార నమ్మకాన్నికలిగి ఉండి ఇతరులకు ఏమాత్రం భారం పడకుండా వ్యవహరించేవారు. నిరాడంబరంగాఉండడాన్ని ఆయన ఒక పద్ధతిగా పెట్టుకొని జీవించారు. ఆడంబరత్వాన్ని, విలాసవంతజీవితాన్ని ఆయన చైతన్యపూర్వకంగా తృణీకరించారు. సౌమ్యత, మృదుస్వభావం, శాంతి - సామరస్యం, గౌరవం మొదలైన వాటన్నింటిని ఆయన తనలో మూర్తీభవించుకునిఅజాతశత్రువుగా వెలుగొందారు.సురవరం సుధాకర్‌రెడ్డి తన జీవితాన్ని మొత్తం కష్టజీవులకు అంకితం చేసి వారి కష్టాలతో సహవాసం చేశారు. అసమానతలు లేని సమాజం ఆవిష్కరింపబడాలిఅని ఆయన బలంగా ఆకాంక్షించారు. ఆ ఆశయ సాధన కోసమే ఆయన అనుక్షణం ఆరాటపడేవారు. ఆయనఅనేక సవాళ్లను అధిగమించి సాధారణ స్థాయి నుండి ఉన్నత స్థానానికి ఎదిగిననూ కూడాఅతి సాధారణ జీవితాన్ని గడిపి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారు.పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయమైన ముద్రవేసిన భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ)మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి ఈ నెల 22 నాడు మరణించడం కడు విషాదకరం. ఆయన మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది. నేనుసురవరం సుధాకర్‌రెడ్డి గారిని నా చిన్ననాటి నుండి అనేక సార్లు ప్రత్యక్షంగా చూసికమ్యూనిజం పట్ల ఆసక్తి పెంచుకున్నాను. నాకు ఆయన అంటే ప్రత్యేక అభిమానం ఉండేది.నేను ఆయనతో ఆయా రాజకీయ అంశాలపై అనేక సంభాషణలు చేశాను. ఆయనను ఆదర్శకమ్యూనిస్ట్ గాను భావించి కమ్యూనిస్ట్ గాను తీర్చిదిద్దబడ్డాను అని నేను సగర్వంగాచెప్పగలను. నేడు ఆయన మరణించిననూ నిప్పురవ్వలై ఎగిసే ప్రతి ప్రజా పోరాటంలోనూఆయన ఉదయించే సూర్యుడులా వెలుగుచూస్తూనే ఉంటారు.సురవరం సుధాకర్‌రెడ్డి మరణం కష్టజీవులకు మరియు భారత కమ్యూనిస్టు ఉద్యమానికితీరనిలోటు. ఆయన కోరిక మేరకు పరిశోధనల నిమిత్తం పార్థివ దేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి దానం చేయడం తద్వారా ఆయన చావు అనంతరం కూడా ప్రజాసేవకు అంకితంచేయడాన్ని సమున్నతంగా ఎత్తిపడుతుంది. ఇటీవలి కాలంలో కమ్యూనిస్టులు తమమరణానంతరం పార్థివ దేహాలను వైద్య పరిశోధనల నిమిత్తం దానం చేస్తూ వైద్యరంగఆవిష్కరణలకు దోహదపడుతుండడం శుభపరిణామం.చివరి క్షణం వరకు తాను నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగినసురవరం సుధాకర్‌రెడ్డి ఎందరికో ఆదర్శప్రాయుడుగా నిలిచి భారత కమ్యూనిస్ట్ ఉద్యమచరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించుకున్నారు. చంద్ర రాజేశ్వరరావుఅడుగుజాడలలో పురోగమించిన సురవరం సుధాకర్‌రెడ్డి భావితరాలకు ఆదర్శ కమ్యూనిస్ట్‌గాను వెలుగొందుతూనే ఉంటారు. అంతిమంగా సురవరం సుధాకర్‌రెడ్డి రాజకీయ వారసత్వాన్ని సమున్నతంగా ఎత్తిపడుతూ అదే పోరాట స్ఫూర్తితో ఆయన ఆశయాలనుసాధించే దిశగా వర్గ దోపిడీలేని సమసమాజ స్థాపనకోసం నిరంతర పోరాటాలుకొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి కాగలదు.

- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

# నేరచరితుల ఆటకట్టు సాధ్యమేనా?



**భా**రత రాజకీయాల చరిత్రలో ఎన్నో సార్లు "నేరచరితుల ఆటకట్టు సాధ్యమేనా?" అన్న ప్రశ్న ఉత్కంఠభరితంగా ప్రజల్లో చర్చకు దారి తీసింది. స్వాతంత్ర్యానంతర కాలం నుంచి ఇప్పటి వరకు ఎన్నో సార్లు నేరపూర్వక ఆరోపణలు ఎదుర్కొన్న నాయకులు ఎన్నికల్లో గెలిచి అధికారంలో కొనసాగిన ఉదాహరణలు ఉన్నాయి. రాజ్యాంగం, చట్టాలు, న్యాయవ్యవస్థ, ఎలక్షన్ కమిషన్, రాజకీయ నైతికత కలిసి ఒక సమగ్ర వ్యవస్థగా పనిచేయాల్సి ఉన్నా, ఆచరణలో మాత్రం అనేక లోపాలు బయటపడ్డాయి. నేరచరితులపై చర్యలు తీసుకోవడం అనే విషయాన్ని పాలకులు తరచూ రాజకీయ ప్రయోజనాల కోణంలోనే వినియోగించారు.ఇటీవల మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు చుట్టూ దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ సాగింది. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు అయిదేళ్ల జైలు శిక్ష పడదగిన నేరంలో అరెస్టై నెలరోజులపాటు జైలులో ఉంటే పదవి కోల్పోవాలని ఈ బిల్లు ప్రతిపాదించింది. పైకి చూస్తే ఇది అవినీతి, నేరచరితులపై చర్య తీసుకోవడానికి కీలకమైన అడుగు అన్నట్లే కనిపిస్తోంది. కాని లోతుగా వెళితే దీని వెనుక మరిన్ని రాజకీయ సమీకరణాలు దాగి ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. బిహార్ ఎన్నికల కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుండగా ప్రతిపక్షాలు ఎస్ఐఆర్, యుద్ధ విరమణ, ఓటు అక్రమాల వంటి అంశాలను మోదీ సర్కార్‌ను కోణంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తుండగా, ఈ బిల్లును ముందుకు తేవడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించడం గమ్యమా అన్న అనుమానం కలుగుతోంది.

**చరిత్రలో ఉదాహరణలు**

భారత రాజకీయ చరిత్రలో నేర ఆరోపణల పాలైన నేతలు అధికారంలో కొనసాగిన అనేక సందర్భాలు ఉన్నాయి. 2013లో లిల్లీ థామస్ కేసులో సుప్రీంకోర్టు తీర్పుతో రెండేళ్లకు మించి శిక్షపడిన ఎమ్మెల్యేలు, ఎంపీలు సభ్యత్వం కోల్పోయే పరిస్థితి తలెత్తింది. ఆ తీర్పు ఆధారంగానే రాహుల్‌గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్ల శిక్ష విధించడంతో ఆయన సభ్యత్వం తాత్కాలికంగా రద్దయింది. అయితే తర్వాత మళ్లీ ఆయనకు ఉపశమనం లభించింది.అరవింద్ కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో అరెస్టయినా, అయిదు నెలలకుపైగా జైలులో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగారు. సత్యేంద్ర జైన్, సెంథిల్ బాలాజీ వంటి మంత్రులు జైలులో ఉన్నా వారి ప్రభుత్వాలు కూలిపోలేదు. తమిళనాడులో జయలలిత, కర్ణాటకలో యడ్యూరప్ప, బిహార్‌లో లాలూ ప్రసాద్, జార?ండ్‌లో హేమంత్ సోరెన్%ఖ్రీశ్రీ% అరెస్టయిన సందర్భాల్లో అధికారంలో మార్పులు జరిగి మళ్లీ తిరిగి రావడం గమనార్హం. ఈ ఉదాహరణలన్నీ ఒకే విషయాన్ని సూచిస్తున్నాయి: నేరచరితులను పదవి నుంచి తొలగించడం రాజకీయ నిబద్ధత లేకుండా కేవలం చట్టపరమైన వ్యవస్థలతో సాధ్యం కాదు.

**నేరచరితుల ప్రక్షాళన**

రాజకీయాలలో ఒక పెద్ద విమర్శ ఏమిటంటేఒక నేత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అతనిపై ఉన్న కేసులు తీవ్రంగా చూపబడతాయి. కానీ అదే నేత అధికారపార్టీలో చేరిన వెంటనే అతని "నేరచరిత్ర" ప్రక్షాళనకు లోనవుతుంది. ఈ ద్వంద్వ వైఖరి ప్రజల్లో విసుగుని కలిగిస్తోంది. ఉదాహరణకు, గత లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులలో 16 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్న గణాంకం పరిస్థితి ఎంత ఆందోళనకరమో తెలియజేస్తుంది.లాకమిషన్ సూచించినట్లుగా చార్జ్‌షీట్ దాఖలైనప్పుడే అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించాల్సి ఉన్నా ఆ మార్పులు అమలు కాలేదు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్లో సరైన సంఖ్యలో న్యాయమూర్తులు లేకపోవడం వల్ల కేసులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. దాంతో నేరపూర్వక ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు ఎన్నికల్లో నిలబడి గెలిచి అధికారంలో కొనసాగుతున్నారు.నేరచరితులపై కేంద్ర ఏజెన్సీల వినియోగం కూడా పెద్ద చర్చనీయాంశం. ప్రతిపక్ష పార్టీలు, ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీపై తరచూ ఆరోపణలు చేస్తూ వచ్చాయి: సీబీఐ, ఈడీ వంటి ఏజెన్సీలను ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపుగా వాడుతున్నారని. నిజానికి ఒక ముఖ్యమంత్రి లేదా మంత్రి అరెస్టు అయ్యేంత మాత్రాన ప్రభుత్వం పడిపోతుందని చెప్పలేం. న్యాయవ్యవస్థ కూడా అనవసరంగా కుట్రపూర్వకంగా అరెస్టులు జరిగితే అంగీకరించదు. కానీ ఆ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక ఉదాహరణల్లో మాదిరిగా వేరే మార్గాలు అనుసరించి కూడా ప్రభుత్వాలను కూలగొట్టిన దాఖలాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో కొత్త రాజ్యాంగ సవరణ నిజంగా నేరచరితుల ఆటకట్టుకు దోహదపడుతుందా? లేక ప్రతిపక్షాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఉపయోగపడుతుందా అన్న ప్రశ్నే ముఖ్యం.

1. చట్టసంస్కరణలులిలి చార్జ్‌షీట్ దాఖలైనప్పుడే అభ్యర్థి అనర్హుడిగా నిలవాలి. కేసులు త్వరగా తీర్మానించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలి.

లోక్‌పాల్ బలోపేతంలిలి ఒకప్పుడు బీజేపీ పోరాడిన లోక్‌పాల్ వ్యవస్థను నిజంగా బలవంతం చేస్తే నేరచరితులపై పర్యవేక్షణ ఉండగలదు.

3. రాజకీయ సంకల్పంలిలి ప్రతి పార్టీ నేరపూర్వక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి టిక్కెట్లు ఇవ్వకూడదని నిర్ణయం తీసుకోవాలి. ఇది అన్ని పార్టీలకూ వర్తిస్తేనే ఫలితం ఉంటుంది.

4. ప్రజా ఒత్తిడిలిలి ఓటర్లు నేరచరితులను తిరస్కరిస్తే మాత్రమే పరిస్థితి మారుతుంది. ప్రజల ఓటు శక్తి నిజమైన శిక్ష విధించగలదు.

మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు తాత్కాలిక రాజకీయ లాభానికో, ప్రతిపక్షాలను ఇబ్బందుల్లో పెట్టేందుకో ఉపయోగపడవచ్చు. కానీ దీని ద్వారా నేరచరితుల రాజకీయ ప్రవేశం ఆగిపోతుందని అనుకోవడం పొరపాటు. చట్టపరమైన మార్పులు, న్యాయవ్యవస్థ సమర్థత, రాజకీయ సంకల్పం, ప్రజల జాగ్రత్త ఇవన్నీ కలిసివస్తేనే నిజమైన మార్పు సాధ్యం.భారతదేశ రాజకీయాల్లో నేరచరితుల సమస్య అనేది ఒకే బిల్లుతో పరిష్కారమయ్యే అంశం కాదు. ఇది వ్యవస్థల పునర్నిర్మాణం, విలువల పునరుద్ధరణ, ప్రజల చైతన్యం కలిపిన పోరాటమే కావాలి. లేకపోతే కొత్త బిల్లులు వచ్చినా, కొత్త సవరణలు జరిగినా, పాత సమస్యలే పునరావృతం అవుతాయి.

## ఎలుక ఒక్కటే కాదు.. ఇవి కూడా వినాయకుడి వాహనాలే!

భక్తి




**భా**రతీయ ధార్మిక చింతనలో దేవతలకు వాహనాలు ఉండటం ప్రధానమైన అంశం. శివుడికి నంది, విష్ణువుకు గరుత్మంతుడు, దుర్గాదేవికి సింహం లేదా పులి%ఀ% ఇలా ఆయా దేవతలకు వారికే ప్రత్యేకమైన వాహనాలు అనుబంధంగా ఉంటాయి. ఆలయాల్లో కూడా దేవతలకు ఎదురుగా వారివారి వాహనాలను కొలువుదీరుస్తారు. ఈ క్రమంలో వినాయకుడి వాహనంగా ఎలుక ప్రధానంగా కనిపిస్తుంది. ఇది కాకుండా ఇతర వాహనాలు కూడా ఆయనకు అనుసంధానమై ఉన్నాయి.వినాయకుడి జననం తర్వాత దేవతలు ఆయనకు కమండలం, రత్నఖచిత సింహాసనం, ముత్యాల హారం, ఛత్రం, వజ్రపుటుంగరం లాంటి ఎన్నో విలువైన బహుమతులను ఇచ్చారట. అప్పుడు భూమాత తనవంతుగా ఎలుకను గణపయ్యకు కానుకగా ఇచ్చిందని బ్రహ్మవైవర్త పురాణం నుంచి తెలుస్తున్నది. అలా గణపతి మూషిక వాహనుడు అయ్యాడు. కొన్ని ఆధారాల ప్రకారం వినాయకుడు వ్యవసాయానికి సంబంధించిన దేవుడు. ఇక ఎలుకనేమో రైతు పండించిన, ఇంటికి చేర్చిన ధాన్యాన్ని తస్కరించేది. సంస్కృతంలో మూషిక అనే పదానికి దొంగ అనే అర్థం కూడా ఉంది. గణపతికి వాహనంగా ఎలుక ఉండటం వెనుక ఆయన పంటలను సంరక్షిస్తాడనే ఉద్దేశం ఇమిడి ఉంది.నిజానికి ఏనుగు కూడా పంటలకు శత్రువే. కానీ, ఏనుగు రూపంలో ఉండే వినాయకుడిని మాత్రం అలా భావించకూడదు. ఆయన రూపంలో పెద్దపొట్ట ధాన్యం గాదెకు, తొండం వరి, గోధుమ, మక్కజొన్న మొదలైన పంటల వెన్నుకు, ఏకదంతం నాగటిక్రరుకు, చెవులు తూర్పారబట్టే చేటలకు సంకేతాలుగా భావిస్తారు. మనది వ్యవసాయ సమాజం కాబట్టి వినాయకుడిని పంటల దేవుడిగానే పరిగణించాలి. ఇంకా విశాలమైన అర్థంలో తీసుకుంటే%ఀ% ఎలుక మన నిత్యజీవితంలో ఎదురయ్యే ఆటంకాలకు సంకేతం. మూషిక వాహనుడిగా వినాయకుడు మన సమస్యలను పరిష్కరిస్తాడని దీని అంతరార్థం. కాగా, ఎలుక తన సంతతిని వేగంగా వృద్ధి చెందిస్తుంది. అంతేకాకుండా సంతాన సంకేతాలైన గరిక, సర్పం కూడా గణనాయకుడికి అనుసంధానమై ఉంటాయి. వీటినుంచి గణపతిని సంతాన ప్రదాతగా కూడా కొలుస్తారని అనుకోవచ్చు.

గజముఖాసురుడి కథ

దక్షిణ భారతదేశంలో మరో కథ ప్రచారంలో ఉంది. పూర్వం గజముఖాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడట. దేవతలు, మనుషుల చేతి... అతనికి వరం ఉండేది. అతణ్ని ఎదిరించడం గజముఖుడైన గణపతికి మాత్రమే సాధ్యం. ఇద్దరి మధ్య జరిగిన పోరులో గజముఖాసురుడు గజాననుడికుడి దంతాన్ని విరిచేశాడట. దాంతో ఉగ్రుడైన వినాయకుడు గజముఖాసురుడి చేతిలోంచి తన దంతాన్ని తీసుకుని అతని మీదికి విసిరాడట. దాన్నుంచి తప్పించుకునేందుకు గజముఖాసురుడు ఎలుకగా మారాడట. అతణ్ని వినాయకుడు లోబరుచుకుని, తన వాహనంగా చేసుకున్నాడట. ఇంకో కథ ప్రకారం ద్వాపర యుగంలో క్రౌంచుడనే గంధర్వుడే శాపవశాత్తూ ఎలుకగా మారి గణపయ్య వాహనంగా అవతరించాడని అంటారు.ఇక గణపతికి సంబంధించిన ప్రాచీన శిల్పాలు క్రీస్తు శకం 5వ శతాబ్దికి చెందినవి కనిపిస్తున్నాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 | హైదరాబాద్ | సోమవారం | 01 । సెప్టెంబర్ ।



## కేంద్ర హెూంమంత్రిపై కామెంట్స్.. టీఎంసీ ఎంపీ మహువాపై కేసు కేంద్ర



**: కేంద్ర న్యూఢిల్లీ-నవభూమి:**హెూంమంత్రి అమిత్ షా పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా పై కేసు నమోదు చేశారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను నిరోధించడంలో విఫలమయ్యారంటూ అమిత్‌షాపై మహువా మొయిత్రా ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యల నేపథ్యంలో మహువాపై కేసు నమోదైంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు రాయ్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎంపీ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, రాజ్యాంగ విరుద్ధమని ఫిర్యాదుదారు పేర్కొన్నాడు. 1971 సమయంలో రాయ్‌పూర్‌లోని మానా క్యాంప్ ప్రాంతంలో అనేక మంది బంగ్లాదేశీ శరణార్థులు స్థిరపడ్డారని, మహువా వ్యాఖ్యలు వారిలో భయాందోళనలు రేకెత్తించాయని తెలిపాడు. అంతకుముందు పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్ కొత్వాలీ పోలీస్ స్టేషన్‌లోనూ ఆమెపై ఫిర్యాదు దాఖలైంది. కాగా బంగ్లాదేశ్ నుంచి చొరబాట్ల విషయంలో మహువా మొయిత్రా ఇటీవల కేంద్రంపై విరుచుకుపడ్డారు. సరిహద్దు భద్రత విషయంలో కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పుకొంటోందని విమర్శించారు. బీజేపీ నేతలు పదేపదే చొరబాటుదార్ల గురించి మాట్లాడుతున్నారని, దేశ సరిహద్దులను పరిరక్షించే బాధ్యతను ఐదు భద్రతాదళాలు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు.

## ఇనుపరాడ్డుతో తల్లి తల పగులగొట్టి చంపిన కొడుకు.. కారణం ఏందంటే..!



**చెన్నై- నవభూమి:** తల్లి తలపై కొడుకు ఇనుపరాడ్డుతో కొట్టి దారుణంగా చంపేశాడు. తమిళనాడు రాష్ట్రం నెల్లై జిల్లాలోని నాంగునేరి మూలైకరైపట్టి పట్టణ సమీపంలో ఎడుప్పల్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తల్లి వివాహేతర సంబంధం పెట్టుకుందని ఆగ్రహించి కుమారుడు ఆమెను కొట్టిచంపాడు. ఎడుప్పల్ గ్రామానికి చెందిన పూల్పాండి, రెజీనా (43) ఇద్దరూ భార్యాభర్తలు. వారికి కొంబయ్య (22), వినోద్ (13) అనే ఇద్దరు కుమారులున్నారు. వారిలో కొంబయ్య కూలీ పనిచేస్తున్నాడు. వినోద్ ఆ ప్రాంతంలోని ఒక పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. రెండేళ్ల క్రితం రెజీనా భర్త పూల్పాండి మృతిచెందాడు. అప్పటి నుంచి రెజీనా తన కుమారులతో కలిసి నివసిస్తోంది. ఈ క్రమంలో కొన్ని రోజులుగా రెజీనాకు, ఆమె కుమారుడు కొంబయ్యకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆ ప్రాంతంలో జరిగిన ఆలయ ఉత్సవాన్ని చూసి అర్ధరాత్రి ఇంటికి వచ్చిన కొంబయ్య తన తల్లితో గొడవపడ్డాడు. ఇనుపరాడ్‌తో రెజీనా తలపై కొట్టి హతమార్చి పారిపోయాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న మూలైకరైపట్టి పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసుల విచారణలో రెజీనా అదే ప్రాంతానికి చెందిన యువకుడితో వివాహేతర బంధం పెట్టుకున్నట్లు వెల్లడైంది. పోలీసులు వెల్లడించిన ప్రకారం.. తల్లి వివాహేతర బంధం గురించి కొంబయ్యకు తెలియడంతో ఆమెను మందలించాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఆలయ ఉత్సవం చూసి కొంబయ్య అర్ధరాత్రి ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో తల్లి రెజీనా, ఓ యువకుడు ఏకాంతంగా ఉండటం చూశాడు. కొంబయ్యను చూసిన ఆ యువకుడు పారిపోయాడు. కొంబయ్య తల్లితో గొడవ పడి హత్య చేశాడు. పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.

## సీఎం అభ్యర్థిని తానేనన్న తేజస్వియాదవ్.. మౌనంగా ఉన్న రాహుల్‌గాంధీ



**బీహార్- నవభూమి:** బీహార్‌లో ప్రతిపక్ష మహా ఘట్ బంధన్ తరఫున ముఖ్య మంత్రి అభ్యరిని తానేనని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ప్రకటించుకున్నారు. ఆరా జిల్లాలో ఓట్ అధికార్ యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ , సమాజ్ వాది పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్‌సమక్షంలో తేజస్వి ఈ ప్రకటన చేశారు. అయితే రాహుల్‌గాంధీ మాత్రం తేజస్వి ప్రకటనపై మౌనంగా ఉండిపోయారు. ఆరా ర్యాలీలో తేజస్వీ యాదవ్ ఇంకా మాట్లాడుతూ.. తాను ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలనే సీఎం నితీశ్ కుమార్ అమలు చేస్తున్నారని ఆరోపించారు. ముందు తాను వెళ్తుంటే ప్రభుత్వం వెనుక వస్తోందని అన్నారు. మీకు కాపీ కొట్టే సీఎం కావాలా..? ఒరిజినల్ సీఎం కావాలా..? అని సమావేశానికి వచ్చిన ప్రజలను ప్రశ్నించారు. మహాఘట్‌బంధన్ తరఫున సీఎం అభ్యర్థిని తానేనని తేజస్వి ప్రకటించారు. రాహుల్‌గాంధీ మాత్రం మౌనంగా ఉండిపోయారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినప్పటికీ బీహార్‌లో ఆర్జేడీ పెద్దన్న అని వ్యాఖ్యానించారు. అంటే రాష్ట్రంలో కాంగ్రెస్ కంటే ఆర్జేడీదే పైచేయి అన్న అర్థంలో తేజస్వి మాట్లాడారు.

## ఉపేంద్ర సినిమా రిపీట్.. బయటపడ్డ నిత్య పెళ్లి కొడుకు బాగోతాలు..



**బెంగళూరు - నవభూమి:** :కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర నటించిన 'బుద్ధిమంతుడు' సినిమాలో హీరో పెళ్లి పేరుతో అమ్మాయిలను మోసం చేస్తూ ఉంటాడు. దాదాపు నలుగురు అమ్మాయిల్ని మోసం చేస్తాడు. కొంచెం అటు, ఇటుగా ఇలాంటి స్టోరీనే కన్నడనాట చోటుచేసుకుంది. ఓ నిత్య పెళ్లి కొడుకు యువతుల్ని పెళ్లి చేసుకుని మోసం చేస్తున్నాడు. పెళ్లైన తర్వాత డబ్బు, నగలతో ఉడాయిస్తున్నాడు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. రెండు, మూడు సార్లు జైలుకు వెళ్లి వచ్చినా అతడిలో మార్పు రాలేదు. మళ్లీ అదే దారిలో నడుస్తున్నాడు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..బెంగళూరు, పట్టెగారపల్లికి చెందిన మిథున్ కుమార్ అమ్మానాన్న లేని అమ్మాయిల్ని మోసం చేయడమే పనిగా పెట్టుకున్నాడు. ఆరేళ్ల క్రితం అతడికి ఓ అమ్మాయితో పరిచయం అయింది. ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఇద్దరూ నాలుగు నెలల పాటు ఎంతో అన్యోన్యంగా ఉన్నారు. సడెన్‌గా ఓ రోజు ఆమె డబ్బులు, నగలతో మిథున్ పారిపోయాడు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. అతడిపై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మిథున్‌ను అరెస్ట్ చేశారు. కొన్ని నెలలు జైల్లో ఉండి బయటకు వచ్చాడు. జైల్లో ఉన్నా అతడిలో మార్పు రాలేదు. రెండో బాధితురాలికి పెళ్లి పేరుతో దగ్గరయ్యాడు. ఆమెను కూడా ఇలాగే మోసం చేశాడు. మూడో బాధితురాలు అతడిపై రేప్ కేసు పెట్టింది. 6 నెలలు జైల్లో ఉండి బయటకు వచ్చాడు. తర్వాత నాలుగో బాధితురాలి వెనకాల పడ్డాడు. ఆమెను నమ్మించి పెళ్లి చేసుకున్నాడు. ఆమె దగ్గరినుండి డబ్బు, నగలు దోచుకెళ్లిపోయాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు మిథున్‌ను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం అతడు జైల్లో చిప్ప కూడు తింటూ ఉన్నాడు.

## చెన్నైలో పెరుగుతున్న జ్వరాల వ్యాప్తి

**చెన్నై- నవభూమి:** చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, తిరువళ్లూర్‌జిల్లాల్లో కొద్దిరోజులుగా జ్వరాలు ప్రబలు తున్నాయి. జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లే వారు అధికమవుతున్నారు. రాజధాని నగరం చెన్నైలో మాత్రమే జ్వరంతో బాధపడుతూ సుమారు 1,000 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా తదితర జ్వరాల వ్యాప్తి అధికంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. నగరంలో కొద్దిరోజులుగా సాయంత్రం, రాత్రి వేళల్లో మోస్తరు వర్షం, పగటి వేళల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంటూ వాతావరణం తరచూ మారుతుండడంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు.

## గాల్లో ఎగురుతున్న ఫ్లైట్లో టాయిలెట్‌లో సమస్యలు.. సిబ్బంది తీరుకి ప్రయాణికులు అసహనం!




**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ మధ్యకాలంలో విమాన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. తరచూ విమానాల్లో పలు సమస్యలు తలెత్తుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈ ఏడాది అయితే అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఎంతమందిని బలి తీసుకుందో చెప్పనక్కర్లేదు. అయితే ఈ విమాన ప్రమాదం జరిగాక పలు విమానాలు స్టార్ట్ అయ్యే ముందు వాటి కండిషన్ ఎలా ఉంది అని ముందుగానే చూసుకుంటున్నారు. కానీ ఎన్నిసార్లు టెక్నికల్ సమస్యలు రాకుండా చూసుకున్నా కూడా ఏదో ఒక మూలన విమానాల్లో సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. అయితే తాజాగా ఒక వార్త మాత్రం చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విమాన ప్రయాణికులు టాయిలెట్ చేయడానికి కూడా వీల్లేకపోవడంతో చివరికి తాము తెచ్చుకున్న వాటర్ బాటిళ్లలోనే మూత్ర విసర్జన చేయాల్సి వచ్చింది. మరి ఈ ఘటన ఎక్కడ జరిగింది అనేది ఇప్పుడు చూద్దాం.. ట్రావెల్ ఇండస్ట్రీపై గట్టి ప్రభావం ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లడానికి.. తొందరగా గమ్యాన్ని చేరుకోవడానికి విమానాలను ఎంచుకుంటారు. అలా ఒక దేశం నుండి మరో దేశానికి గంటల్లో వెళు న్నారంటే అదంతా విమానాల వల్లే అని చెప్పుకోవచ్చు. కానీ అలాంటి విమానాలు ఎక్కాలంటేనే ప్రస్తుతం చాలా మంది భయపడిపోతున్నారు. ఎందుకంటే ఎప్పుడు విమానంలో ఏ సమస్య వస్తుందో తెలియడం లేదు. టెక్నికల్ సమస్యల వల్ల విమానాలు గాల్లోనే కుప్పకూలిపోతున్నాయి. దీనివల్ల ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయి కూడా. దాంతో విమాన ప్రయాణికులు గమ్యాన్ని చేరేవరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కూర్చుంటున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..విమానం గురువారం నాడు మధ్యాహ్న సమయంలో బాలిలోని డెన్ పసర్ విమానాశ్రయం నుండి బ్రిస్బేన్ కి బయలు దేరింది. అయితే ఈ విమానంలోని ప్రయాణికులు గమ్యాన్ని చేరుకునే వరకు 6 గంటల సమయం పడుతుంది. అయితే విమానం స్టార్ట్ అయ్యే ముందు అన్ని సరిగానే ఉన్నాయని చూసుకున్నారు. కానీ తర్వాత సడన్గా విమానంలో సమస్యలు తలెత్తాయి..అదేంటంటే విమానంలోని ఒక టాయిలెట్ సరిగ్గా లేదని.. అందులో కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయని తేలింది. దాంతో మూడు గంటల పాటు విమాన ప్రయాణికులు ఒకే టాయిలెట్ ని వినియోగించుకున్నారు. అయితే ఉన్న ఆ ఒక టాయిలెట్ లో కూడా సమస్యలు ఉన్నాయని తెలియడంతో చివరికి చేసేదేమీ లేక అందులో ఉన్న వృద్ధులు,పిల్లలు, మహిళలు ఎక్కువసేపు ఆపుకోలేక చివరికి తమ వాటర్ బాటిళ్లలో మూత్ర విసర్జన చేశారు.. ఇక ఓ వృద్ధురాలు అయితే మూడు గంటల పాటు టాయిలెట్ ఆపుకోలేక చివరికి సీట్ లోనే మూత్ర విసర్జన చేసిందట. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ ఇది తెలిసాక చాలామంది నెటిజన్లు విమాన సిబ్బందిపై మండి పడుతున్నారు. కొన్ని విషయాలు.. మాట్లాకపోతేనే బెటర్ పవన్ సర్! ముఖ్యంగా ఆ విమాన ప్రయాణికులు విమాన సిబ్బందిపై మండి పడుతూ కనీసం విమానం కండిషన్ ఎలా ఉందో చూసుకోకుండానే మమ్మల్ని ఇంత దూరం ఎలా తీసుకువచ్చారని మండిపడ్డారట. తమ విమానంలో తలెత్తిన సమస్య గురించి వర్జిన్ ఆస్ట్రేలియా స్పందిస్తూ.. విమానంలో తలెత్తిన సమస్యలకు, విమాన ప్రయాణికులను అసౌకర్యానికి గురిచేసినందుకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా కఠిన జాగ్రత్తలు తీసుకుంటాం. విమాన ప్రయాణికులకు ఫ్లైట్ క్రెడిట్ లు ఇస్తాము.. అంటూ చెప్పారు. అయితే ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన పై చాలా మంది జనాలు కూడా మండి పడుతున్నారు. ఆరు గంటలపాటు మనిషి టాయిలెట్ చేయకుండా ఎలా ఉంటారు. ఆ విమానంలో ఎంత మంది చిన్న పిల్లలు..వృద్ధులు.. ఆడవాళ్లు ఇబ్బందులు పడ్డారో.. ఊహించుకుంటేనే చాలా భయంకరంగా ఉంది అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## ఆ తీర్పుతో ఊహించని గుర్తింపు: జస్టిస్ విక్రమ్‌నాథ్



**:న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో జంతు హక్కులు, ప్రజా భద్రత అనే రెండు అంశాలను ఒకేసారి వెలుగులోకి తెచ్చిన కేసు "వీధి కుక్కల సమస్య." ఈ కేసు తీర్పుతో దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని సుప్రీంకోర్టు సీనియర్ జడ్జి జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టంగా పేర్కొన్నారు. ఇటీవల కేరళలో జరిగిన నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిన్న చిన్న కేసులు కూడా సమాజంలో పెద్ద ప్రభావం చూపగలవని తన అనుభవం ద్వారా తెలిసిందని అన్నారు. ధర్మాసనం తీర్పుపై విమర్శలు ప్రారంభంలో సుప్రీం కోర్టు మరో ధర్మాసనం "ఎన్సీఆర్ పరిధిలోని అన్ని వీధి కుక్కలను ఎనిమిది వారాల్లో షెల్టర్లకు తరలించాలి" అని ఆదేశించగా, దానిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. జంతు ప్రేమికులు మాత్రమే కాకుండా, న్యాయవేత్తలు, సామాజిక కార్యకర్తలు కూడా దీనికి వ్యతిరేకంగా స్వరం ఎత్తారు. మానవుల భద్రతతో పాటు జంతువుల ప్రాణ రక్షణ కూడా సమానంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్న వాదన బలంగా వినిపించింది. మానవ భద్రత.. జంతు సంక్షేమం ఈ వివాదాస్పద ఆదేశంపై పునర్విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. రేబిస్ లక్షణాలు గల కుక్కలు లేదా ప్రమాదకర ప్రవర్తన చూపిస్తున్న జంతువులను మాత్రమే నిర్బంధించాలని, మిగతావి వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ తర్వాత తిరిగి వాటి పరిసరాల్లోనే వదిలిపెట్టాలని స్పష్టంచేసింది. ఈ తీర్పుతో మానవ భద్రతా కోణం, జంతు సంక్షేమ దృక్కోణం రెండింటికీ సమతౌల్యం కలిగింది. జస్టిస్ విక్రమ్‌నాథ్ తన అనుభవాన్ని పంచుకుంటూ, ఈ తీర్పు వల్ల సాధారణ పౌరులతో పాటు జంతు ప్రేమికుల నుండి కూడా శుభాకాంక్షలు అందుతున్నాయని తెలిపారు. "ఇంత సింపుల్‌గా కనిపించిన కేసు, నాకు అంతటి పేరును తెస్తుందని ఊహించలేదు" అని ఆయన వ్యాఖ్యానించడం, న్యాయవ్యవస్థలోని ప్రతి నిర్ణయం ఎంత ప్రభావవంతమో ప్రతిబింబిస్తోంది. సమాజ సమతౌల్యం.. చట్టపరిరక్షణ ఈ కేసు ద్వారా ఒక ముఖ్యమైన సందేశం వెలువడింది %-% న్యాయ నిర్ణయం కేవలం చట్టపరమైన విషయమే కాదు, సమాజంలో సమతౌల్యం తీసుకురావడంలో కీలక సాధనం. వీధి కుక్కల సమస్య వంటి చిన్నదిగా కనిపించే అంశం కూడా మానవ హక్కులు, జంతు హక్కులు, ప్రజా ఆరోగ్యం వంటి విస్తృత చర్చలకు దారి తీస్తుంది. జస్టిస్ విక్రమ్‌నాథ్ తీర్పు న్యాయపరమైన దిశలో మాత్రమే కాకుండా, నైతిక విలువల పరంగా కూడా ఒక కొత్త దృక్కోణాన్ని సమాజానికి అందించింది.

## ఎస్ఐఆర్ పూర్తికాగానే అందరికీ కొత్త ఓటరు కార్డులు.. ఈసీ ప్లాన్





**న్యూఢిల్లీ-నవభూమి:** ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లు ఇచ్చేటప్పుడే దరఖాస్తు ఫారంపై కొత్తగా తీయించుకున్న ఫోటోను జత చేయాలని అధికారులు కోరారు. రికార్డులు అప్‌డేట్ చేసేటప్పుడు కొత్త ఫోటోలను జత చేసి కొత్త ఓటరు కార్డులు జారీ చేస్తారని ఈసీ వర్గాల పేర్కొన్నాయి. పాట్నా: బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పూర్తి కాగానే రాష్ట్రంలోని ఓటర్లందరికీ కొత్త ఓటర్ గుర్తింపు కార్డులు ఇచ్చే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉందని అధికార వర్గాల సమాచారం. అయితే ఎప్పటి నుంచి కొత్త కార్డులు జారీ చేస్తారనే దానిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లు ఇచ్చేటప్పుడే దరఖాస్తు ఫారంపై కొత్తగా తీయించుకున్న ఫోటోను జత చేయాలని అధికారులు కోరారు. రికార్డులు అప్‌డేట్ చేసేటప్పుడు కొత్త ఫోటోలను జత చేసి కొత్త ఓటరు కార్డులు జారీ చేస్తారని ఈసీ వర్గాల పేర్కొన్నాయి. బిహార్ ముసాయిదా ఓటర్ల జాబితాను ఆగస్టు 1న ప్రచురించారు. ఆ ప్రకారం రాష్ట్రంలో 7.24 కోట్ల ఓటర్లు ఉన్నారు. తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 30న పబ్లిష్ చేస్తారు. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. ఆలోపు ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం కొలువుతీరాల్సి ఉంటుంది. ఈసీ వర్గాల కథనం ప్రకారం, ఇంతవరకూ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసిన 99 శాతం మంది తమ డాక్యుమెంట్లు సమర్పించారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు గల్లంతైనందున జాబితాలో తమ పేర్లు చేర్చాలంటూ 30,000 మంది నుంచి విజ్ఞాపనలు వచ్చాయి. కాగా, రేషనలైజేషన్ కారణంగా రాష్ట్రంలో పోలింగ్ స్టేషన్లు 77,000 నుంచి 90,000కు పెంచారు. రేషనలైజేషన్ ప్రక్రియను దేశవ్యాప్తంగా కూడా చేపట్టనున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 10.5 లక్షల పోలింగ్ స్టేషన్లను ఈసీ ఏర్పాటు చేసింది.

## అదే పనిగా పారాసిటమాల్ వాడుతున్నారా?




**న్యూఢిల్లీ-నవభూమి:** కాస్తంత జ్వరం వస్తే మరో ఆలోచన లేకుండా పారాసిటమాల్ మాత్రల్ని వాడుతుంటాం. అంతేనా..ఒళ్లు నొప్పులతో పాటు పలు ఆరోగ్య సమస్యలకు వాడే అతి ముఖ్యమైన మందుల్లో పారాసిటమాల్ మాత్ర పక్కగా ఉంటుంది. అయితే.. ఎక్కువగా పారాసిటమాల్ వాడితే కాలేయానికి నష్టం వాటిల్లుతుందని హెచ్చరిస్తున్నారు వైద్యులు. అంతేకాదు.. టీబీ మందులు వాడే వారు సైతం జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ఇటీవల కాలంలో లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు భారీగా జరుగుతున్నాయి. ప్రతి వందలో 30 మంది వరకు మద్యం తాగే వారు కావటం గమనార్హం. మిగిలిన 30 మంది ఫ్యాటీ లివర్ కారణంగా వస్తున్నారు. ఇంతకూ ఈ ఫ్యాటీ లిటర్ ఎందుకు? అంటే.. ఫాస్ట్ ఫుడ్.. అధిక నూనె.. వేపుళ్ల ఆహారంతో పాటు కదలకుండా ఒకే చోట కూర్చొని పని చేస్తుండటంతో లివర్ లో కొవ్వు చేరి.. అనారోగ్యానికి గురి చేస్తోంది. ! సరైన వ్యాయామం లేని కారణంగా కాలేయం దెబ్బ తింటోందని.. షుగర్.. అధిక బరువు కారణంగా కాలేయం దెబ్బ తింటోందని వైద్యులు చెబుతున్నారు. షుగర్.. అధిక బరువు సమస్యలు ఉన్న వారు ఏటా ఒకసారి లివర్ టెస్టు చేసుకోవటం తప్పనిసరి అని చెబుతున్నారు. కొవ్వు.. అతిగా వేయించిన ఆహారాలను చాలా తగ్గించాలని.. పండ్లు.. ఆకుకూరలు.. ప్రోటీన్ పదార్థాలు ఎక్కువగా తినాలని చెబుతున్నారు. వారానికి 151 నిమిషాలు వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు. లివర్ దెబ్బ తినటం వల్ల గుండె కండరాలు బలహీనపడతాయని వైద్యులు చెబుతున్నారు. గుండె సమస్య ఉంటే కాలేయంలో నీరు చేరి సిరోసిస్ కు దారి తీస్తుందని.. మధుమేహం.. అధిక కొవ్వు కంటే మెటబాలిక్ సిండ్రోడ్ కు దారితీసి లివర్.. గుండె రెండూ దెబ్బ తింటాయిని వైద్యులు చెబుతున్నారు.

## బర్త్‌డే గిఫ్ట్స్ విషయంలో గొడవ.. అత్తా, భార్యను చంపేసిన యోగేష్



**న్యూఢిల్లీ-నవభూమి:** బర్త్‌డే గిఫ్ట్స్ విషయంలో గొడవ రెండు ప్రాణాలను బలి తీసుకుంది. ఓ వ్యక్తి తన అత్తా, భార్యను దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటన ఢిల్లీలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రోహిణి ప్రాంతానికి చెందిన ప్రియ సెహగల్, యోగేష్ భార్యభర్తలు. ఆగస్టు 28వ తేదీ రాత్రి వీరి కొడుకు చిరాగ్ పుట్టినరోజు వేడుక జరిగింది. ఆ వేడుకలో ప్రియ తల్లి కుసుమ్‌తోపాటు మరికొంతమంది కూడా పాల్గొన్నారు. కానుకల విషయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆ గొడవ కొట్టుకునే వరకు వెళ్లింది. దీంతో ప్రియ తల్లి రాత్రికి అక్కడే ఉండిపోయింది. ఇద్దరికీ సర్దిచెప్పాలని అనుకుంది. అదే ఆమె పాలిట యమపాశంలా మారింది. రాత్రి భార్యాభర్తల మధ్య మళ్లీ గొడవ జరిగింది. తీవ్ర ఆగ్రహానికి గురైన యోగేష్ పదునైన ఆయుధంతో భార్య, అత్తపై దాడి చేశాడు. విచక్షణా రహితంగా వారిని పొడిచేశాడు. ఈ దాడిలో ఇద్దరూ చనిపోయారు. యోగేష్ తన ఇద్దరు పిల్లల్ని తీసుకుని అక్కడి నుంచి పారిపోయాడు. ఆగస్టు 30వ తేదీ ఉదయం ప్రియ సోదరుడు హిమాలయ తల్లి కుసుమ్ ఫోన్‌కు కాల్ చేశాడు. అటునుంచి స్పందన రాలేదు. ఎన్నిసార్లు చేసినా ఎవరూ లిఫ్ట్ చేయలేదు. దీంతో మధ్యాహ్నం ప్రియ ఇంటికి వెళ్లాడు. ఇంటికి తాళం వేసి ఉంది. ఆ తాళానికి రక్తపు మరకలు ఉన్నాయి. అతడికి అనుమానం వచ్చి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడి చేరుకుని తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. లోపల ప్రియ, కుసుమ్ రక్తపు మడుగులో చనిపోయి ఉన్నారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడు యోగేష్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ దారుణం జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ప్రియ, యోగేష్‌కు పెళ్లై 17 ఏళ్లు అవుతోంది. అయినా భార్యాభర్తల మధ్య సఖ్యత లేకుండా తరచుగా గొడవలు పడుతూ ఉండేవారని తేలింది.

## మెటా ఏఐ వివాదం: సాంకేతికత, నైతికత మధ్య సంఘర్షణ




**న్యూఢిల్లీ-నవభూమి:** మెటా సంస్థ రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌బాట్‌లు ప్రముఖుల ఫొటోలు, పేర్లను అనుమతి లేకుండా ఉపయోగించుకోవడం పెద్ద వివాదంగా మారింది. ఈ సంఘటన సాంకేతిక ప్రపంచంలో నైతిక ప్రమాణాలు, ప్రైవసీ హక్కుల గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. లి రాయిటర్స్ నివేదికలో వెలుగులోకి వచ్చిన అంశాలు రాయిటర్స్ పరిశోధన ప్రకారం, మెటా ఏఐలో టేలర్ స్విఫ్ట్, సెలీనా గోమెజ్ వంటి సెలబ్రిటీల పేర్లతో నకిలీ (పారడీ) చాట్‌బాట్‌లు సృష్టించబడ్డాయి. వీటిలో కొన్నింటిని మెటా ఉద్యోగులే రూపొందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ బాట్‌లు యూజర్లతో వ్యక్తిగతంగా సంభాషించడం, కొన్ని సందర్భాల్లో అభ్యంతరకరమైన ఫొటోలను సృష్టించడం వంటివి తీవ్ర ఆందోళనలకు కారణమయ్యాయి. ఈ చర్యలు ప్రముఖుల వ్యక్తిగత జీవితాలకు, వారి ఇమేజ్‌కు తీవ్ర నష్టం కలిగించేవిగా ని ఎ ్ ు ణ ు ల ు అభిప్రాయపడుతున్నారు. లి నైతిక, చట్టపరమైన సవాళ్లు ఈ వివాదం ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి సారించింది. సెలబ్రిటీల అనుమతి లేకుండా వారి పేర్లు, ఫొటోలు వాడటం వారి ప్రైవసీకి భంగం కలిగించడమే. ఇది వారిని అపార్థం చేసుకునేలా ప్రజలను ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా అభ్యంతరకరమైన ఫొటోలు సృష్టించడం తీవ్రమైన ప్రైవసీ ఉల్లంఘనగా మరింది. ప్రముఖుల ఫొటోలు సాధారణంగా కాపీరైట్ చట్టాల కింద రక్షించబడతాయి. వారి అనుమతి లేకుండా వాటిని వాడటం కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించినట్లే. మెటా లాంటి పెద్ద సంస్థలు ఇలాంటి చర్యలకు పాల్పడటం తీవ్రమైన చట్టపరమైన సమస్యలకు దారితీస్తుంది. టేలర్ స్విఫ్ట్ వంటి సెలబ్రిటీలు దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మెటా స్పందన: సరిపోతుందా? వివాదంపై మెటా ప్రతినిధి ఆండీ స్టోన్ స్పందిస్తూ, ఇది కంపెనీ నిబంధనలకు విరుద్ధమని అంగీకరించారు. ఇలాంటి కంటెంట్‌ను తొలగిస్తున్నట్లు తెలిపారు. అయితే రాయిటర్స్ కథనం వెలువడే ముందు డజన్ల కొద్దీ చాట్‌బాట్‌లను తొలగించారనే వార్తలు మెటా తన బాధ్యతను నిర్లక్ష్యం చేసిందని సూచిస్తున్నాయి. ఈ సంఘటన జరగకుండా నివారించడంలో మెటా విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. లి భవిష్యత్తు సవాళ్లు AI సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఇలాంటి వివాదాలు తరచుగా తలెత్తే అవకాశం ఉంది. ఈ సంఘటన నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు..సంస్థలు తమ ఉత్పత్తులలో కచ్చితమైన నైతిక ప్రమాణాలను పాటించాలి. యూజర్ డేటా, వ్యక్తిగత సమాచారం వాడకంపై స్పష్టమైన నియమాలు ఉండాలి. ఉత్పత్తుల వల్ల తలెత్తే సమస్యలకు సంస్థలు పూర్తి బాధ్యత వహించాలి. వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వాలు AI సాంకేతికత వినియోగంపై కఠినమైన నియంత్రణలు, చట్టాలను రూపొందించాలి.

దీనివల్ల ప్రైవసీ ఉల్లంఘనలు, నకిలీ కంటెంట్ సృష్టిని నివారించవచ్చు. ఈ వివాదం AI సాంకేతికత ఎంత ఉపయోగకరంగా ఉంటుందో, అదే సమయంలో ఎంత ప్రమాదకరంగా మారగలదో స్పష్టం చేసింది. సాంకేతికతను అభివృద్ధి చేసే సంస్థలు నైతికతను, చట్టాలను గౌరవిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రేపట్నించి మంచినీళ్లు కూడా ముట్టను.. మనోజ్ జారంగే హెచ్చరిక

**ముంబై-నవభూమి:** మరాఠా కమ్యూనిటీకి రిజర్వేషన్ల డిమాండ్ నెరవేరేంత వరకూ తాను ముంబై విడిచిపెట్టేది లేదని మరాఠా కోటా ఉద్యమకారుడు మనోజ్ జారంగే తెలిపారు. తన డిమాండ్ రాజ్యాంగబద్ధమని, కుంబీలు, మరాఠాలు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారని ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. మరాఠా కోటా డిమాండ్ సాధన కోసం జారంగే చేపట్టిన నిరాహార దీక్ష ఆదివారం నాడు మూడో రోజుకు చేరుకుంది.



## మఖ్‌నా మతలబు

మఖ్‌నా కచ్చితంగా ఆరోగ్యకరమైన ఆహారమే! పొట్ట కదలికలను క్రమబద్ధీకరించి, జీర్ణశక్తిని పెంచే మఖ్‌నా, పేగుల ఆరోగ్యంతో పాటు శక్తి ఖర్చయ్యే వేగాన్ని కూడా పెంచుతాయి. అయితే ఈ ఆరోగ్యకరమైన పదార్థాన్ని తినకూడని వాళ్లూ ఉన్నారు. వాళ్లెవరంటే....మూత్రపిండాల్లో రాళ్లు: వీటిలోకి ఆక్సలేట్స్, క్యాల్షియం, మెగ్నీషియం శోషణను కుంటుపరచడంతో పాటు మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడడానికి తోడ్పడతాయి. కాబట్టి మూత్రపిండాల్లో రాళ్ల ముప్పు ఉన్నవాళ్లు మఖ్‌నాలను తినకపోవడమే మేలు. జీర్ణ సమస్యలు: ఇర్రిటబుల్ బోవెల్ సిండ్రోమ్ లేదా ఇన్‌ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్ సమస్యలున్నవారు, మఖ్‌నా లాంతి అత్యధిక పీచు పదార్థాలను జీర్ణం చేసుకోలేరు. దాంతో కడుపుబ్బరం, పొత్తికడుపులో అసౌకర్యం తలెత్తుతాయి యూరిక్ యాసిడ్: మఖ్‌నాల్లో ప్యూరిన్స్ అనే సమ్మేళనాలుంటాయి. ఇవి శరీరంలో యూరిక్ యాసిడ్‌ను పెంచుతాయి. కాబట్టి గౌట్ సమస్య ఉన్నవారు, అత్యధిక యూరిక్ యాసిడ్ మోతాదులున్నవారు మఖ్‌నాకు దూరంగా ఉండాలిరక్తం పలుచనయ్యే మందులు: మఖ్‌నాలో విటమిన్ కె ఉంటుంది. రక్తం గడ్డకట్టడానికి తోడ్పడే కె విటమిన్ అధికంగా ఉండడం వల్ల వీటిని తిన్నప్పుడు, వార్ఫారిన్ లాంటి రక్తం పలుచనయ్యే మందుల ప్రభావం తగ్గుతుంది. కాబట్టి ఇలాంటి మందులు వాడుకుంటున్నవారు మఖ్‌నా తినడం మానుకోవాలి.



# యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్



**యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్**

బరువు తగ్గడం పెద్ద సమస్యగా మారిపోయింది. డైటింగ్, వ్యాయామం... ఏం చేసినా అధిక బరువు తగ్గకపోతే, అందుకు శరీరంలోని 'ఇన్‌ఫ్లమేషన్'ను అనుమానించాలి. ఎందుకంటే కొన్ని సందర్భాల్లో ఇన్‌ఫ్లమేషన్ కూడా స్థూలకాయానికి కారణమవుతుంది దీన్ని వదిలించుకోవడం కోసం 'యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్'ను ఎంచుకోవాలి.

ప్రతి రోజూ ఇవి తప్పనిసరి
ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్లు
విటమిన్ డి
ప్రొబయాటిక్స్ (పెరుగు, మజ్జిగ)
పసుపు (రోజుకు ఒకటి నుంచి రెండు టీస్పూన్లు)
అల్లం (రోజుకు 250 నుంచి 500 మిల్లీ గ్రాములు)

ప్రత్యామ్నాయాలున్నాయి
తీపి కోసం: చక్కెరకు బదులుగా ముడి బెల్లం, తేనె, ఖర్జూరాలు
తెల్ల బియ్యం: బ్రౌన్ రైస్, మిల్లెట్స్
రిఫైన్డ్ నూనెలు: గానుగ నూనెలు, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్
మైదా: పాలిష్ పట్టని గోధుమ పిండి

కొన్ని ఆరోగ్య సమస్యలకు ప్రత్యేకమైన వైద్య చికిత్సలంటూ ఉండవు. మరీముఖ్యంగా జీవనశైలితో ముడిపడి ఉండే ఒబేసిటీకి ఆహారమే ఔషధం. కొంతమంది ఎంత వ్యాయామం చేసినా, ఎంత మితంగా తింటున్నా అధిక బరువును వదిలించుకోలేకపోతూ ఉంటారు. ఈ కోవకు చెందిన ఊబకాయులు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్‌ను అనుసరించాలి. కొత్తగా, ఫ్యాషన్‌గా, ట్రెండీగా ఉండే పదార్థాలకు స్వస్థి చెప్పి, మన పూర్వీకుల నుంచి వస్తున్న భోజనశైలిని అనుసరించాలి.



**పరిష్కారం మన మూలాల్లోనే...**

ఏరోమ్యాటిక్ ఆర్థ్రయిటిస్, యూరిక్ యాసిడ్ సంబంధిత ఆర్థ్రయిటిస్... ఈ సమస్యలతో బాధపడుతున్నవాళ్లు, ఎంతకూ బరువు తగ్గనివాళ్లు, కండరాల నొప్పులు, ఎముకల నొప్పులు, బలహీనత మొదలైన లక్షణాలతో బాధపడేవాళ్లు తప్పనిసరిగా శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్‌ను అనుమానించాలి. నిజానికి ఈ సమస్యలకు అసలు కారణాన్ని కనిపెట్టలేక రకరకాల మందులు వాడుకుంటూ ఆరోగ్యాన్ని కుదేలు చేసుకునే వాళ్లూ ఉంటారు. కానీ మూల కారణాన్ని సరిదిద్దుకుంటే ఈ ఇబ్బందులు వాటంతట అవే తొలగిపోతాయి. అందుకోసం యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఆహారాన్ని ఎంచుకోవాలి. పాలిష్ పట్టని ముడి పదార్థాల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. నొప్పి, వాపులను తగ్గించే పోషకాలు మన స్థానిక పంటల్లో ఉన్నాయి.

**ఇన్‌ఫ్లమేషన్ పరీక్షలు ఇవే!**

మన సమస్యలకు కారణం ఇన్‌ఫ్లమేషన్ అవునో, కాదో తెలుసుకోవడం కోసం, ఇన్‌ఫ్లమేషన్ తీవ్రతను పసిగట్టడం కోసం ఇన్‌ఫ్లమేటరీ మార్కర్స్‌ను పరీక్షించాలి. అందుకోసం 'సి రియాక్టివ్ ప్రొటీన్ ఐఎల్6'ను పరీక్షిస్తే, శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ మోతాదు తెలిసిపోతుంది. మోతాదును బట్టి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్ తీసుకోవడంతో పాటు, ఇన్‌ఫ్లమేషన్‌ను ప్రేరేపించే పదార్థాలను పూర్తిగా మానేయాలి.

**ఇన్‌ఫ్లమేషన్ ఎందుకు?**

ఇటీవలి కాలంలో మన ఆహారంలో ప్రాసెస్ చేసిన పదార్థాల మోతాదు పెరిగింది. తెల్ల బియ్యం, గోధుమలు, మైదా, వంటనూనెలు, చక్కెర ఇవన్నీ ప్రాసెస్ చేసినవే! వీటితో తయారయ్యే బిర్యానీలు, రొట్టెలు, బ్రెడ్లు, స్వీట్స్, కేక్స్, పిజ్జా వంటి ఆహార పదార్థాలన్నీ ఇన్‌ఫ్లమేషన్ కారకాలే! ఇంతకు ముందు ఈ సమస్య ఉండేది కాదు. ఇంట్లో తయారు చేసుకునే వంటకాల్లో దంపుడు బియ్యం, పొట్టు తీయని కందిపప్పు, పెసరపప్పు, పసుపు, వెల్లుల్లి వాడుకుంటూ ఉండేవాళ్లం. కానీ ఇప్పుడు మనం తింటున్న ఆహారంలో 80% ప్రాసెస్ చేసిన పదార్థాలే ఉంటున్నాయి. ప్రాసెస్డ్ మీట్, రిఫైన్డ్ షుగర్స్, రిఫైన్డ్ ఆయిల్స్, ఎక్కువ ఉప్పు, తీపి, నూనెలు కలిసిన పదార్థాలు, డీప్ ఫ్రై పదార్థాలు ఎక్కువగా తింటున్నాం. వీటి వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ మొదలై, వాపులు, నొప్పుల రూపంలో బయటపడుతూ ఉంటుంది. ఇన్‌ఫ్లమేషన్ మూలంగా కార్డియో వ్యాస్క్యులర్ సమస్యలు కూడా పెరుగుతాయి. జీర్ణ వ్యవస్థ ఇబ్బందులకు లోనవుతుంది. చర్మ సమస్యలు పెరుగుతాయి.

**వీటి మోతాదు పెంచాలి**

ఒమేగా3 పుష్కలంగా ఉండే సాల్మన్, మ్యాకెరల్ చేపలు
ఆకుకూరలు వాల్‌నట్స్, బాదం
షియా సీడ్స్, గుమ్మడి విత్తనాలు, అవిసె గింజలు
యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండే దానిమ్మ, బెర్రీ, సిట్రస్ పండ్లు
పసుపు, దాల్చినచెక్క, వెల్లుల్లి, అల్లం
బ్రౌన్ రైస్, మిల్లెట్స్, హోల్ వీట్ ఆటా, దంపుడు బియ్యం
సెనగలు, బొబ్బర్లు, అలసందలు
పెరుగు, మజ్జిగ
కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్, గానుగ నూనెలు, బెల్లం,
దంపుడు బియ్యం
ప్రతి రోజూ 5 నుంచి 7 రకాల కూరగాయలు,
పండ్లు తినాలి
వంటకాల్లో పసుపు, దాల్చినచెక్క, అల్లం ఎక్కువగా వాడాలి

ఇవి వద్దే వద్దు
హాట్ డాగ్, సాసేజ్, బేకన్ లాంటి ప్రాసెస్డ్ మీట్స్
తెల్లని చక్కెర, హై ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ లాంటి
రిఫైన్డ్ షుగర్స్
లాక్టోజ్ ఇంటాలరెన్స్ కలిగి ఉండేవాళ్లు పాల
ఉత్పత్తులు తీసుకోకూడదు
సోడియం ఎక్కువగా ఉండే ప్రాసెస్డ్, క్యాన్డ్ ఫుడ్స్
పిజ్జాలు, బర్గర్లు లాంటి బేక్ చేసిన స్నాక్స్, పదార్థాలు
శీతల పానీయాలు
గ్లూటెన్ పడనివాళ్లు గోధుమలు, మైదాలతో తయారయ్యే పదార్థాలకు దూరంగా ఉండాలి

**విటమిన్ డి లోపంతో...**

ఇన్‌ఫ్లమేషన్‌కు మరొక ప్రధాన కారణం విటమిన్ డి లోపం. కాబట్టి ప్రతి ఒక్కరూ విటమిన్ డి మోతాదును పరీక్షించుకుని, అవసరం మేరకు సప్లిమెంట్ల రూపంలో ఈ విటమిన్ భర్తీ చేసుకుంటూ ఉండాలి. మనం ప్రధానంగా నిర్లక్ష్యం చేసే మరొక మినరల్ మెగ్నీషియం. ఈ లోపాన్ని భర్తీ చేసుకోవడం కోసం గుమ్మడి విత్తనాలు, పుచ్చ విత్తనాలు తీసుకోవాలి.

యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్‌తో...
ఈ డైట్‌తో ఒబేసిటీ అదుపులోకి రావడంతో
పాటు మరెన్నో ఆరోగ్యపరమైన ప్రయోజనా లుంటాయి. అవేంటంటే...
తీవ్ర రుగ్మతలు:
గుండె జబ్బులు, కేన్సర్లు, ఆటో ఇమ్యూన్ ముప్పులు తగ్గుతాయి
ఇమ్యూనిటీతో పాటు, చర్మ ఆరోగ్యం, శక్తి మోతాదులు కూడా పెరుగుతాయి
క్యాలరీలు తక్కువ, పీచు ఎక్కువ కాబట్టి బరువు తగ్గుతారు

# మీకు జంక్‌ఫుడ్ అలవాటైందా..
## అందులోంచి ఇలా బయటపడండి!





టీవీ చూస్తూ చిప్స్.. మూవీకెళ్తే ఫ్రెంచ్‌ఫ్రైస్.. సండే వస్తే బర్గర్.. పండుగొస్తే పిజ్జా.. ఇలా జంక్‌ఫుడ్ జంక్షన్‌లో ఈ తరం చిక్కుకుపోయింది. మళ్లీ మళ్లీ తినాలనిపించే జంక్‌ఫుడ్.. ఊబకాయానికి దారితీస్తుంది. అనారోగ్యానికి బాటలు పరుస్తుంది. వీటి తయారీలో ఉపయోగించే కొవ్వులు జీర్ణశక్తిని మందగించేలా చేస్తాయి. జంక్‌ఫుడ్ అలవాటైతే అందులోంచి బయటపడటం అంత తేలిక కాదు! హాని కలిగించే ఈ చిరుతిళ్లు మానడానికి ఈ సూత్రాలు పాటించండి..

జంక్‌ఫుడ్ మానాలనుకున్నప్పుడు మొదట మీ ఆహారంలో ఎక్కువ పోషకాలు ఉండే పదార్థాలను చేర్చుకోవాలి. ఇంట్లోనే బెల్లం ఉండలు, చెగోడీలు లాంటి చిరుతిళ్లు తయారు చేసి అందుబాటులో ఉంచడం మంచిది.

పిల్లలకు భోజనం మొక్కుబడిగా కాకుండా ఆస్వాదిస్తూ తినడం అలవాటు చేయండి. వారి ఆకలి వేళలకు తగ్గట్టుగా ఇష్టమైన ఆహార పదార్థాలను సిద్ధం చేయండి.

ఆరోగ్యవంతమైన ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలను వారికి అప్పుడప్పుడూ చెబుతూ ఉండాలి. అడపాదడపా వారికి ఇష్టమైన వెరైటీలను బయట తినిపించొచ్చు.

పిల్లలు ఇష్టంగా తింటున్న జంక్‌ఫుడ్ ఏంటో గుర్తించి ఆ వెరైటీని ఇంట్లోనే చేయండి. ఇలా చేస్తే అనవసరమైన కొవ్వు, నిల్వ రసాయనాల ముప్పు నుంచి మీ చిన్నారులను తప్పించవచ్చు.

# 170గంటల పాటు భరతనాట్యం చేసిన యువతి
## 216 గంటలు టార్గెట్.. గిన్నిస్ బుక్‌లో స్థానం



ఏదైనా అనుకుంటే దాన్ని సాధించే వరకు పట్టుదలతో శ్రమించాలి. అలా చేసినప్పుడే సమాజంలో గౌరవం, గుర్తింపు దొరుకుతుంది. టార్గెట్ పెట్టుకుంటే కచ్చితంగా ఆ టార్గెట్ ని రీచ్ అవ్వాలి. లేకపోతే దాని దగ్గరి వరకు వెళ్లాలి. అలా అయితేనే జీవితంపై ఒక క్లారిటీ వస్తుంది. అయితే తాజాగా ఓ మహిళ చేసిన పనికి ఎంతోమంది శభాష్ అంటూ మెచ్చుకుంటున్నారు. రెమోనా అనే అమ్మాయి 170 గంటలకు పైగా భరతనాట్యం చేస్తూ అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అంతేకాదు ఈమె చేసిన పనికి.. గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు కూడా దక్కింది..అయితే రెమోనా రికార్డును అధిగమించాలి అనేదే ఈమె లక్ష్యం..మరి ఇంతకీ ఆమె ఎవరు అనేది చూస్తే.. ఆమె రికార్డు బ్రేక్ చేయడమే లక్ష్యం.. కర్ణాటకలోని మంగళూరుకు చెందిన విదుషి దీక్ష అనే భరతనాట్య కళాకారిణి.. రెమోనా రికార్డ్ ని అధిగమించడమే లక్ష్యంగా పెట్టుకుంది. అలా కర్ణాటకలోని రత్న సంజీవ కళామండలి ఆధ్వర్యంలో ఈ భరతనాట్యం నిర్వహించారు. ఇందులో విదుషి దీక్ష 216 గంటల పాటు నిరంతరాయం గా భరతనాట్యం చేయాలి అనే టార్గెట్ ని పెట్టుకుంది. అలా ఆగస్టు 21 మధ్యాహ్నం 3:30 గంటల నుండి విదూషి దీక్ష తన భరతనాట్యాన్ని స్టార్ట్ చేసింది. ఇప్పటికే విదుషి దీక్ష రెమోనా సాధించిన రికార్డుని అంటే 170 గంటల భరతనాట్యం రికార్డుని అధిగమించి, 170 గంటలకు పైగా నిరంతరాయంగా భరతనాట్యం చేస్తోంది. 216 గంటల పాటు నిరంతరాయంగా భరతనాట్యం చేస్తున్న యువతి.. ఇక ఆమె టార్గెట్ 216 గంటలు.. కాబట్టి తన టార్గెట్ రీచ్ అవ్వాలని చూస్తోంది. ఈ శనివారం సాయంత్రం కల్లా తన టార్గెట్ పూర్తవుతుందని భరతనాట్య నిర్వహకులు తెలియజేశారు.. అలా 216 గంటల పాటు నిరంతరయంగా భరతనాట్యం చేసి రెమోనా రికార్డుని బద్దలు కొట్టి గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకోబోతుంది. ప్రస్తుతం ఈ విషయం మీడియాలో వైరల్ అవ్వడంతో చాలామంది నెటిజెన్లు విదుషి దీక్ష పట్టుదలని మెచ్చుకుంటున్నారు. ఇక ఈ విషయం గురించి గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆసియా హెడ్ డాక్టర్ మనీష్ విష్ణోయ్ మాట్లాడుతూ.. "216 గంటల పాటు నిరంతరాయంగా భరతనాట్యం చేయడం అనేది మామూలు విషయం కాదు. సాధారణ కుటుంబం నుండి వచ్చిన విదుషి దీక్ష తన అసాధారణ పట్టుదలతో అందరినీ మెప్పించింది. చిన్న గ్రామం నుండి వచ్చిన విదుషి దీక్ష పట్టుదలతో ప్రపంచ రికార్డ్ ని సాధించడం అనేది చాలా గొప్ప విషయం. ఆమె తన టార్గెట్ 216 గంటలు అని, అది రీచ్ అవ్వడం కోసం ఇప్పటికీ నాట్యం చేస్తూనే ఉంది" అంటూ కొనియాడారు.

# నవ బిజినెస్




## బ్యాడ్ న్యూస్.. బంగారం ధరల్లో పెరుగుదల.. వివిధ నగరాల్లో నేటి రేట్స్ ఇవీ..

**న్యూఢిల్లీ-నవభూమి:**బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. గత కొన్ని రోజులుగా ధరలు పెరుగుతూనే ఉన్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, నేడు 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,04,950గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.96,200గా ఉంది. ఇక 18 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.78,710కు పెరిగింది. వెండి ధరల్లో కూడా పెరుగుదల కనిపించింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,21,000గా ఉందొన్నై: 1,04,950-96,200- 79,550

ముంబయి: 1,04,95096,20078,710
ఢిల్లీ: 1,05,10096,35078,840
కోల్‌కతా: 1,04,950 96,20078,710
బెంగళూరు: 1,04,950-96,20078,710
హైదరాబాద్: 1,04,95096,20078,710
కేరళ: 1,04,95096,200-78,710
పుణె: 1,04,95096,200-78,710
వడోదరా: 1,05,00096,25078,750



## 23 ఏళ్లకే రూ.3.6 కోట్లు జాబ్ ఆఫర్ పొందిన మనోజ్ తూము..కెరీర్ సీక్రెట్స్



**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రతి టెకీ కూడా అంతర్జాతీయ సంస్థలలో జాబ్ రావాలని కోరుకుంటారు. అలాంటి అరుదైన అవకాశం భారత సంతతికి చెందిన అమెరికన్ మనోజ్ తూముకు 23 ఏళ్లకే వరించింది. అది కూడా ఏడాదికి రూ.3.6 కోట్ల ప్యాకేజీ. చిన్నగా మొదలైన అతని ప్రయాణం..ప్రస్తుతం మేటాలో ఉద్యోగం వచ్చేలా చేసింది. 23 ఏళ్ల వయసులోనే రూ.3.6 కోట్ల శాలరీతో Machine Learning Software Engineer Metaలో జాబ్ కొట్టిన మను ఇప్పుడు అనేక మందికి ఇన్స్పిరేషన్ అయిపోయాడు. అసలు ఈ ప్రయాణం ఎలా జరిగింది? ఎక్కడ నుంచి మొదలైంది? ఏం సలహాలు ఇస్తున్నాడనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

మను అసలు పేరు మనోజ్ తూము ఇప్పటివరకు పనిచేశాడు. గత జూన్‌లో ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఇప్పుడు Metaలో కొత్త ఉద్యోగం ప్రారంభించబోతున్నాడు.

**వార్షిక ప్యాకేజీ:** 400,000 అంటే సుమారుగా రూ.3.6 కోట్లుకూడా చిన్న కంపెనీ కాదు. మను ఆ ఉద్యోగాన్ని వదిలి ఎందుకు వెళ్లాడు అంటే.. AI ఇండస్ట్రీ చాలా వేగంగా మారుతోంది. Amazonలో మంచి అనుభవం సంపాదించాను. కానీ మరింత చాలెంజింగ్ గా ఉండే ప్రాజెక్ట్స్ కావాలనిపించింది. అందుకే కొత్త అవకాశాల కోసం వెతకడం మొదలుపెట్టానని చెప్పాడు.


మను చెప్పినట్టు, ఇప్పుడేం కేవలం మనుషుల డెసిషన్ మీద ఆధారపడి ఉండటం లేదు. రోజురోజుకీ Deep Learning, Neural Networks% లాంటి టెక్నాలజీలు గణితాలను నేర్చుకొని స్వయంగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అంటే, ముందు మనం కోడ్ రాస్తే, ఇప్పుడు మిషీన్లు నేర్చుకుంటున్నాయి.

మను 2022లో తన మాస్టర్స్ పూర్తి చేశాడు. తర్వాత వెంటనే ఫీల్డ్‌లోకి అడుగుపెట్టాడు. అంటే, చాలా చిన్న వయసులోనే మంచి అనుభవాన్ని పొందాడు. ఇది కూడా అతనికి Metaలో జాబ్ రావడానికి కారణమని చెప్పవచ్చు.

మను చెప్పే టిప్స్

1. ఇంటర్న్‌షిప్స్ మిస్ కావొద్దు
కాలేజీలో చదువుతున్నప్పుడే ఇంటర్న్‌షిప్స్ చేయండి
ఫ్రీ అయినా, తక్కువ స్టైపెండ్ ఉన్నా అనుభవం చాలా ముఖ్యం
2. జాబ్ టైటిల్స్ మీద అయోమయం కావొద్దు
Applied Scientist, ML పేర్లు మారవచ్చు, కానీ పనితనం చాలా ముఖ్యం.
3. శాలరీ గురించి తొందరపడొద్దు
కెరీర్ ప్రారంభంలో ఎక్కువ డబ్బు కాదు, మంచి స్కిల్స్ మీద ఫోకస్ చేయండి
మీ బేస్ పెరిగిన తర్వాత పెద్ద కంపెనీలు మీ వెనక పడతాయి
4. ఎల్లప్పుడూ కొత్తదాన్ని నేర్చుకుంటూ ఉండండి
రంగం రోజు రోజుకీ మారుతుంది. అందుకే విద్యాభ్యాసం ఎప్పటికీ ఆపకూడదు. నిజంగా శ్రమించి నేర్చుకుంటే, చిన్నదిగా మొదలుపెట్టి పెద్దగా ఎదగవచ్చని నిపుణులు చెబుతున్నారు. మను జీవితం మనకో స్ఫూర్తి అని చెప్పవచ్చు. అతని లక్ష్యం పెద్ద కంపెనీ కాదు. పెద్ద అవకాశాలు కావాలనే దాని కోసం అతను కృషి చేశాడు. ఇప్పుడు లాంటి కంపెనీలో జాబ్ సాధించాడు.

## చిన్న మొత్తాలతో పెద్ద లాభాలు కావాలా? ఇండియాలో టాప్-10 స్కీమ్స్ ఇవే..



**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు చిన్న చిన్న మొత్తాలను ఆదా చేసి భవిష్యత్తు జీవితానికి డిపాజిట్ చేయాలనుకుంటున్నారా? ఎటువంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం కోసం చూస్తున్నారా? అయితే, నష్ట భయం లేకుండా మంచి ఆదాయం సంపాదించేందుకు కొన్ని బెస్ట్ ప్రభుత్వ పథకాలు ఉన్నాయి. ముందుగా ఏ ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నాయి? ఏ పథకానికి ఎంత వడ్డీ రేటు ఉంటుంది? ఏది ఉత్తమమైనది? ఇలా ప్రతి విషయాన్ని డీటైల్‌గా ఈ స్టోరీలో తెలుసుకోండి.

1. పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ ఖాతా: ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 500 నుండి ప్రారంభమవుతుంది. గరిష్ఠ పెట్టుబడికి ఎటువంటి పరిమితి లేదు. మీరు ఖాతాలో కనీసం రూ. 500 నిర్వహించలేక బ్యాలెన్స్ సున్నాకి చేరుకుంటే ఖాతా మూసివేయబడుతుంది. మీరు దీనిలో పెట్టుబడి పెడితే వార్షిక వడ్డీ రేటు 4% లభిస్తుంది. 2. నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్: కనీసం రూ. 1000 డిపాజిట్‌తో ఖాతాను తెరవవచ్చు. గరిష్ఠ పరిమితి లేదు. ఒక సంవత్సరం టర్మ్ డిపాజిట్‌పై వడ్డీ రేటు 6.9 శాతం, రెండేళ్ల టర్మ్ డిపాజిట్‌పై 7 శాతం, మూడేళ్ల టర్మ్ డిపాజిట్‌పై 7.10 శాతం, ఐదేళ్ల టర్మ్ డిపాజిట్‌పై 7.50 శాతం. వడ్డీ రేటు క్రమం తప్పకుండా చెల్లిస్తారు. 3. ఐదేళ్ల ప్లాన్: ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి మీరు కనీసం రూ. 100 డిపాజిట్‌తో ఖాతాను తెరవవచ్చు. గరిష్ఠ పెట్టుబడికి పరిమితి లేదు. ఈ పథకంపై ప్రస్తుత వడ్డీ రేటు 6.7 శాతం. 4. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్: మీరు సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ కోసం ఖాతాను తెరవాలనుకుంటే కనీసం రూ. 1000 డిపాజిట్‌తో ప్రారంభించాలి. మీరు ఈ ఖాతాలో గరిష్ఠంగా రూ. 30 లక్షలు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకానికి వడ్డీ రేటు 8.20 శాతం. 5. నెలవారీ ఆదాయ పథకం: ఈ పథకంలో పెట్టుబడిదారులు నెలవారీ ఆదాయం పొందవచ్చు. ఒకే ఖాతా కింద కనీసం రూ. 1000, గరిష్ఠంగా రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతా కింద గరిష్ఠంగా రూ. 15 లక్షలు ఇన్వెస్ట్ చేయవచ్చు. ఖాతా తెరిచిన తేదీ నుండి ప్రతి నెలా ఆదాయం వడ్డీ రూపంలో వస్తుంది. దీనికి వడ్డీ రేటు

## యాప్‌లపై కొరడా.. ప్లే స్టోర్ నుంచి 77 డేంజరెస్ యాప్‌లు తొలగింపు..!




**న్యూఢిల్లీ-నవభూమి:**యాప్‌లపై టెక్ దిగ్గజం గూగుల్ కొరడా ఝుళిపించింది. ప్లే స్టోర్ నుంచి గూగుల్ 77 ప్రమాదకరమైన యాప్‌లను తొలగించింది. ఆయా యాప్‌లన్నీ వినియోగదారుల భద్రత, గోప్యతకు ముప్పుగా మారడంతో చర్యలు తీసుకున్నది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. గూగుల్ గత సంవత్సరం సుమారు 40 లక్షల యాప్‌లను తొలగించింది. సగటున ప్రతిరోజూ 11వేల యాప్‌లను ప్లే స్టోర్ నుంచి వేటు వేసింది. నివేదిక ప్రకారం.. తొలగించబడిన యాప్‌లలో సగానికి పైగా డేటా భద్రత, గోప్యతా నియమాలను ఉల్లంఘిస్తున్నాయని తేలింది. గూగుల్ గత సంవత్సరం యాప్ ప్లబిషింగ్‌కు సంబంధించి కఠినమైన నియమాలను అమలు చేస్తామని ప్రకటించింది. ఇప్పుడు దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 2024 ప్రారంభం నాటికి ప్లే స్టోర్‌లో ఉన్న దాదాపు సగం యాప్‌లను తొలగించారు. గూగుల్ ఈ సంవత్సరం దాదాపు 1.55 లక్షల డెవలపర్ ఖాతాలను కూడా బ్లాక్ చేసింది. కంపెనీ ఇప్పుడు సైడ్‌లోడెడ్ యాప్‌లపై కఠినమైన చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడు ధ్రువీకరణ ప్రక్రియ ద్వారా వెళ్లే డెవలపర్స్ మాత్రమే యాప్‌లను ప్రచురించగలరని గూగుల్ చెబుతోంది. ప్లే స్టోర్ నుంచి ఒక యాప్ అదృశ్యమైతే.. దాని అర్థం డెవలపర్ దాన్ని తీసివేసినట్లు కాదని గూగుల్ వినియోగదారులను హెచ్చరించింది. తరచుగా దీనికి కారణం యాప్ నియమాలను ఉల్లంఘించడమే. అయితే, యాప్ ఇప్పటికే మీ ఫోన్‌లో ఉంటే.. అది రన్ అవుతూనే ఉంటుంది. కానీ, అది మరిన్ని అప్‌డేట్‌లు అందవు. యాప్ ప్రమాదకరమైనదిగా తేలితే.. ప్లే ప్రొటెక్ట్ దాన్ని అన్ ఇన్‌స్టాల్ చేయమని హెచ్చరిస్తుంది అని కంపెనీ స్పష్టం చేసింది. కానీ, అలాంటి హెచ్చరిక రాకపోతే యాప్ భద్రతా అప్‌డేట్స్ లేకుండా మీ ఫోన్‌లో రన్ అవుతూనే ఉంటుంది. యూజర్లు సురక్షితంగా డౌన్‌లోడ్ చేసుకునే అలవాటును మార్చుకోవాలని నిపుణులు అంటున్నారు. యాప్‌లను డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడు అనుమతులను తనిఖీ చేయాలని.. రివ్యూలను చదవాలని.. విశ్వసనీయ డెవలపర్‌ల నుంచి మాత్రమే యాప్‌లను ఇన్‌స్టాల్ నివేదిక పేర్కొంది. ఆండ్రాయిడ్ అథారిటీ నివేదిక ప్రకారం.. గూగుల్ ప్రస్తుతం ప్లే స్టోర్‌లో కొత్త 'అన్‌ఇన్‌స్టాల్' బటన్‌ను పరీక్షిస్తోంది. ఈ బటన్ యాప్ పేజీలో నేరుగా కనిపిస్తుంది. తద్వారా వినియోగదారులు తమ ఫోన్ నుంచి ఏదైనా యాప్‌ను వెంటనే తీసివేసే అవకాశం ఉంది.

## కో-ఆపరేటివ్ బ్యాంకులకూ పూర్తిస్థాయి ఆధార్ ఆథెంటికేషన్ సేవలు.. యూఐడీఏఐ నిర్ణయం

**న్యూఢిల్లీ-నవభూమి:**గ్రామీణ ప్రాంతాల వారికి బ్యాకింగ్ సేవలు మరింత చేరువ చేసేందు కు యూనీక్ అథారిటీ ఐడెంటిఫికే షన్ ఆఫ్ ఇండియా (యూఐడీఏ ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. కస్టమర్ల ఐడీ ధ్రువీకరణకు వినియోగించే ఆధార్ ఆథెంటికేషన్ సేవలను పూర్తిస్థాయిలో రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకులకూ అనుమతించేలా కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. సహకార మంత్రిత్వ శాఖ, నాబార్డ్, ఎన్‌పీసీఐ, కోఆపరేటివ్ బ్యాంక్స్‌తో చర్చల అనంతరం ఈ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో, దేశంలోని 34 రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకులు, 352 జిల్లా కోఆపరేటివ్ బ్యాంకులు పూర్తిస్థాయిలో ఆధార్ ఆథెంటికేషన్ సేవల పరిధిలోకి వచ్చినట్టైంది. కొత్త విధానంలో భాగంగా రాష్ట్ర స్థాయి కోఆపరేటివ్ బ్యాంకులను ఆథెంటికేషన్ యూజర్ ఏజెన్సీలుగా, ఈకేవైసీ యూజర్ ఏజెన్సీలుగా యూఐడీఏఐ వద్ద రిజిస్టర్ చేస్తారు. ఇక జిల్లా స్థాయి కోఆపరేటివ్ బ్యాంకులు తమ రాష్ట్రస్థాయి సహకార బ్యాంకుల ద్వారా ఆధార్ ఆథెంటికేషన్ సేవలను పొందొచ్చు. ఫలితంగా, జిల్లా సహకార బ్యాంకులు ప్రత్యేకంగా ఐటీ మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉండదు. దీంతో, నిర్వహణ ఖర్చులు తగ్గి, కార్యకలాపాలు మరింత సరళతరం అవుతాయి. తాజా విధానంలో కోఆపరేటివ్ బ్యాంకులు ఆధార్ ఆథెంటికేషన్ సేవల సాయంతో మరింత సులువుగా కొత్త కస్టమర్లను చేర్చుకోగలుగుతాయి. బయోమెట్రిక్ ఈకేవైసీ, ఫేస్ రికగ్నిషన్ వంటివి అందుబాటులోకి రావడంతో బ్యాంకు ఖాతాలు తెరవడం గ్రామీణులకు మరింత సులభం అవుతుంది.

## సెప్టెంబర్ 1 నుంచి మొదలు కానున్న IPOల లిస్ట్.. ఇన్వెస్టర్లకు మంచి ఛాన్స్




**న్యూఢిల్లీ-నవభూమి:**దేశీయ స్టాక్ మార్కెట్లో ఆగస్టు నెలలో ఐపీఓల హడావిడి ఎక్కువగానే జరిగింది. ఇదే ఉత్సాహం సెప్టెంబర్ నెలలో కూడా కనిపించబోతోంది. ఈ క్రమంలో మెయిన్‌బోర్డ్, సెగ్మెంట్‌లలో కలిపి మొత్తం 8 కొత్త సెప్టెంబర్ మొదటి వారంలో రాబోతున్నాయి. అంతే కాదు, 13 కంపెనీలు స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధంగా ఉన్నాయి. ఫార్మా నుంచి ఫ్యాషన్ వరకు ఈసారి అనేక కంపెనీలు మార్కెట్లోకి రాబోతున్నాయి . ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.

వచ్చే వారం సెప్టెంబర్ 1 నుంచి రానున్న ఐపీఓలు

**1. అమంతా హెల్త్‌కేర్**
తేదీలు: సెప్టెంబర్ 1 - సెప్టెంబర్ 3
ధర శ్రేణి: రూ.120 - రూ.126
ఇష్యూ పరిమాణం: రూ.126 కోట్లు
లాట్ సైజు: 119 షేర్లు
ఫార్మా రంగానికి చెందిన ఈ కంపెనీ %ఇష్యూ% ద్వారా మూలధన ఖర్చులు, కార్పొరేట్ అవసరాల కోసం నిధులు సమీకరించాలనుకుంటోంది. సెప్టెంబర్ 9న లిస్టింగ్ జరిగే అవకాశం ఉంది.

**2. రచిత్ ప్రింట్స్**
తేదీలు: సెప్టెంబర్ 1 - సెప్టెంబర్ 3
ధర శ్రేణి: రూ.140 - రూ.149
ఇష్యూ పరిమాణం: రూ.19.49 కోట్లు
ఇది %ఎస్ఎంఈ% సెగ్మెంట్‌లో వచ్చే ప్రింటింగ్ రంగానికి చెందిన ఈ కంపెనీ 0.13 కోట్ల కొత్త షేర్లను జారీ చేయనుంది.

**3. గోయల్ కన్స్ట్రక్షన్**
తేదీలు: సెప్టెంబర్ 2 - సెప్టెంబర్ 4
ధర శ్రేణి: రూ. 249 - రూ. 262
ఇష్యూ పరిమాణం: రూ. 99.77 కోట్లు
కంపెనీ కొత్త షేర్లతో పాటు అమ్మకానికి షేర్లను కూడా జారీ చేయనుంది. నిర్మాణ రంగంలో ఇది కీలక కంపెనీ.

**4. ఆప్టివాల్యూ టెక్ కన్సల్టింగ్**
తేదీలు: సెప్టెంబర్ 2 - సెప్టెంబర్ 4
ధర శ్రేణి: రూ. 80 - రూ. 84
ఇష్యూ పరిమాణం: రూ. 51.82 కోట్లు
లాట్ సైజు: కనీసం 3,200 షేర్లు (2 లాట్లు)
ఈ కన్సల్టింగ్ కంపెనీ పెద్ద మోతాదులో షేర్లను మార్కెట్ ద్వారా జారీ చేస్తోంది.

**5. ఆస్టెర్ సిస్టమ్స్**
తేదీలు: సెప్టెంబర్ 3 - సెప్టెంబర్ 8
ధర శ్రేణి: రూ. 52 - రూ. 55
ఇష్యూ పరిమాణం: రూ. 15.57 కోట్లు
టెక్ రంగానికి చెందిన ఈ కంపెనీ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరిష్కారాలను అందిస్తుంది.


**6. వైగర్ ప్లాస్ట్ ఇండియా**
తేదీలు: సెప్టెంబర్ 4 - సెప్టెంబర్ 9
ధర శ్రేణి: రూ. 77 - రూ. 81
ప్లాస్టిక్ ఉత్పత్తులు తయారు చేసే ఈ కంపెనీ మార్కెట్‌లో అడుగుపెట్టబోతోంది.

**7. షార్వాయా మెటల్స్**
తేదీలు: సెప్టెంబర్ 4 - సెప్టెంబర్ 9
ధర శ్రేణి: రూ.192 - రూ.196
ఇష్యూ పరిమాణం: రూ. 58.80 కోట్లు
అల్యూమినియం ఉత్పత్తుల వ్యాపారానికి చెందిన ఈ కంపెనీ మెటల్స్ రంగంలో పేరు తెచ్చుకుంది.

**8. వశిష్ట్ లగ్జరీ ఫ్యాషన్**
తేదీలు: సెప్టెంబర్ 5 - సెప్టెంబర్ 10
ధర శ్రేణి: రూ.109 - రూ.111
ఇష్యూ పరిమాణం: రూ. 8.87 కోట్లు
ఫ్యాషన్ లైఫ్‌స్టైల్ రంగానికి చెందిన ఈ కంపెనీ సెప్టెంబర్ 15న లిస్టయ్యే అవకాశం ఉంది.

సెప్టెంబర్ 1 నుంచి లిస్టింగ్ అయ్యే కంపెనీలు
సెప్టెంబర్ 1: క్లాసిక్ ఎలక్ట్రోడ్స్, శివశ్రీత్ ఫుడ్స్, ఆనందిత మెడికేర్
సెప్టెంబర్ 2: గ్లోబ్టియర్ ఇన్ఫోటెక్, మేనేజ్‌మెంట్

## నెలకు రూ. 3500తో 30 ఏళ్లు.. నెలకు రూ. 35 వేలతో పదేళ్లు.. దేంట్లో ఎంతొస్తుంది.. ఏది బెస్ట్?




**ముంబై-నవభూమి:**మీరు పెట్టుబడులు పెడుతున్నారా.. మరి ఏ ఆప్షన్లు చూస్తున్నారు. మీ పెట్టుబడులపై సురక్షిత రాబడి కోసం అయితే పోస్టాఫీస్ పథకాలు, బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, గోల్డ్ బాండ్లు ఇలాంటివి ఎంచుకోవాలి. మరి రాబడి దీర్ఘకాలంలో ద్రవ్యోల్బణాన్ని మించేలా ఎక్కువగా ఉండాలంటే మాత్రం నిపుణులు చెప్పే కీలక సలహా మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేయడం. అవును ఇక్కడ రిస్క్ తీసుకున్నప్పటికీ.. లాంగ్ రన్‌లో మంచి రాబడి అందిస్తాయని చెబుతుంటారు. గత రిటర్న్స్ దీనిని నిజం చేసింది. ఇక్కడ మ్యూచువల్ ఫండ్లలో రెండు రకాలుగా ఇన్వెస్ట్ చేయొచ్చు. ఒకేసారి పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేయడం (లంప్ సమ్), లేదా సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో పెట్టుబడులు పెట్టడం. అయితే ఒకేసారి పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేయడం కంటే.. వారానికి ఓసారి లేదా నెలవారీగా, 3 నెలలకు ఓసారి, 6 నెలలు లేదా సంవత్సరానికి ఒకసారి ఇలా సిప్ రూపంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. మీ స్తోమత, లక్ష్యాలకు అనుగుణంగా ఇక్కడ నిర్ణయం ఉండాలి. ఏదో పెట్టుబడి పెట్టి 2, 3 ఏళ్లలో తీస్తా అంటే మ్యూచువల్ ఫండ్స్‌లో కుదరదు. ఇక్కడ పదేళ్లు ఆపైన కొనసాగిస్తే మంచి రాబడి ఆశించవచ్చు. ఇది రిటైర్మెంట్ తర్వాత ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సహాయపడుతుంది. ఇంకా పిల్లల చదువులు, కారు లేదా ఇల్లు కొనుగోలు చేసేందుకు, ఇతర అత్యవసర పరిస్థితులకు ఉపయోగపడుతుంది.

మ్యూచువల్ ఫండ్లలో కాంపౌండ్ ఇంట్రెస్ట్ అత్యంత కీలకం. ఇదే మీ సంపదను కాలం గడుస్తున్న కొద్దీ విపరీతంగా పెంచేందుకు దోహదం చేస్తుంది. అంటే ఏటా వడ్డీపై వడ్డీ పెరుగుతుంటుంది. ఎంత ఎక్కువ కాలం పెట్టుబడి కొనసాగిస్తే రాబడి అంత ఎక్కువగా ఉంటుందని చెప్పొచ్చు. సిప్ రూపంలో కనీసం నెలకు రూ. 500 నుంచి కూడా ప్రారంభించొచ్చు. ఇక చాలా వరకు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ సగటున 12-15 శాతం చొప్పున రాబడి అందించాయి. ఇప్పుడు మనం 12 శాతం వార్షిక రాబడి లెక్కన సిప్ పెట్టుబడులపై రాబడి ఎంతొస్తుందో చూద్దాం. ఇక్కడ ముందుగా నెలకు రూ. 3500 సిప్‌ను 30 ఏళ్లు కొనసాగిస్తే ఎంతొస్తుందో చూద్దాం. ప్రతి నెలా రూ. 3500 చొప్పున 30 ఏళ్లు కొనసాగిస్తే మీకు రూ. 1.07 కోట్లు వస్తాయి. ఇక్కడ మీ మొత్తం పెట్టుబడి రూ. 12.60 లక్షలుగా ఉంది. రిటర్న్స్ రూ. 95 లక్షలకుపైగా వచ్చింది. ఇదే పదేళ్ల కాలానికి ప్రతి నెలా రూ. 35 వేలతో ఇన్వెస్ట్ చేస్తే.. ఇక్కడ మీ పెట్టుబడి రూ. 42 లక్షలు అవుతుంది. అయితే ఇక్కడ పదేళ్లకు చూస్తే మీకు రూ. 78 లక్షలు మాత్రమే వస్తాయి.

ఇక్కడ రూ. 42 లక్షల పెట్టుబడిపై మరో రూ. 36 లక్షలే వస్తాయి. ఇక్కడ రాబడి కాస్త అటుఇటు కావొచ్చని గుర్తుంచుకోవాలి. సగటున 12 శాతం లెక్కన ఈ లెక్కలు ఉన్నాయి. ఇక్కడే మీరు కాంపౌండింగ్ ఇంట్రెస్ట్ బెనిఫిట్ అర్థం చేసుకోగలరు.

పైన రూ. 3500 నెలకు అనేది చిన్న మొత్తంలో పెట్టుబడి. మొత్తం 30 ఏళ్లకు కూడా పెట్టుబడి చాలా తక్కువే ఉంది. రిటర్న్స్ మాత్రం ఊహించని రీతిలో రూ. కోటికిపైనే వచ్చింది. అందుకే మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి అలా కొనసాగిస్తూ వెళ్తేనే మంచి రాబడి వస్తుందని తెలుసుకోవచ్చు.

## బీఎస్ఎన్ఎల్ నుంచి సూపర్ ప్లాన్.. రూ.147కే 30 రోజులు.. అన్‌లిమిటెడ్ కాల్స్, హైస్పీడ్ డేటా




**న్యూఢిల్లీ-నవభూమి:**టెలికాం రంగంలో ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సంచలనాలకు కేంద్రంగా మారింది. ఇటీవలి కాలంలో ప్రైవేట్ రంగ టెలికాంసంస్థలైన ఎయిర్ టెల్, జియో, వొడాఫోన్ ఐడియాలు రీఛార్జ్ ధరలు పెంచుతుంటే బీఎస్ఎన్ఎల్ మాత్రం తక్కువ ధర రీఛార్జ్ ప్లాన్లను అందిస్తూ మొబైల్ యూజర్లను తమ వైపునకు తిప్పుకుంటోంది. 4జీ నెట్ వర్క్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే వందల కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. దీంతో మొబైల్ యూజర్లు మళ్లీ బీఎస్ఎన్ఎల్ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పిటకే చాలా మంది నెట్‌వర్క్ పోర్ట్ అవుతున్నట్లు సమాచారం. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన వినియోగదారుల కోసం ఎప్పటికప్పుడు అత్యంత చౌక ప్లాన్లను తీసుకొస్తోంది. ఇతర నెట్‌వర్క్ రీఛార్జ్ ప్లాన్లతో పోలిస్తే తక్కువ ధర, ఎక్కువ వ్యాలిడిటీ కల్పిస్తూ ఆకర్షిస్తోంది. తాజాగా మరో ప్లాన్ అందుబాటులోకి తెచ్చింది. నెల రోజుల పాటు రీఛార్జ్ చేసుకోవాలనుకునే వారికి ఇది ఒక బెస్ట్ ప్లాన్ అని చెప్పవచ్చు. తక్కువ డేటా అవసరం ఉండి కాల్స్ ఎక్కువగా చేసే వారికి ఇది సరైన ఎంపికగా చెప్పవచ్చు. అదే బీఎస్ఎన్ఎల్ రూ. 147 ప్లాన్. ఈ రీఛార్జ్ ప్లాన్ వ్యాలిడిటీ 30 రోజులుగా ఉంటుంది. రోజుకు రూ. 5 మాత్రమే చెల్లిస్తున్నట్లు అవుతుంది. తక్కువ బడ్జెట్‌లో రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్న బీఎస్ఎన్ఎల్ యూజర్లకు ఇది గొప్ప ఎంపికగా చెప్పవచ్చు. ఇతర సంస్థలు చౌక ప్లాన్లను ఎత్తివేస్తున్న సమయంలో బీఎస్ఎన్ఎల్ చౌక ప్లాన్లను తీసుకువస్తుండడం గమనార్హం. రూ. 147తో నెల రోజుల వ్యాలిడిటీ పొందడమే కాదు 30 రోజుల పాటు అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యం ఉంటుంది. అలాగే దీంతో రోజు వారీ పరిమితి లేకుండా హైస్పీడ్ డేటా 10జీబీ లభిస్తుంది. డేటా అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40 కేబీబీఎస్‌కి తగ్గుతుంది. ఎక్కువగా కాల్స్ చేసుకునే వారు, తక్కువ డేటా అవసరమయ్యే వారు ఈ ప్లాన్ ఎంచుకోవచ్చు. డేటా కావాలనుకుంటే అదనంగా రీఛార్జ్ చేసుకోవచ్చు. బీఎస్ఎన్ఎల్ చౌక ప్లాన్లు అందిస్తున్నప్పటికీ నెట్‌వర్క్ విస్తరణలో వెనకబడడంతో మొబైల్ యూజర్లలో అయోమయం నెలకొంది. కొందరు ధైర్యం చేసి పోర్ట్ అవుతుంటే మరికొందరు జియో, ఎయిర్‌టెల్ వంటి నెట్‌వర్క్ నుంచి మారలేకపోతున్నారు. బీఎస్ఎన్ఎల్ లో 5జీ అందుబాటులోకి వస్తే మాత్రం ప్రభుత్వ నెట్‌వర్క్ యూజర్ల సంఖ్య అమాంతం పెరుగుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే, ఇప్పటి వరకు 4జీ సేవలే పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.

## నెలకు రూ. 20 వేలు మదుపు చేయాలనుకుంటున్నారా? 20 ఏళ్లకు ఎంతవుతుందంటే?

**ముంబై-నవభూమి:**మనలో చాలా మంది సంపాదిస్తుంటారు కానీ పెద్దగా పొదుపు చేయరు. కొందరు వచ్చిన నెల జీతం మొత్తం అప్పటికప్పుడే ఖర్చు పెట్టేస్తుంటారు. కొందరేమో భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని ఉన్నప్పటికీ.. ఎలా స్టార్ట్ చేయాలో తెలియక దానిని వాయిదా వేస్తుంటారు. అయితే.. సంపాదనలో నుంచి కొంత మొత్తం పక్కనపెట్టి.. ఇంకా తెలివిగా ఇన్వెస్ట్ చేయడం ద్వారా దీర్ఘకాలంలో మంచి రాబడి అందుకునే అవకాశం ఉంటుంది. కొన్నేళ్లలో కోటీశ్వరులు అయ్యేందుకు కూడా ఛాన్స్ ఉంటుంది. ఇందుకోసం నెలనెలా కాస్త పెద్ద మొత్తంలో ఆదా చేయాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక్కడ సరైన ప్రణాళికతో పొదుపు చేసిన దానిని మదుపు చేయడం ప్రారంభిస్తే .. ఊహించని రీతిలో రిటర్న్స్ అందుకునే అవకాశం కూడా ఉంటుంది. ఇక మీరు నెలనెలా రూ. 1000, రూ. 2 వేలు, రూ. 5 వేలు ఇలా ఎంతైనా చేసుకోవచ్చు. కానీ ముందుగా దీనిని ప్రారంభించాలి. అప్పుడే ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుంది. ఇక్కడ లాంగ్ రన్‌లో మంచి రిటర్న్స్ కోసం చాలా వరకు మ్యూచువల్ ఫండ్స్ సూచిస్తుంటారు నిపుణులు. ఇందులో లంప్ సమ్ (ఒకేసారి) కంటే సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా ఇంకా ఎక్కువ సంపాదించొచ్చని అంటుంటారు. దీంట్లో కాంపౌండింగ్ శక్తి కీలకంగా వ్యవహరిస్తుంది. అంటే వడ్డీపై వడ్డీ వస్తుంటుంది. ఇలా కాలం గడుస్తున్న కొద్దీ పెద్ద మొత్తంలో ఆర్జించొచ్చు. మీరు ఉదాహరణకు పెద్ద మొత్తంలో కార్పస్ సృష్టించేందుకు.. ఇప్పుడు నెలనెలా రూ. 20 వేలు ఆదా చేస్తే.. సగటున వార్షిక ప్రాతిపదికన 12 శాతం రాబడి ఆశిస్తే 20 సంవత్సరాలకు (దీర్ఘకాలంలో) ఎంతవుతుందో చూద్దాం. మీ నెలనెలా పొదుపు, మదుపు అనేది మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలి. మీ స్తోమత, లక్ష్యాలు అన్నీ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కచ్చితంగా రూ. 20 వేలు చేయాలనే లేదు. మ్యూచువల్ ఫండ్లలో సగటున చాలా వరకు ఫండ్స్ 12 శాతం రిటర్న్స్ ఇస్తుంటాయి. ఇంకా ఎక్కువ ఇచ్చేవి కూడా ఉంటాయి. అయితే నెలనెలా రూ. 20 వేల చొప్పున సిప్ చేస్తూ పోతే 12 శాతం వార్షిక రాబడి లెక్కన 20 ఏళ్లకు ఇది రూ. 1.83 కోట్లుగా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఇది చాలా పెద్ద మొత్తం అని చెప్పొచ్చు. ఆ వయసులో ఎన్నో సమస్యల్ని తీర్చేందుకు ఇది ఉపయోగపడుతుంది. చిన్న వయసులోనే ప్రారంభించడం మంచిది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ సోమవారం 01 । సెప్టెంబర్ । 2025

# అల్లు ఫ్యామిలీని పరామర్శించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను పరామర్శించారు. శనివారం అల్లు అరవింద్ తల్లి, దివంగత అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకరత్నం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ అల్లు అరవింద్ ఇంటికి వెళ్లి అల్లు అరవింద్‌ను అల్లు అర్జున్‌ని వారి కుటుంబాన్ని ఓదార్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.






## జాన్వీ కపూర్ స్థానం గూగుల్-ఏఐ కూడా దొరకలేదా?



బాలీవుడ్ లో జాన్వీ కపూర్ స్థానం ఎక్కడ? ర్యాకింగ్‌లో అమ్మడు ఎన్నవ స్థానంలో ఉంది? అంటే గూగుల్ -ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో కూడా వెతుక్కోవాల్సిన పనిలేదు. జాన్వీ బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చి ఏడేళ్లు అవుతుంది. ఈ ఏడేళ్లలో జాన్వీ ఏం సాధించిందంటే? ఏం చెబుతాము? అన్నట్లే కనిపిస్తొంది సన్నివేశం. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ధర్మ ప్రొడక్షన్స్‌లో -దడక్‌తో లాంచ్ అయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ చేసిన సినిమాలు 13. వాటిలో రెండు సినిమాలు గెస్ట్ అపీరియన్స్‌లు తీసేస్తే 11. కలిసి రాని కాలం: మరి వీటిలో ఎన్ని సినిమాలు విజయం సాధించాయంటే? చెప్పడం కష్టమే. ధడక్ యావరేజ్‌గా ఆడింది. గుంజన్ సక్సేనా బయోగ్రఫీలో నటించినా వర్కౌట్ అవ్వలేదు. ఓ మంచి ప్రయత్నం చేసిందనే ప్రశంస తప్ప ఆ సినిమా ద్వారా జాన్వీ సాధించింది ఏం లేదు. మిగతా సినిమాల గురించి చెప్పాల్సిన పనిలేదు. అన్ని ఒకదానికొకటి పోటీ పడి మరీ ఫ్లాప్ రికార్డులు అందించిన చిత్రాలే. టాలీవుడ్ లో దేవరతో లాంచ్ అయింది. ఇక్కడైనా గ్రాండ్ విక్టరీ కొట్టిందంటే? అదీ లేదు. దేవర డివైడ్ టాక్ తోనే నడిచింది. ఎన్టీఆర్ ఇమేజ్‌తో సోసోగా ఆడిన చిత్రం. మరి తంగ పాత్ర పరంగానైనా మార్క్ వేసిందా? అంటే అదీ లేదు. అమ్మడి పాత్రకు అందులో పెద్దగా స్కోప్ లేదు. పరిమితంగానే తెరపై కనిపించింది. ఓవరాల్ గా మొత్తం సినిమాలన్నింటిలో ఉత్తమ నటి అనే ప్రశంస ఏ సినిమాకైనా దక్కిందా? అంటే అదీ లేదు. కొంత మంది నటీమణులు నటించిన సినిమాలు పెయిలైనా పాత్రల పరంగా తమ ముద్ర వేస్తారు. జాన్వీ అవి షయంలో కూడా వెనుకబడే ఉంది. నేను చేసిన అతిపెద్ద తప్పు అదే -ఎస్వీ కృష్ణారెడ్డి ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవు తున్నాయి. మామ్ ఇమేజ్ తో- డాడ్ ప్రోత్బబ లంతో అవకాశాలు అందుకోవడం తప్ప జాన్వీ సాధించిందే టనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటీవల రిలీజ్ అయిన పరమ్ సుందరి కూడా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. ఈ సినిమాపై జాన్వీ కూడా చాలా ఆశలే పెట్టుకుంది. కానీ అవన్నీ తప్పాయి. ఇక జాన్వీ చేతిలో ఉన్నది పెద్ది అనే పాన్ ఇండియా చిత్రం ఒక్కటే. ఈ సినిమాతోనైనా కపూర్ బ్యూటీ తన బ్రాండ్ వేస్తుందా? గూగూల్-ఏఐల్లో ర్యాంక్ ను రిజిస్టర్ చేస్తుందా? అన్నది చూడాలి.

## రాజా సాబ్ ఆ టార్గెట్ అందుకుంటాడా..?



రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న రాజా సాబ్ చిన్నగా 2026 సంక్రాంతి రేసుకి కన్ఫర్మ్ అయ్యింది. అసలైతే ఈ ఇయర్ సమ్మర్ అదే ఏప్రిల్ లోనే రావాల్సిన ఈ సినిమా దసరాకి వస్తుందని అనుకున్నారు. ఫైనల్‌గా డిసెంబర్ 5కి రిలీజ్ లాక్ చేశారు. ఇప్పుడు ఆ డేట్‌ని కూడా పుష్ చేస్తూ జనవరి 9, 2026 రిలీజ్ అంటున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సినిమాల రిలీజ్ విషయంలో ఈ కన్ ఫ్యూజన్ కొనసాగుతూనే ఉంది. ఐతే పెద్ద టార్గెట్ పెట్టుకున్నారు కాబట్టి సరైన టైం రిలీజ్ చేస్తే బెటర్ అనే ప్లాన్ కనిపిస్తుంది. థ్రిల్లర్ జోనర్ లో రాజా సాబ్.. రాజా సాబ్ సినిమా థ్రిల్లర్ జోనర్ లో సంథింగ్ స్పెషల్ మూవీగా వస్తుంది. ఐతే ఈ సినిమా టార్గెట్ మాత్రం చాలా పెద్దగానే ఉందని టాక్. ప్రభాస్ సినిమా మరోసారి 1000 కోట్ల టార్గెట్ పెట్టుకుందని తెలుస్తుంది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ థ్రిల్లర్ సినిమాలో కామెడీ, ఎంటర్టైన్మెంట్ తో పాటు గూస్ బంప్స్ సీన్స్ కూడా ఉంటాయని తెలుస్తుంది. అందుకే ఈ సినిమాను కచ్చితంగా ప్రేక్షకుల అంచనాలను అందుకుంటుందని అంటున్నారు. రాజా సాబ్ సినిమాతో మరోసారి ప్రభాస్ బాక్సాఫీస్ స్టామినా ప్రూవ్ చేయాలని అనుకుంటున్నారు. ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా మ్యూజిక్ పరంగా కూడా నెక్స్ట్ లెవెల్ అనేలా ఉంటుందట. ఇక మరోపక్క ప్రభాస్ కూడా తన మాస్ స్టామినా ఏంటన్నది చూపించాలని చూస్తున్నాడు. ఈగర్ గా నార్త్ సైడ్ రెబల్ ఫ్యాన్స్.. ప్రభాస్ రాజా సాబ్ థ్రిల్లర్ జోనర్ లో వచ్చే ఒక కమర్షియల్ ఎంటర్టైనర్. సినిమా నుంచి వచ్చిన టీజర్ ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నార్త్ సైడ్ ఉన్న రెబల్ స్టార్ ఫ్యాన్స్ అయితే ప్రభాస్ రాజా సాబ్ కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాతో ప్రభాస్ కి మరో 1000 కోట్ల కలెక్షన్స్ ఇవ్వాలని చూస్తున్నారు. ప్రభాస్ కూడా ఈ సినిమాపై సూపర్ కాన్ ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. బాహుబలి 2తో 1000 కోట్లు కలెక్ట్ చేసిన ప్రభాస్ లాస్ట్ ఇయర్ వచ్చిన కల్కి 2898 ఏడితో మళ్లీ 1000 కోట్లు కలెక్షన్స్ కొల్లగొట్టాడు. మరి రాజా సాబ్ తో హ్యాట్రిక్ 1000 కోట్లు కొడతాడా లేదా అన్నది చూడాలి.

## చిత్ర పరిశ్రమలో విషాదం.. నటి ప్రియా మరాఠే కన్నుమూత..!



భారతీయ చిత్ర పరిశ్రమలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ప్రముఖ టెలివిజన్ షో 'పవిత్ర రిస్తా' ఫేమ్ నటి ప్రియా మరాఠే (38) తుదిశ్వాస విడిచారు. ముంబయిలని మీరా రోడ్‌లోని తన ఇంట్లో ఆమె కన్నుమూశారు. నటి మరణ వార్త అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. సోషల్ మీడియా వేదికగా ఆమె మృతిపై పలువురు విచారం వ్యక్తం చేశారు. 'ఇది చాలా షాకింగ్ వార్త. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ ఓ యూజర్ రాశారు. 'పవిత్ర రిస్తా' సీరియల్‌లో ఆమె వర్ష పాత్రను పోషించారు. ప్రియా మాత్రమే పలు మరాఠీ సీరియల్స్‌తో పాటు చిత్రాల్లోనూ నటించారు.పలు హిందీ టెలివిజన్ షోల్లో కూడా పాల్గొంది. ఇందులో 'పవిత్ర రిస్తా'లో వర్ష పాత్రతో అభిమానులకు దగ్గరైంది. ఈ సీరియల్‌లో నటి అంకితా లోఖండే సోదరి పాత్రను పోషించింది. ఈ సీరియల్‌లో సుశాంత్ రాజ్‌పుత్ సింగ్ కూడా నటించిన విషయం తెలిసిందే. అలాగే, 'చార్ దివాస్ ససుచే, కసమ్ సే, కామెడీ సర్కస్ కే సూపర్ స్టార్స్, ఉత్తరన్, బడే అచ్చే లగ్తే హై, భారత్ కా వీర్ పుత్ర మహారాణా ప్రతాప్, సావధాన్ ఇండియా, భాగే రే మన్ వంటి షోలలో నటించింది. 2012 ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రియా.. ఇప్పటి వరకు 20పైగా షోలతో పాటు రెండు చిత్రాల్లో నటించారు. మె చేసిన పాత్రలన్నీ చాలా సహజంగా ఉంటాయి. ఆమె తన నటనతో ఎంతో మంది అభిమానులను ఆకట్టుకున్నారు.ప్రియా మరాఠే 1987 ఏప్రిల్ 23న ముంబయిలో పుట్టింది. అక్కడే తన విద్యాభ్యాసం పూర్తి చేసుకుంది. మరాఠీ టీవీ షో 'యా సుఖనోయ' ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. బాలీవుడ్‌లో 'పవిత్ర రిస్తా' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రియా చివరిసారిగా మరాఠీ సీరియల్ 'తుజెచ్ మి గీత్ గాత్ ఆహే'లో నటించింది. ప్రియా 2012లో నటుడు శంతను మోఘేను వివాహం చేసుకుంది. సోషల్ మీడియాలో ఆమెకు భారీగా ఫాలో అవర్స్ ఉన్నారు. అయితే, ఆగస్టు 11, 2024న పోస్ట్ చేసింది. నటి తన భర్తతో జైపూర్ పర్యటనకు సంబంధించిన ఫోటోలను అభిమానులతో షేర్ చేసింది. అయితే, గత కొంతకాలంగా ఆమె క్యాన్సర్‌తో పోరాడుతున్నారు.

## వయస్సు పెరిగిన వన్నె తగ్గని నటుడు..ఆయన ప్రయాణం అన్‌స్టాపబుల్ అన్న బండి సంజయ్



తెలుగు సినీ పరిశ్రమలో అరుదైన ఘనతను సాధించిన నటుడు నందమూరి బాలకృష్ణకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్.. యూకే నుంచి ప్రత్యేక సన్మానం లభించింది. 50 ఏళ్లకు పైగా హీరోగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ సినీ, రాజకీయ, సేవా రంగాల్లో విశేష కృషి చేసినందుకు గాను ఈ గౌరవం అందుకున్నారు. హైటెక్ సిటీలోని హెటల్ ట్రైడెంట్‌లో నిర్వహించిన ఈ వేడుకలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వయస్సు పెరుగుతున్నా నటనలో వన్నె తగ్గకుండా కొనసాగుతున్న మన బాలయ్య ప్రయాణం 'అన్ స్టాపబుల్'. ఆయన సినీ ప్రయాణం, సామాజిక సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి అని పేర్కొన్నారు.బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి స్థాపనతో వేలాది మంది రోగులకు నిస్వార్థంగా సేవలు అందించిన బాలకృష్ణను బండి సంజయ్ కొనియాడారు. సినిమాల్లో పౌరాణికం నుంచి సామాజికం వరకు విస్తృత శ్రేణిలో పాత్రలు పోషించి, ఎన్టీఆర్ నట వారసుడిగా ఆయనకు విశేషమైన గుర్తింపు దక్కిందని తెలిపారు. పద్మభూషణ్ అవార్డు, ఎన్టీఆర్ నేషనల్ అవార్డు లాంటి గౌరవాలు బాలయ్య విశిష్టతను నిరూపిస్తున్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆలస్యంగా అడుగుపెట్టినప్పటికీ, ఎమ్మెల్యేగా చూపుతున్న క్రియాశీలత ఎంతో ప్రశంసనీయం అని అన్నారు. ఇలా బాలయ్యపై బండి సంజయ్ ప్రశంసల జల్లు కురిపించారు.ఇక ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, రాజకీయ నాయకులు బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. బాలయ్య సినీ జీవితం ఇంకా ఎన్నో గొప్ప మైలురాళ్లు సాధించాలని అందరూ ఆకాంక్షించారు. . మరోవైపు బాలకృష్ణ దాతృత్వం చాటుకున్నారు. కామారెడ్డి వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50లక్షల విరాళం ప్రకటించారు. ఇటీవలి భారీ వర్షాలకు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వరద విలయం సృష్టించిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం బాలయ్య అఖండ 2 చిత్రంతో బిజీగా ఉండగా, ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కానున్నట్టు తెలుస్తుంది.

## కొడుకుకి బర్త్‌డే విషెస్ తెలిపిన మహేశ్ బాబు



సూపర్ స్టార్ మహేష్ బాబు కుమారుడు గౌతమ్ ఘట్టమనేని పుట్టినరోజు సందర్భంగా నెట్టింట శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అభిమానుల నుంచి సినీ ప్రముఖుల వరకు ఎంతో మంది గౌతమ్‌కు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా తన కొడుకు బర్త్‌డే సందర్భంగా మహేశ్ బాబు కూడా ఎక్స్ వేదికగా స్పెషల్ పోస్ట్‌ను పెట్టాడు. "19 ఏళ్ల నా కుమారుడు.. ప్రతి సంవత్సరం నన్ను కొంచెం ఎక్కువగానే ఆశ్చర్యపరుస్తున్నావ్. ఈ సంవత్సరం నీ పుట్టినరోజును మిస్ అవుతున్నా.. నేను ఎప్పుడూ మిస్ కానిది ఇదే. నా ప్రేమ నీ ప్రతి అడుగులోనూ ఎప్పటికీ నీతోనే ఉంటుంది. నువ్వు చేసే ఏ పనిలోనైనా ఎల్లప్పుడూ నువ్వే అతిపెద్ద చీర్ లీడర్. ఎప్పటికీ ఇలాగే ప్రకాశిస్తూ, ఎదుగుతూ ఉండు". అంటూ మహేశ్ గౌతమ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. అలాగే గౌతమ్ చిన్నప్పటి ఫోటోను కూడా మహేష్ షేర్ చేశారు. ప్రస్తుతం మహేష్ బాబు తన కొత్త సినిమా షూటింగ్ కోసం విదేశాల్లో ఉన్నందున గౌతమ్ పుట్టినరోజు వేడుకలను మిస్ అవుతున్నట్లు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మహేష్ బాబు భార్య నమ్రత కూడా తమ కుమారుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ధనుష్ కన్నా గొప్ప నటుడు దొరకరు.. అబ్దుల్ కలాం బయోపిక్‌పై ఓం రౌత్ కామెంట్



భారత రత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం ఆధారంగా ఒక బయోపిక్ తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే.. ఇటీవలే ఈ బయోపిక్‌ను కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో జాతీయ అవార్డు గ్రహీత, బహుముఖ నటుడు ధనుష్ అబ్దుల్ కలాం పాత్రలో నటించనున్నారు.కలాం అంటూ ఈ సినిమా రాబోతుండగా.. 'తానాజీ: ది అన్ సంగ్ వారియర్', 'ఆదిపురుష్' వంటి చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఓం రౌత్ ఈ ప్రతిష్టాత్మక బయోపిక్‌కి దర్శకత్వం వహించనున్నారు. 'ది కాశ్మీర్ ఫైల్స్', 'ది ఢిల్లీ ఫైల్స్' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన అభిషేక్ అగర్వాల్ (అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్), భూషణ్ కుమార్ (టి-సిరీస్), కృష్ణన్ కుమార్, అనిల్ సుంకర ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సైవిన్ క్వాడ్రాస్ ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడిన దర్శకుడు ఓం రౌత్.. కలాం బయోపిక్ కోసం ధనుష్ కన్నా గొప్ప నటుడు దొరకరని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం ధనుష్ అంగీకరించడం ఆనందంగా ఉందని.. అతడితో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లబోతుంది.

## సిరాజ్‌కు అది 5-స్టార్ జైలు.. ఓదార్చేందుకు కూడా కుదర్లేదు: భరత్ అరుణ్



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్ 2020లో టెస్ట్ క్రికెట్ అరంగేట్రం చేశాడు. ఆస్ట్రేలియాలో జరిగిన ఆ టెస్ట్ సిరీస్ సమయంలో సిరాజ్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు. దేశం తరఫున్ టెస్ట్ క్రికెట్ అరంగేట్రం చేస్తున్న సమయంలోనే అతడి తండ్రి మరణించారు. అదే సమయంలో కరోనా ఆంక్షలను కూడా ఎదుర్కోవాల్సి రావడంతో సిరాజ్ తీవ్ర మానసిక క్షోభను ఎదుర్కొన్నాడు. అప్పటి కఠిన పరిస్థితుల గురించి బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ మాట్లాడాడు. 'అప్పటికే ఆస్ట్రేలియాలోని సిడ్నీకి చేరుకుని ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో సిరాజ్ తండ్రి గురించిన సమాచారం తెలిసింది. కరోనా కావడంతో స్వదేశానికి రావడానికి కూడా సిరాజ్‌కు కుదరలేదు. ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్ కఠిన నిబంధనల కారణంగా బయో బబుల్‌లోనే ఉండిపోవాల్సింది. సహచర క్రికెటర్లు కూడా సిరాజ్‌ను కలిసే వీలు లేదు. చివరకు అతి కష్టం మీద జట్టు మేనేజర్ సిరాజ్‌ను కలిసి మాట్లాడారు. అప్పుడు సిరాజ్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు' అని భరత్ అరుణ్ చెప్పాడు. 'సిరాజ్ రూమ్‌లో వేరెవరూ లేరు. ఒక్కడే కూర్చుని బాధపడేవాడు. నిజానికి అది సిరాజ్‌కు 5-స్టార్ జైలు. ఆ సమయంలో మిగతా ఆటగాళ్లు కూడా సిరాజ్ దగ్గరకు వెళ్లలేకపోయారు. కేవలం వాట్సాప్ కాల్స్‌లో మాత్రమే మాట్లాడే వీలుండేది. కానీ, నేరుగా కలిసి మాట్లాడే దొరికే ఓదార్పు వేరు. మొత్తానికి ఆ సమయంలో సిరాజ్ చాలా కఠిన పరిస్థితులు ఎదుర్కొన్నాడు' అని భరత్ అరుణ్ పేర్కొన్నాడు.

## ఎన్నికల్లో పోటీ చేస్తున్నా.. అధ్యక్షుడిని అవ్వాలనుకుంటున్నా..!





**న్యూఢిల్లీ-నవభూమి:** బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. సుదీర్ఘ కాలం ఓపెనర్‌గా జట్టుకు విశేష సేవలందించిన అతడు తమ దేశ క్రికెట్ బోర్డు ఎన్నికల్లో పోటీకి సిద్ధమవు తున్నాడు. అక్టోబర్‌లో జరుగబోయే బోర్డు సభ్యుల ఎన్నికల్లో ఈ మాజీ ఓపెనర్ బరిలోకి దిగుతున్నాడు. ఒకవేళ సభ్యుడిగా గెలిస్తే అధ్యక్ష పదవిని దక్కించుకునేందుకు ప్రయత్నిస్తానిని తమీమ్ తెలిపాడు.

'అక్టోబర్‌లో జరుగబోయే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సభ్యుల ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను. నాకు రెండు క్లబ్స్ మద్దతు ఉంది. సభ్యుడిగా ఎంపికయ్యాక అధ్యక్ష పదవి గురించి ఆలోచిస్తాను. ఎందుకుంటే.. ఇప్పుడే అధ్యక్షుడిని అవుతానని చెప్పడం అవివేకం అవుతుంది. ప్రస్తుతం బ బోర్డు సభ్యుల మధ్య సఖ్యత లేదు. బోలెడన్ని అబద్ధాలు చెబుతున్నారు. దాంతో.. బంగ్లా క్రికెట్ ప్రతిష్ఠ దెబ్బతింటోంది. అవకాశం వస్తే ఇవన్నీ మార్చాలని అనుకుంటున్నాను' అని తమీమ్ వెల్లడించాడు.

## 12 బంతుల్లో 11 సిక్సర్లు.. ఆకాశమే హద్దుగా రెచ్చిపోయిన చిచ్చరపిడుగు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఫార్మాట్ ఏదైనా యువ క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగుతూ ప్రకంపనలు సృష్టిస్తున్నారు. బౌలర్లను వణికిస్తూ సిక్సర్ల మోతతో విరుచుకుపడూ ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తున్నారు. తాజాగా కేరళ క్రికెట్ లీగ్‌లో సల్మాన్ నిజార్ తనదైన విధ్వంసక బ్యాటింగ్‌తో ఔరా అనిపించాడు. ఎదుర్కొన్న 12 బంతుల్లో 11 సిక్సర్లు బాదేశాడు. కాలికట్ గ్లోబ్‌స్టార్స్ కెప్టెన్ అయిన సల్మాన్ తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఊచకోతను తలపించిన అతడి బ్యాటింగ్ వీడియో నెట్టింట వైరలవుతోంది.

కాలికట్ గ్లోబ్ స్టార్స్ సారథి అయిన సల్మాన్ నిజార్ శనివారం కెరీర్లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. అదానీ త్రివేండ్రం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి అంచున నిలిచిన జట్టును గెలిపించాడు. 14వ ఓవర్లో అతడు క్రీజులోకి వచ్చే సరికి కాలికట్ టీమ్ స్కోర్.. 76/4. కీలక వికెట్లు పడిన వేళ సల్మాన్ టాప్ గేర్ ఆటతో చెలరేగాడు. డెత్ ఓవర్లో వీరంగం సృష్టించిన అతడు.. 12 బంతుల్లో 11 సిక్సర్లు బాదాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**